అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక


గురువారం 13-03-2025

సంపుటి : 11 | సంచిక : 71 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల : 6.50

డీలిమిటేషన్‌పై ఏకాభిప్రాయం అవశ్యం

హోలీ సందర్భంగా విద్వేషాలకు బీజేపీ యత్నం

కవ్వింపు చర్యల ఊబిలో పడొద్దని ప్రజలకు వినతి : సీపీఐ(ఎం)



న్యూఢిల్లీ : లోక్‌సభ, శాసనసభ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ (డీలిమిటేషన్) వల్ల దక్షిణాది రాష్ట్రాల్లో సీట్ల సంఖ్య తగ్గే అవకాశాలు వున్న నేపథ్యంలో దీనిపై ఏకాభిప్రాయానికి రావాల్సిన అవసరముందని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో తెలిపింది. అలాగే హోలీ, శుక్రవారం ప్రార్థనలు ఒకే రోజు రావడంతో ముస్లింల పట్ల బీజేపీ నేతలు విద్వేషాన్ని రెచ్చగొట్టే ...3లో



రైతే రాజు

రూ.20,616.89 కోట్లు రుణమాఫీ

25.35 లక్షల మంది అన్నదాతలకు లబ్ది

రాష్ట్రాభివృద్ధికి సామాజిక న్యాయమే పునాది

మహిళా సాధికారతే తెలంగాణ శక్తి

న్యాయబద్ధ పురోగతి పొందడమే విజన్

అభివృద్ధి, సమృద్ధికి తెలంగాణ దిక్సూచి కావాలి

బడ్జెట్ భవిష్యత్‌కు రోడ్‌మ్యాప్ :

ఉభయసభలనుద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

బడ్జెట్ చర్చల్లో సభ్యులు ఆసక్తి, శ్రద్ధతో పాల్గొనాలని పిలుపు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'తెలంగాణ రైతులు ఈ రాష్ట్రానికి ప్రాణం లాంటివారు. వారి స్వేదం, కష్టం మన ప్రజలను పోషిస్తున్నది. మన ఆర్థిక వ్యవస్థను అది స్థిరపరుస్తున్నది. మన సాంప్రదాయాలను నిలబెడుతున్నది. వారిని ప్రోత్సహించి, ఉద్ధరించి, సాధికారత కల్పించడమే ప్రభుత్వ నైతిక కర్తవ్యం' అని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చెప్పారు. అందుకే రాష్ట్రంలో రూ.20,616.89 కోట్ల రూపాయలతో రైతులకున్న రూ.2 లక్షల లోపు రుణాలను మాఫీ చేశామనీ, దీని ద్వారా ఇప్పటి వరకూ 25.35 లక్షల మంది లబ్ది పొందారని వివరించారు. తెలంగాణ అభివృద్ధికి సామాజిక న్యాయమే పునాది అని నొక్కి చెప్పారు. మహిళా సాధికారతే తెలంగాణ శక్తి అన్నారు. న్యాయబద్ధంగా పురోగతి సాధించడమే నిజమైన విజన్ అని నొక్కి చెప్పారు. బడ్జెట్ అంటే కేవలం ఆర్థిక కేటాయింపులు మాత్రమే కాదు..అది పటిష్ట, సుస్థిర తెలంగాణను రూపొందించడానికి, అభివృద్ధికి బాటలు వేసే రోడ్‌మ్యాప్ లాంటిదని వ్యాఖ్యానించారు. అభివృద్ధి, సమృద్ధికి తెలంగాణ దేశానికే దిక్సూచి కావాలని ఆకాంక్షించారు. డైనమిక్ సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో ప్రత్యేక విజన్‌తో తెలంగాణ ముందుకెళ్తున్నదని కొనియాడారు. రాష్ట్ర బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భం గా బుధవారం అసెంబ్లీకి ఆయన వచ్చారు.

అసెంబ్లీలోకి సీఎం రేవంత్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, అసెంబ్లీ కార్యదర్శి నర్సింహాచా ర్యులుతో పాటు పలువురు మంత్రులు గవర్నర్‌ను సావదానంగా ఆహ్వానించారు. శాసనసభ, శాసనమండలి సభ్యులనుద్దేశించి 35 నిమిషాల పాటు ఆయన ప్రసంగించారు.

తెలంగాణ గుర్తింపు వారసత్వాన్ని గౌరవిద్దాం

తెలంగాణ ఒక భౌగోళిక ప్రాంతం మాత్రమే కాదనీ, భావోద్వేగాలకు, పోరాటాలకు, స్థిరత్వానికి, దృఢ సంకల్పానికి గుర్తుగా ఉందని జిష్ణుదేవ్ వర్మ అన్నారు. తెలంగాణ సాహిత్య, సాంస్కృతిక ఉద్ధండులైన గద్దర్, గూడ అంజయ్య, బండి యాదగిరి, ఇతర ప్రముఖులను గౌరవిస్తోందన్నారు. తెలంగాణ గేయం 'జయ జయ జయహే తెలంగాణ' రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన పోరాటాలు, త్యాగాలను గౌరవించడమే కాకుండా ఐక్యమత్యానికి, స్థిరత్వానికి, సమిష్టి అభివృద్ధికి పిలుపునిస్తున్నదని చెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహం ఆత్మగౌరవానికి, సాధికారతకు చిహ్నంగా, పురోగమించే సమాజపు ఆకాంక్షకు ప్రతీకగా ఉందని కొనియాడారు.

వరి ఉత్పత్తిలో తొలి స్థానం

వరి ఉత్పత్తిలో దేశంలోనే రికార్డు స్థాయిలో అత్యధికంగా 260 లక్షల టన్నుల ఉత్పత్తిని సాధించినందుకు గవ్నరర్ సంతోషం వ్యక్తం చేశారు. రైతు భరోసా పథకం కింద రైతులకు ఏడాదికి రూ.12 వేల పెట్టుబడి సాయం అందిస్తున్న తీరును వివరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఏటా 12 వేల రూపాయలు ...3లో



అది కాంగ్రెస్ ప్రెస్‌మీట్

కొత్త విషయాలేమీ లేవు..అన్నీ అబద్ధాలే..

ఆరు గ్యారంటీల ప్రస్తావనే లేదు :

గవర్నర్ ప్రసంగంపై కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గవర్నర్ ప్రసంగంలో కొత్త విషయాలేమీ లేవని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన ...6లో

వాస్తవాలకు భిన్నంగా గవర్నర్ ప్రసంగం

ప్రజావ్యతిరేక విధానాలను ప్రభుత్వం కొనసాగించేలా ఉంది :

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ వివరాలు 6లో





19న రాష్ట్ర బడ్జెట్

27 వరకు అసెంబ్లీ సమావేశాలు

14, 16 తేదీల్లో సభకు సెలవు :

బీఏసీ సమావేశంలో నిర్ణయం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను 11 రోజులపాటు నిర్వహించాలని బిజినెస్ అడ్వయిజరీ కమిటీ (బీఏసీ) నిర్ణయించింది. కనీసం 20 రోజులు నిర్వహించాలని ప్రతిపక్షాలు పట్టుపట్టాయి. అయితే 27న ...6లో



ఊపర్ షేర్వానీ..అందర్ పరేషానీ

కేసీఆర్ మాకు ఆర్థిక క్యాన్సర్ ఇచ్చారు

అబద్ధాలు చెప్పి ఎన్ని రోజులు దాచిపెడతాం

ప్రభుత్వానికి సహకరించకుంటే

ఉద్యోగులకు జీతాలివ్వటం కష్టం

సమస్యలపై మాట్లాడితే రాష్ట్రం మరింత దివాళా

ఇది ప్రజా ప్రభుత్వం...నేను కస్టోడియన్‌ను మాత్రమే

సర్కారు బడుల్లో విద్యార్థుల సంఖ్య తగ్గడంపై ఆలోచించాలి

క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించాలి

పిల్లలకు నాణ్యమైన విద్యనందించే బాధ్యత మీదే :

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

1,532 మంది అధ్యాపకులకు నియామకపత్రాలు అందజేత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'రాష్ట్రంలో కొన్ని సమస్యలున్నాయి. సమస్యల గురించి చర్చించుకుంటూ పోతే అవి పరిష్కారం కాలేదనే పేరుతో ప్రభుత్వానికి సహకరించబోమని ఉద్యోగులు అనుకుంటే మన పరిస్థితి ఇంకా దిగజారి పోతుంది. రాష్ట్రం మరింత దివాళా తీస్తుంది. నెలనెలా జీతాభత్యాలు ఇవ్వలేని పరిస్థితికి పడిపోతాం. ప్రభుత్వ ఉద్యోగులకు 2024, జనవరి నుంచి ప్రతినెలా ఒకటో తారీఖున జీతాలిస్తున్నాం. ఈనెల ఇబ్బంది వస్తే ఆర్బీఐ వద్దకెళ్లి రూ.నాలుగు వేల కోట్లు తెచ్చి ఇచ్చాను. డీఏ ఇతర ...3లో

చర్చిద్దాం రండి

నియోజకవర్గాల పునర్విభజనపై అఖిలపక్ష సమావేశం :

రాజకీయ పార్టీలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీనియర్ నేత జానారెడ్డి బహిరంగ లేఖ

వివరాలు 15లో

దీటుగా స్పందించాలి

సభలో సమన్వయంతో వ్యవహరించాలి 6లో..

సబ్జెక్టుల వారీగా బాధ్యతలు తీసుకుని మాట్లాడాలి :

సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం

అమెరికా నోట మళ్లీ సుంకాల మాట

ఆల్కహాల్, వ్యవసాయ ఉత్పత్తులపై భారత్ అధిక పన్నులు : శ్వేతసౌధం

వాషింగ్టన్ : భారత్ తమ ఉత్పత్తులపై అధిక సుంకాలు వసూలు చేస్తోందని అమెరికా మరోసారి ఆరోపించింది. అమెరికా ఆల్కహాల్, వ్యవసాయ ఉత్పత్తులపై భారత్ ఎక్కువ సుంకాన్ని విధిస్తోందని శ్వేతసౌధం పత్రికా కార్యదర్శి కరోలిన్ లీవెట్ చెప్పారు. కెనడాపై విలేకరులు అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ ఆమె ఈ విషయాన్ని ప్రస్తావించారు. 'కెనడా కొన్ని దశాబ్దాలుగా అమెరికాను, అమెరికా ప్రజలను నానా ఇబ్బందులు ...15లో





ఆరు నెలల్లో సమస్యలు పరిష్కరించండి

రెండేండ్లుగా పేరుకుపోయిన రూ.8 వేల కోట్ల బకాయిలు

కొంతమంది మంత్రులు, అధికారులు స్పందించడం లేదు :

తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆవేదన వివరాలు 6లో

రాంకీలో సీఐటీయూ ఘనవిజయం

బీఎంఎస్‌పై 607 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపు

గుర్తింపు సంఘం అధ్యక్షులుగా పాలడుగు భాస్కర్

కార్యనిర్వాహక అధ్యక్షులుగా ఎర్ర అశోక్,

ప్రధాన కార్యదర్శిగా ఐ.రమేశ్

వివరాలు 6లో





ప్రాణాలైనా ఇస్తాం.. భూములు ఇవ్వం

నిమ్జ్ పేరుతో మా జీవనాధారాన్ని గుంజుకోవద్దు :

భూ సేకరణ గ్రామసభలో రైతుల ఆవేదన

నవతెలంగాణ-న్యాల్‌కల్

'మా ప్రాణాలైనా ఇస్తాం కానీ.. జీవనాధారంగా ఉన్న భూములను మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ నిమ్జ్‌కు ఇవ్వలేం. అధికారులు బలవంతపు భూసేకరణ వెంటనే ఆపేయాలి' అని సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండంలోని మామిడ్గి రైతులు అధికారులకు స్పష్టం చేశారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. నిమ్జ్ ప్రాజెక్టు భూ సేకరణలో భాగంగా నిమ్జ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజు,...15లో

ఇది సంచలన రాజకీయ శకం. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోడీ ఈ విషయాన్ని బాగా వంటపట్టించుకున్నారు. ఇరువురు నేతలు తమ వాక్పటిమతో ప్రజలను ఆకర్షించడంలో సాటిలేని వారే. తరచూ వార్తల్లోని వ్యక్తులుగా నిలుస్తూ జనం నోళ్లలో నానుతుంటారు. కానీ వీరు అనుసరిస్తున్న విధానాలు, వైఖరుల కారణంగా రెండు దేశాలు ప్రస్తుతం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ముఖ్యంగా మోడీ పాలన కారణంగా భారత్ చాలా నష్టపోతోంది. ఆర్థిక స్తబ్దత, సామాజిక అశాంతి, దౌత్యపరమైన ఒంటరితనంతో ఇబ్బందులు పడుతోంది.

ప్రచారం జాస్తి...పని నాస్తి

ఆర్థిక రుగ్మతలను పట్టించుకోని మోడీ | తొందరపాటు నిర్ణయాలతో అనర్థాలు

నత్తనడకన హామీల అమలు


విమర్శకులు, ముస్లింలే లక్ష్యంగా ప్రతీకార చర్యలు

మరింత విస్తృతంగా తెర పైకి హిందూత్వ వాదం

న్యూఢిల్లీ : మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు విప్లవాత్మకమైనవని ఆయన మద్దతుదారులు కీర్తిస్తూ ఉంటారు. కానీ అవి నిరాశాజనకమైన ఫలితాలనే అందించాయి. దేశంలో నిరుద్యోగిత రేటు 8.1 శాతానికి పెరిగింది. ముఖ్యంగా యువతలో నిరుద్యోగం చాలా భయానకంగా ఉంది. పెద్దల్లో నిరుద్యోగిత రేటుతో పోలిస్తే యువతలో పది శాతం అధికంగా ఉంది. మన దేశంలోని కార్మికుల్లో సుమారు సగం మందికి వ్యవసాయ రంగమే ఉపాధి కల్పిస్తోంది. అయితే ఈ రంగంలో ఉత్పాదకత తక్కువగా ఉంటోంది. స్థిరమైన ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వ వైఫల్యాన్ని ఇది వేలెత్తి చూపుతోంది. నెల నెలా జీతాలు పొందే ఉద్యోగుల వాస్తవ వేతనాలు తగ్గుతుండగా కార్పొరేట్ లాభాలు కొండలా పెరిగిపోతున్నాయి.

తొందరపాటు నిర్ణయాలతో చేటు

ప్రజలకు ఆకస్మిక షాక్‌లు ఇవ్వడమంటే మోడీకి ఎంతో ఇష్టం. 2016లో పెద్ద నోట్ల రద్దు ఈ కోవలోనిదే. అయితే ఇలాంటి ఉదంతాలన్నీ ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా నష్టపరిచాయి. పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ అమలు వంటి నిర్ణయాల వెనుక ప్రణాళికలను సరిగా రూపొందించు కోకపోవడం, అమలులో తొందరపాటు స్పష్టంగా కన్పించాయి. ఈ చర్యలతో చిరు వ్యాపారులు, అన్నదాతలు బాగా ఇబ్బందులు పడ్డారు. రిజర్వ్‌బ్యాంక్ నిర్దేశించిన మధ్యకాలిక లక్ష్యం నాలుగు శాతం కంటే వినియోగ ద్రవ్యోల్బణం ఎక్కువగా ఉంది. అమెరికా డాలరుతో పోలిస్తే రూపాయి విలువ రికార్డు స్థాయిలో తగ్గిపోయింది. విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు భారతీయ మార్కెట్ నుంచి రికార్డు ...15లో



హిందూత్వాన్నే శరణ్యం

దేశంలో మోడీకి ప్రజాదరణ క్రమేపీ తగ్గిపోతోంది. 2024లో పార్లమెంటరీ మెజారిటీకి బీజేపీ ఆమడ దూరంలో నిలవడమే దీనికి తార్కాణం. దీంతో ఆ పార్టీ మళ్లీ హిందూత్వ వాదాన్ని విస్తృతంగా ముందుకు తెస్తోంది. అయితే ఇది వ్యవస్థాగత వివక్ష, మత అసహనానికి దారి తీస్తోంది. ముస్లింలకు వ్యతిరేకంగా విద్వేష ప్రసంగాలు చేయడం, హింస వంటివి నిత్యకృత్యమయ్యాయి. ముస్లింల ఇళ్లను బుల్డోజర్లతో నేలమట్టం చేస్తున్నారు. గో రక్షణ పేరుతో ముస్లిం మైనారిటీలపై దాడులు చేస్తూ హతమారుస్తున్నారు. మోడీ ప్రభుత్వం భారతదేశాన్ని మత ప్రాతిపదికన ఎలా విభజిస్తోందో దీనిని బట్టి అర్థమవుతోంది. దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక, రాజకీయ, దౌత్యపరమైన సవాళ్లను పరిష్కరించడంలో విఫలమవుతున్న మోడీ ప్రభుత్వం ఇప్పుడు పూర్తిగా హిందూత్వపై ఆధారపడుతోంది. ఇలాంటి కీలక తరుణంలో 140 కోట్ల మంది భారతీయుల భవిష్యత్తు ఇప్పుడు అగమ్యగోచరంగా మారింది.

గాంధీ హత్యపై పాఠ్యాంశం అనవసరం

కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

రాజ్యసభలో విద్యా మంత్రిత్వశాఖ పనితీరుపై చర్చకు ప్రతిస్పందనగా వివరణ

మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనపై ప్రతిపక్షాల విమర్శలు

అదానీ గ్రూప్ ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదంపై లోక్‌సభలో నిరసన



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

జాతిపిత మహాత్మా గాంధీ హత్యపై పాఠ్యాంశం అవసరం లేదని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. గాంధీ ఎలా చనిపోయారో దేశంలోని ప్రతి ఒక్కరికీ తెలుసునని, దానిని మళ్లీ మళ్లీ బోధించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. "గాంధీ హత్యను సిలబస్ నుంచి తొలగించారని ఆరోపణలు వచ్చాయి. ఈ సంఘటనను 2005లో సిలబస్‌లో చేర్చారు. మీరు దాని గురించి ఆలోచిస్తే, వారు ఎందుకు అలా చేశారో మీకు అర్థమవుతుంది. గాంధీజీ ఎలా హత్యకు గురయ్యారో అందరికీ తెలుసు. దాన్ని మళ్ళీ ఒక సబ్జెక్ట్‌గా చేయడం సరైనదేనా?" అని అన్నారు. రాజ్యసభలో విద్యా మంత్రిత్వ శాఖ పని గురించి జరిగిన చర్చలకు ప్రతిస్పందనగా విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నుంచి ఈ వింతైన వివరణ వచ్చింది. దేశ సమగ్రతకు లేదా పాలక ప్రభుత్వానికి విరుద్ధమైనదేదీ సిలబస్‌లో ఉండదని విద్యా మంత్రి అన్నారు. హిందీ భాషను రుద్దడానికి కేంద్ర ప్రభుత్వం ఎప్పటికీ ప్రయత్నించదని ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు. "భాషా వైవిధ్యాన్ని తిరస్కరించే వారు ఇటువంటి ఆరోపణలు చేస్తారు. ప్రభుత్వం షెడ్యూల్ చేయబడిన 22 భాషలనూ సమానంగా చూస్తుంది. భారత్ పుస్తక యోజన కింద 22 భాషల్లో 1,000 పాఠ్యపుస్తకాలను ప్రచురించాలని ప్రణాళిక చేశాం. దీన్ని ఏ భాషపైనా ఎలా రుద్దవచ్చో నాకు అర్థం ...15లో

సహాయక చర్యల్లో రోబో

డేంజర్ జోన్‌గా మారిన ఘటనాస్థలం

మల్లెల తీర్థం, నల్లవాగు నుంచి పారుతున్న నీరు

టన్నెల్‌లో సహాయక చర్యలకు ఆటంకంగా టీబీఎం మిషన్

కనిపించని మిగతా కార్మికుల ఆచూకీ

ఆందోళనలో బాధిత కుటుంబాలు

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి/ అచ్చంపేట

ఎస్ఎల్‌బీసీ సొరంగంలో గల్లంతైన కార్మికులను అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబో సాంకేతిక యంత్రాల ద్వారా వెలికితీసే పనులను ముమ్మరం చేశారు. చివరన పైకప్పు నుంచి వాటర్ ఫాల్స్ మాదిరి నీరు వచ్చి చేరుతోంది. నీటితోపాటు రాళ్లు, మట్టి రెస్క్యూ టీంకు ఆటంకంగా మారాయి. టీబీఎం మిషన్ దగ్గర డేంజర్ జోన్‌గా ఉంది. ముఖ్యంగా మల్లెల తీర్థం, మల్లెవాగు, నల్ల కాలువ నుంచి నీటి ఊట అధికమై పనులకు ఆటంకం కలిగిస్తోంది. విద్యుత్‌కు అరగంట అంతరాయం ఏర్పడినా సొరంగం చెరువును తలపిస్తోంది. ఇనుప టీబీఎం మిషన్ ఉండటం వల్ల ముందుభాగంలో కార్మికుల ఆచూకీకి కష్టతరమవుతోంది. ఈ నేపథ్యంలో అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబో యంత్రాలను మంగళవారం సాయంత్రం నుంచి వినియోగిస్తున్నారు. మట్టిని కన్వేయర్ బెల్ట్‌కు వేయడం, కార్మికుల ఆచూకీ కనుకోవడంతోపాటు బలమైన రాడ్లను వెలికి తీయడం వంటి పనులు రోబో చేస్తోంది. మరోవైపు 19 రోజులైనా మిగతా కార్మికుల ఆచూకీ కనబడకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



డేంజర్‌జోన్‌గా మారిన ప్రమాద స్థలం..

ఎస్ఎల్‌బీసీ సొరంగంలో ప్రమాద స్థలం డేంజర్ జోన్‌గా మారింది. ఉబికి ...15లో

గవర్నర్ ప్రసంగంపై కేటీఆర్ వ్యాఖ్యలు శోచనీయం

ఆ విగ్రహాలను టచ్ చేసి చూడండి.. : ఎమ్మెల్సీ, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్

నవతెలంగాణ-సిటీబ్యూరో



గవర్నర్ ప్రసంగంపై ఎమ్మెల్యే కేటీఆర్ వ్యాఖ్యలు శోచనీయమని, కేటీఆర్ చిన్నపిల్లాడిలా ఇంగిత జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని, ఎమ్మెల్సీ, టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల అయిలయ్య, రామచంద్రు నాయక్, అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో అప్పటి గవర్నర్ తమిళిసైని అవమానపరిచే విధంగా కేసీఆర్ వ్యవహరించారని, తండ్రీకొడుకులకు ఆ వ్యవస్థను అవమానపర్చడం అలవాటుగా మారిందని అన్నారు. గవర్నర్‌కు కేటీఆర్ తక్షణమే క్షమాపణ చెప్పాలన్నారు. తెలంగాణ తల్లి, రాజీవ్ గాంధీ విగ్రహాలను టచ్ చేసి చూడండి కేటీఆర్.. కాంగ్రెస్ కార్యకర్తలు బట్టలూడదీసి కొడతారని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని చూసి ఓర్వలేక కేటీఆర్ దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారని, ఫాంహౌస్‌లో పడుకుంటే అభివృద్ధి ఎలా కనిపిస్తుందని ఎద్దేవా చేశారు. గవర్నర్ ప్రసంగంలో ఆసాంతం కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు అందుతున్న సంక్షేమ ఫలాలను ప్రతిబింబించాయన్నారు. చారిత్రాత్మక కుల సర్వేలో పాల్గొననని కేటీఆర్‌కు సర్వేపై మాట్లాడే అర్హత లేదన్నారు. ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టినా బుద్ధి రాలేదని విమర్శించారు. యువతను మత్తుకు బానిసలు చేసిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందని, ఇటీవల దుబాయ్‌లో చనిపోయిన వ్యక్తి తమరికి సన్నిహితుడు కదా అని ప్రశ్నించారు. అధికారం పోయినా కేటీఆర్‌లో ఇసుమంతైనా అహంకారం తగ్గలేదని, ఆయన క్షేత్రస్థాయిలో పర్యటిస్తే కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు తెలుస్తుందని అన్నారు. 15 ఏండ్ల తర్వాత తెలంగాణలో గ్రూప్-1 పరీక్షలు నిర్వహించిన ఘనత కాంగ్రెస్‌కు దక్కుతుందన్నారు. కాళేశ్వరం, మేడిగడ్డతో కేసీఆర్ కుటుంబం లక్షల కోట్లు దోచుకుందని ఆరోపించారు. కులగణనలో తప్పుడు లెక్కలు చెబుతున్నారంటున్న తమరు.. సమగ్ర కుటుంబ సర్వే వివరాలను ఎందుకు టేబుల్ చేయలేకపోయారని ప్రశ్నించారు. కేసీఆర్ అసెంబ్లీకి రావడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పులకే వడ్డీలు చెల్లించడానికి మళ్లీ అప్పులు చేయాల్సిన దుస్థితి దాపురించిందన్నారు. అప్పుల గురించి కేటీఆర్ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. వరంగల్, కామారెడ్డి డిక్లరేషన్‌కు కట్టుబడి హామీలను అమలు చేస్తున్నామని, చరిత్రలో నిలిచిపోయే కులగణన, ఎస్సీ వర్గీకరణ చేశామని, ఏడాదిలో 55 వేలకుపైగా ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. బీజేపీకి బీఆర్ఎస్ నాయకులు అంటకాగుతున్నారని, కలిసి పనిచేస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం ఉండాలి అని కాంగ్రెస్ కోరుకుంటుందన్నారు. త్వరలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రి చర్చ చేస్తారని తెలిపారు.

మూలాలలోకెళ్లి సమస్యలను పరిష్కరిస్తున్నాం

సీఎం ప్రజావాణి సక్సెస్ రేటు 66 శాతం : రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ చిన్నారెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజావాణికి వచ్చే సమస్యలపై లోతుగా అధ్యయనం చేసి మూలాలలోకెళ్లి వాటిని పరిష్కరిస్తున్నామని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ జి.చిన్నారెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో "సిటిజన్ సెంట్రిక్ గవర్నెన్స్ ది రోల్ అఫ్ ప్రజావాణి అండ్ ప్రజా పాలన ఇన్ తెలంగాణ" అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడారు. సమస్యల పరిష్కారంలో సీఎం ప్రజావాణి అధికారులు, సిబ్బంది అంకితభావంతో బాధ్యతలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటివరకు ప్రజావాణికి మొత్తం 92,072 దరఖాస్తులు రాగా, అందులో సమస్యలపై 53,303, పథకాల కోసం 38,768 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. వాటిలో 35,001 దరఖాస్తులను పరిష్కరించామనీ, పథకాల కోసం వచ్చిన మిగతా దరఖాస్తులను ఆయా శాఖలకు పంపినట్టు చిన్నారెడ్డి పేర్కొన్నారు. మొత్తంగా చూస్తే ప్రజావాణి సక్సెస్ రేట్ 66 శాతం ఉందని తెలిపారు. ఆ కార్యక్రమ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ మాట్లాడుతూ సీఎం ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను రానున్న రోజుల్లో క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. హైడ్రా కమీషనర్ వి.రంగనాథ్ మాట్లాడుతూ చెరువులు, కుంటలు, నాలాలను చెరబట్టిన వారిపై నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ప్రభుత్వ వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కలిగిస్తున్నామనీ, ప్రభుత్వ భూములు, ఆస్తులను కబ్జా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఫర్ తెలంగాణ స్టడీస్ ముఖ్యులు లింగాల పాండురంగా రెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ ప్రసంగం పూర్తి డొల్ల.. వాస్తవాలు లేవు

- బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

గవర్నర్ ప్రసంగం విజనరీ డాక్యుమెంట్‌గా ఉంటుందని ఆశించామని, ఆయన ప్రసంగంలో వాస్తవాలు లేవని, అంతా డొల్ల అని బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. చేయని పనులు చేసినట్టు గవర్నర్ ప్రసంగంలో ఉందన్నారు. రైతు రుణమాఫీ పూర్తిగా జరిగిందనేది అవాస్తవమన్నారు. ఏవీ ఇవ్వకున్నా, అన్నీ ఇస్తున్నట్టు చెప్పారన్నారు. మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ. 2,500, విద్యార్థినులకు స్కూటీలు ఇచ్చారా అని ప్రశ్నించారు. అబద్ధాల పునాదుల మీద ప్రసంగం ఉందని, నిరుద్యోగ సాధికారిత అని మోసపూరిత మాటలు గవర్నర్ ప్రసంగంలో పొందుపరిచారని విమర్శించారు. సమస్యలపై చర్చకు ఎక్కువ రోజులు అసెంబ్లీ నడవాలని బీఏసీలోనూ అడిగానని, కేవలం ఐదు రోజుల్లో ప్రజా సమస్యలపై, బిల్లులపై చర్చ ఎలా జరుగుతుందని ప్రశ్నించినట్టు తెలిపారు.

యూట్యూబ్‌లో సీఎంపై అనుచిత వ్యాఖ్యలు

- ఇద్దరు అరెస్ట్

నవతెలంగాణ-సిటీబ్యూరో

సామాజిక మాధ్యమాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వీడియోలు పోస్టు చేసిన ఇద్దరు యూట్యూబర్స్‌ను సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రెండు ల్యాప్‌టాప్స్, వైర్‌లెస్ రూటర్స్‌తోపాటు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని సీసీఎస్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో అదనపు సీపీ విశ్వప్రసాద్ వివరాలు వెల్లడించారు. 'పల్స్ న్యూస్' మీడియా మేనేజింగ్ డైరెక్టర్ పి.రేవతి, ప్రతినిధి బి.సంధ్య కొద్ది రోజుల కిందట ఓ వ్యక్తిని ఇంటర్వ్యూ చేశారు. ఆ సమయంలో ఉద్దేశపూర్వకంగానే సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వీడియోలు తీశారు. పల్స్ యూట్యూబ్‌లో వచ్చిన ఈ వీడియోను 'నిప్పుకోడి' అనే ఎక్స్ హ్యాండిల్‌లో ట్రోల్ చేశారు. కాంగ్రెస్ తెలంగాణ సోషల్‌మీడియా ఇన్‌చార్జి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన సీసీఎస్ పోలీసులు ఇద్దరు యువతులను అరెస్టు చేశారు.

అగ్నివీర్‌కు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అగ్నివీర్ పథకం కింద భారత సైన్యంలో పని చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానించారు. ఈ మేరకు సికింద్రాబాద్‌లోని ఆర్మీ రిక్రూటింగ్ కార్యాలయం బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. నాలుగేండ్ల కాలపరిమితికి గాను అగ్నివీర్ జనరల్, టెక్నికల్ విభాగాల్లో రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల నుంచి అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు. జనరల్ కేటగిరీ అభ్యర్థులు 45 శాతం మార్కులతో 10వ తరగతి, టెక్నికల్ కేటగిరీలో 40 శాతం మార్కులతో ఇంటర్మీడియట్ పాసైన వారు అర్హులు. ఆసక్తి గల వారు మార్చి 12 నుంచి ఏప్రిల్ 10 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అభ్యర్థుల ఆన్‌లైన్ పరీక్ష సమాచారాన్ని త్వరలో తెలియజేనున్నట్టు ఆర్మీ రిక్రూట్‌మెంట్ కార్యాలయం తెలిపింది.

PUBLIC NOTICE
IN THE COURT OF HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT: BODHAN
O.S.No. 12 OF 2022

Between:-
Sri. Ghanachary Shiva Kumar Appa S/o Late Shivamurthi Appa, Caste: Hindu, Age about: 50 years, Occ: Business, R/o: H.No. 1-4-380, Opp: Puttapaurthi Sai Baba Mandir Temple, Near Singapore Mobiles Shop, Bodhan Town & Mandal, Dist. Nizamabad, Cell. No. 9666608698. ...**Plaintiff**

AND

1. Smt. Dasari Pochavva W/o Dasari Gangadhar, 2. Sri. Md. Saleemuddin S/o Md. Zainuddin, 3. Sri. Abdul Lateef S/o Abdul Jabbar, 4. Smt. Shakamuri Subbamma W/o Kandimalla Venkateshwara Rao, Caste: Hindu,Age About 45 years, Occ: Household, R/o: Plot No. 302, Vaishnavi Residency, Viveknagar, Kukatpally, R.R. District, Hyderabad, Cell No. 7287892652. 5. Smt. Shakamuri Vijayalaxmi W/o Shakamuri Subba Rao, 6. Smt. Palepu Seethamma W/o Rama Rao, Caste: Hindu, Age About 63 years, Occt Household, R/o: GP H. No. 1-19, Saloora village & Mandal, R/M: Bodhan, Dist. Nizamabad. 7. Sri. Gangula Akash S/o Gangula Jeevan. 8. Sri Shakamuri Ileshwar Rao Choudhari s/o Venkateshwar Rao Choudhari, 9. Smt. Gaddam Swaroopa W/o P. Karunakar Reddy, Aged about 54 years, Occupation: Household, H/No: 5-1-528, AIM Mirza hussian center, Secundrabad. ..**Defendants**

WHEREAS the above named plaintiff has filed suit for declaration of title declaring the plaintiff as absolute owner of suit schedule property and for perpetual injunction, to restrain the defendants from causing any sort of interference in the possession of the Plaintiff in the suit schedule property. That notices were sent to the def. Nos.4, 6, and 9 on your above mentioned address in cause title was unserved and the same where returned.

WHEREAS the above said suit is posted for your appearance before the Hon'ble Prl. Jr. Civil Judge court Bodhan on **17-03-2025, at 10:30am.** You are called upon hereby to appear in person or by pleader before the above court on the said date, failing which the case will heard and decided exparte.

// BY THE ORDER OF THE COURT //
NARESH KUMAR KULKARNI
Advocate-Bodhan

తెలంగాణ ప్రభుత్వం
పురపాలకమండలి తాండూర్ కార్యాలయం వికారాబాద్ జిల్లా

నెం. ఇ1/588/2025 తేది : 11.03.2025

ఆసక్తి వ్యక్తీకరణ

అర్హతగల పర్మ్‌ల నుండి ఆసక్తి వ్యక్తీకరణ (ఇ.ఒ.ఐ)ని పురపాలకమండలి తాండూర్‌వారు ఆహ్వానిస్తున్నారు, ఈయొక్క మున్సిపాలిటీ చేపట్టే అన్ని అభివృద్ధి పనుల కొరకు.. భవనాలు, రోడ్లు, మురుగునీటిపారుదల మరియు నీటి సరఫరా పనులు మరియు వస్తువుల యొక్క సరఫరా, వగైరా పనుల కొరకు థర్డ్ పార్టీ క్వాలిటీ అస్యూరెన్స్ నిర్వహణ కొరకు. షెడ్యూల్ లిస్ట్‌తోపాటు దరఖాస్తులు, కమిషనర్, తాండూర్ మున్సిపాలిటీ పేరిట రూ.1000/- మరియు రూ.10,000/- తీసిన వాటితోపాటు 17.03.2025 సా.05:00 గం.కు ముందుగా ఈ కార్యాలయానికి అందాలి. టెండర్ పత్రాలు 18.03.2025 సా.03:00 గం.కు జారీ చేయబడును మరియు టెండర్ల స్వీకరణకు చివరి తేది 19.03.2025, సా.4:00 గం.కు తెరువబడును. తదుపరి వివరాల కొరకు మున్సిపల్ కమిషనర్/ మున్సిపల్ ఇంజినీర్ గార్లను ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు.

సం/- కమిషనర్, తాండూర్ మున్సిపాలిటీ

DIPR R.O.No.11296-PP/CL/ADVT/1/2024-25, Dt:12.03.2025

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్., 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హెూసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ICICI బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్, రీకన్‌స్ట్రక్షన్ అఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేశారు.

బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాం. ఆ ఆస్తితో ఏవైనా లావాదేవీలు జరిపినచో ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత(ల) పేరు/లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	పసుమర్తి భరణి క్రాంతి / పసుమర్తి చిట్టి / LBVPM00005632886/ LBVPM00005773675	తూర్పుగోదావరి జిల్లా, శ్రీ కాకినాడ రిజిస్ట్రార్ ఆఫీసు, కాకినాడ రూరల్ మండలం, తూరంగి గ్రామపంచాయతీ, తూరంగి గ్రామం తాలూకా, సర్వే నెం. 125/2బి, భూమిపై 1200 చ.గజాలను రోడ్ కొరకు కొంత తూర్పు దిశగా వదిలివేయబడింది, మరియు మిగతా భూమి 1088 చ.గజాలు ఉత్తరం దిశగా 544 చ.గజాల భూమి, దక్షిణం దిశగా 367.12 చ.గజాల భూమి, మరియు ఇది ఉత్తరం దిశగా 193.56 చ.గజాల భూమి, దీనిపైనైతే ఆర్‌సిసి నిర్మించబడినది, డోర్ నెం. 7-13 1, అస్సెస్‌మెంట్ నెం. 1490, ఈ భూమి యొక్క కొలతలు మరియు సరిహద్దులు :- తూర్పు : 35-03 చ.అ.లు లేదా 10-74 చ.మీ.లు, పంచాయతీ సిమెంట్ రోడ్, దక్షిణం : 49-05 చ.అ.లు లేదా 15-08 చ.మీ.లు, శివకోటి గోవిందరావు యొక్క కాంపౌండ్ వాల్, పడమర: 35-03 చ.అ.లు లేదా 10-74 చ.మీ.లు, గుత్తుల ధర్మరాజుశాస్త్రి యొక్క ఆస్తి, ఉత్తరం :49-05 చ.అ.లు లేదా 15-08 చ.మీ.లు, శివకోటి శ్రీనివాసరావు ఇంటి యొక్క కాంపౌండ్ వాల్, డోర్ నెం.7-76 / లాంఛనప్రాయ స్వాధీనతా తేది : 07.03.2025.	07.10.2024 Rs. 91,13,815.10/-	విశాఖపట్నం

పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/హామీదారు(లు), మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్టయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది : మార్చి 13, 2025
ప్రదేశం : హైదరాబాద్

నిజాయితీగా, అధీకృత సంతకందారు, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు.

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్., 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హెూసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ICICI బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్, రీకన్‌స్ట్రక్షన్ అఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేశారు.

బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాం. ఆ ఆస్తితో ఏవైనా లావాదేవీలు జరిపినచో ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత(ల) పేరు/లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	కాటినేడి రమేష్ చంద్ర /వావరాల మోహనదీప్తి / LBHYD00003543251	ఆస్తి యొక్క షెడ్యూల్ :- నెం.23 కలిగిన ప్లాట్ మొత్తం, నేక్నాంపూర్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ యొక్క కేటగరీ-1లో, విస్తీర్ణం : 543 చ. గజాలు, మరియు నేక్నాంపూర్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ యొక్క కేటగరీ-1లో నెం.24 కలిగిన ప్లాట్, విస్తీర్ణం : 550.75 చ. గజాలు, మొత్తం విస్తీర్ణం : 1094.33 చ.గజాలు లేదా 914.99 చ.మీటర్లకు సమానం, సర్వే నెం.134లో, నేక్నాంపూర్ గ్రామం & జి.పి. వద్ద ఉన్నది, రాజేంద్రనగర్ మండలం (ప్రస్తుతం గండిపేట మండలంలో), రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం మరియు సరిహద్దులు ఈ విధంగా :- ఉత్తరం: ప్లాట్ నెం. 18 హిగ్-1, ప్లాట్ నెం.17, కేటగరీ-1లో, దక్షిణం : 40'-0' వెడల్పు రోడ్, తూర్పు : పార్క్ (హుడా), పడమర: ప్లాట్ నెం.22 హిగ్-1., ఫ్లాట్ కొరకు ఆస్తి యొక్క షెడ్యూల్:- నెం.401 కలిగిన పాక్షికంగా పూర్తయిన ఫ్లాట్ మొత్తం, నాలుగో అంతస్తులో, కాలమ్స్ బీమ్స్ మరియు రూఫ్స్‌తోపాటు, "రాయల్ హైట్స్"గా తెలిసిన బిల్డింగ్, 1675.00 చ. అడుగుల బిల్ట్-అప్ ఏరియాతో (స్టిల్ట్ ఫ్లోర్‌లోని కామన్ ఏరియా మరియు కారు పార్కింగ్ స్థలంతో కలిపి), అవిభాజ్య భూమిలో వాటా 62.00 చ.గజాలతోపాటు (మొత్తం1094.33 చ.గజాల నుంచి), నేక్నాంపూర్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ యొక్క కేటగరీ-1లో నెం.23 & 24 కలిగిన ప్లాట్‌పై, సర్వే నెం.134లో, నేక్నాంపూర్ గ్రామం & జి.పి. వద్ద ఉన్నది, గండిపేట మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం మరియు సరిహద్దులు ఈ విధంగా :- ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు : కారిడార్ & స్టెయిర్‌కేసు, పడమర: ఓపెన్ టు స్కై / లాంఛనప్రాయ స్వాధీనత: 07-03-2025.	16/10/2024 Rs. 18,14,031.00/-	హైదరాబాద్

పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/హామీదారు(లు), మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్టయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది : మార్చి 13, 2025, ప్రదేశం : హైదరాబాద్

నిజాయితీగా, అధీకృత సంతకందారు, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు.

Muthoot Homefin
Muthoot Homefin (India) Ltd.

CIN - U65922KL2011PLC029231
కార్పొరేట్ ఆఫీసు: ముత్తూట్ హోమ్‌ఫిన్ (ఇండియా) లిమిటెడ్, 19/ఇ, ది రూబీ, సేనాపతి బాపత్ మార్గ్, తుల్సీ పైప్ రోడ్, రూపారెల్ కాలేజ్ సమీపంలో, దాదర్(వెస్ట్), ముంబై-400028.,
బ్రాంచ్ ఆఫీసు: ముత్తూట్ హోమ్‌ఫిన్ (ఇండియా) లిమిటెడ్, రీజియనల్ ఆఫీసు, బిల్డింగ్ నెం. 3-6-2/1, 3వ అంతస్తు, గ్రాండ్‌పాస్ రాయల్, మాన్షియన్ మెయిన్ రోడ్, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500026.

అనుబంధం-4-ఏ (నిబంధన 8(6) నిబంధనను చూడండి)

వేలం మరియు అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన

ముత్తూట్ హోమ్‌ఫిన్ (ఇండియా) లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ఇక్కడ పేర్కొన్న సెక్యూర్డు ఆస్తిని స్వాధీనాన్ని అనుసరించి, రుణగ్రహీత/ల నుండి బకాయి ఉన్న మొత్తాన్ని రికవరీ చేయడం కోసం, సెక్యూరిటైజేషన్ అఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం 2002 ప్రకారం, స్థిరాస్తి కొనుగోలు కోసం దిగువ సంతకందారు సీల్డ కవర్‌లలో ఆఫర్లను ఆహ్వానిస్తారు, స్వాధీనంలో ఉన్న 'ఎక్కడ ఎలా ఉన్నది మరియు అక్కడ అలాగే ప్రాతిపదికన" ఉంటుంది. వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి:

క్ర. సం.	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)/రుణ ఖాతా నెం./ బ్రాంచ్	డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం	స్థిరాస్తి వివరణ	రిజర్వ్ ధర	ధరావత్తు (ఇఎండి) (ఆర్‌పిలో 10%)
1.	ఐచనబోయిన శ్రీశైలం/ ఐచనబోయిన అరుణ / 051-05100446/ హైదరాబాద్. 051-05100446/	18-ఆగస్టు-2023/ రూ. 24,79,372/- (రూపాయలు ఇరవై నాలుగు లక్షల, డెబ్బై తొమ్మిది వేల, మూడు వందల డెబ్బై రెండు మాత్రమే)	ఇ.నెం.4-9-100/6, ప్లాట్ నెం. 160 పార్ట్, సర్వే నెం. 138, 139, 140, 141, 142., విజయ్‌నగర్ కాలనీ, హయత్‌నగర్, రంగారెడ్డి, తెలంగాణ-501505.	రూ.66,52,678/- (రూపాయలు అరవై ఆరు లక్షల, యాభై రెండు వేల, ఆరు వందల డెబ్బై ఎనిమిది మాత్రమే)	రూ.6,65,268/- (రూపాయలు ఆరు లక్షల, అరవై ఐదు వేల, రెండు వందల అరవై ఎనిమిది మాత్రమే)

1. వేలం 'ఎక్కడ ఎలా ఉన్నది మరియు అక్కడ అలాగే ప్రాతిపదికన" నిర్వహించబడును.
2. వేలం విక్రయం యొక్క వివరణాత్మక నిబంధనలు & షరతులు సూచించబడిన టెండర్ ఫారమ్‌లో పొందుపరచబడ్డాయి, పైన పేర్కొన్న రీజినల్ ఆఫీసులో అందుబాటులో ఉంటాయి.
3. నిర్దేశిత టెండర్ ఫారమ్‌లలో సీల్డ్ బిడ్/ఆఫర్‌ను సమర్పించడానికి చివరి తేదీ మరియు ఇఎండితో పాటుగా కెవైసితో పాటు 'ముత్తూట్ హోమ్‌ఫిన్ (ఇండియా) లిమిటెడ్ వారి పేరున తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా 16-ఏప్రిల్-2025న సా.4:00 గంటల వరకు రీజినల్ ఆఫీసులో పేర్కొన్న చిరునామాలో చెల్లించాలి. పూర్తిగా పూరించని టెండర్లు లేదా చివరితేదీ తర్వాత స్వీకరించిన టెండర్లు చెల్లని టెండర్‌గా పరిగణించబడతాయి మరియు తదనుగుణంగా తిరస్కరించబడతాయి. ధరావత్తుపై ఎలాంటి వడ్డీ చెల్లించబడదు.
4. 15-ఏప్రిల్-2025న మ.1:00గం.ల నుండి 3.00గం.ల మధ్య స్థిరాస్తిని తనిఖీ చేసుకోవాలి.
5. బిడ్/ఆఫర్ తెరుచుతేది/ ఆస్తి కొరకు వేలం తేది పైన పేర్కొన్న రీజినల్ ఆఫీసు చిరునామాలో 17-ఏప్రిల్-2025న మ.1:00 గం.లకు అధీకృత అధికారి ద్వారా తెరవబడును.
6. ఎంహెచ్‌ఐఎల్ ఏదైనా పెండింగ్‌లో ఉన్న చట్టబద్ధమైన నోటీసు బకాయిలు /పన్నుల బకాయిలు మొదలైన వాటి చెల్లింపుకు బాధ్యత వహించదు. విజయవంతమైన వేలం కొనుగోలు మొత్తం చెల్లించాల్సిన బాధ్యత వారిది. ఉద్దేశించిన బిడ్డర్ వారి స్వంతంగా ఆస్తి యొక్క రుణభారాలు/ టైటిల్ గురించి స్వతంత్ర విచారణలు & తమను తాము తనిఖీ చేసి సంతృప్తి పరచుకోండి.
7. అత్యధిక బిడ్డర్ ఎంహెచ్‌ఐఎల్ లిమిటెడ్ ఆమోదానికి లోబడి ఉంటుంది. అధీకృత అధికారి ఎటువంటి కారణాలు తెలుపకుండానే స్వీకరించిన ఆఫర్/బిడ్‌లో అన్నింటిని ఆమోదించు హక్కు ఉంటుంది. అతని నిర్ణయం అంతిమమైనది మరియు కట్టుబడి ఉండాలి.
8. రుణగ్రహీత(లు)/హామీదారు(ల)కు వేలం తేదీకి ముందుగా పై పేర్కొన్న మొత్తాన్ని చెల్లించడానికి SARFAESI చట్టం, 2002 ప్రకారం 30రోజుల విక్రయ నోటీసు ఇవ్వబడినది, విఫలమైతే స్థిరాస్తి వేలం వేయబడుతుంది మరియు బ్యాలెన్స్ ఏదైనా ఉంటే, వడ్డీ మరియు ఖర్చులతో రికవరీ చేయబడును. రుణగ్రహీత ముత్తూట్ హోమ్‌ఫిన్ (ఇండియా) లిమిటెడ్‌కి చెల్లించాల్సిన మొత్తాన్ని పూర్తిగా విక్రయ తేదీకి ముందు చెల్లిస్తే, వేలం పక్కన పెట్టబడుతుంది.

మరిన్ని వివరాల కోసం, పైన పేర్కొన్న ఆఫీసు చిరునామాలో అధీకృత అధికారిని సంప్రదించండి-సంప్రదించు వ్యక్తి- శ్రీ.అనూప్ -8374056086.

తేదీ: మార్చి 13, 2025,
ప్రదేశం: రంగారెడ్డి

సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హోమ్‌ఫిన్ (ఇండియా) లిమిటెడ్.

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్., 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హెూసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ICICI బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్, రీకన్‌స్ట్రక్షన్ అఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేశారు.

బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాం. ఆ ఆస్తితో ఏవైనా లావాదేవీలు జరిపినచో ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత(ల) పేరు/లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	సంధ్య వేగేస్న / ఎం గిరీశ్‌కుమార్ / LBHYD00003923008	(రుణపత్రంలో వివరించిన విధంగా/ఆస్తిపత్రంలో కవరైనది :-ఫ్లాట్ నెం.103, 1వ అంతస్తు, ఓంకాంతి రెసిడెన్సీ ఇ.నెం. 141/మిగ్-1, ఎంసిహెచ్ నెం. 15-24/141, కెపిహెచ్‌బి కాలనీ, కూకట్‌పల్లి, బాలానగర్ మండలం, జిహెచ్‌ఎంసి, కూకట్‌పల్లి సర్కిల్, రంగారెడ్డి, హైదరాబాద్-500072, (సూపర్ బిల్టప్ ఏరియా విస్తీర్ణం : 400 చ.అడుగులు(కామన్ ఏరియాతో కలిపి), అవిభాజ్య భూమిలో వాటా 20 చ. గజాలతో పాటు (మొత్తం328.51 చ.గజాల నుంచి)., ఉత్తరం: ఐడిఎల్ ఫెన్సింగ్ పాయింట్, దక్షిణం : 20'-0' వెడల్పు రోడ్, తూర్పు : ఐడిఎల్ ఫెన్సింగ్ పాయింట్, పడమర: ఇ.నెం.140/మిగ్-1 / లాంఛనప్రాయ స్వాధీనత: 07-03-2025.	27/11/2024/ Rs. 5,54,308.14/-	హైదరాబాద్
2.	బాషావలీ దూదేకులనూర్ / షాహిన్ సుల్తానా సయ్యద్/ TBHYD00006721489	షెడ్యూల్ "ఎ" ఆస్తి :- మున్సిపల్ నెం : 12-2-418/3/30 కలిగిన ఆస్తి మొత్తం, ప్లాట్ నెం. 30పైన, విస్తీర్ణం : 384.00 చదరపు గజాలు లేదా 321.00 చదరపు మీటర్లు, విశ్వాస్‌నగర్ కాలనీ వద్ద ఉన్నది, గుడిమల్కాపూర్, హైదరాబాద్, ఎ.పి., మరియు సరిహద్దులు ఈ విధంగా :- ఉత్తరం: 40'-0' వెడల్పు రోడ్, దక్షిణం : పొరుగువారి భవనం ప్లాట్ నెం.36పైన, తూర్పు : ఇ.నెం.12-2-418/3/31 ప్లాట్ నెం.31పైన, పడమర: 40'-0' వెడల్పు రోడ్., షెడ్యూల్ "బి" ఆస్తి :- పాక్షికంగా పూర్తయిన ఫ్లాట్ నెం.301, మూడో అంతస్తులో, విస్తీర్ణం : 1195 చదరపు అడుగులు (కామన్ ఏరియా మరియు కారు పార్కింగ్‌తో కలిపి), అవిభాజ్య భూమిలో వాటా 56 చదరపు గజాలతో పాటు, మొత్తం384.00 చ.గజాల నుంచి.,మున్సిపల్ నెం : 12-2-418/3/30 కలిగిన ప్రాంగణంలో, ప్లాట్ నెం. 30పైన, విశ్వాస్‌నగర్ కాలనీ వద్ద ఉన్నది, గుడిమల్కాపూర్, హైదరాబాద్, ఎ.పి., మరియు సరిహద్దులు ఈ విధంగా :- ఉత్తరం: కారిడార్ & ఫ్లాట్ నెం.302, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై / లాంఛనప్రాయ స్వాధీనత: 07-03-2025.	14/10/2024/ Rs. 44,75,652.00/-	హైదరాబాద్

పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/హామీదారు(లు), మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్టయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది : మార్చి 13, 2025, ప్రదేశం : హైదరాబాద్

నిజాయితీగా, అధీకృత సంతకందారు, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు.

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank బ్రాంచ్ ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్,4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హెూసూర్ మెయిన్ రోడ్డు, బెంగళూర్-560068.

ఏదైతే, దిగువ సంతకందారుడు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ అఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగిచెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు (దీవాన్‌హౌసింగ్‌ఫైనాన్స్ లిమిటెడ్‌ద్వారా ఐసిఐసిఐ బ్యాంక్‌కు కేటాయించిన అంతర్లీనపూల్ పై) దీనితోపాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ అఫ్ సెక్యూరిటీకి సంబంధించి గృహ సంబంధిత రుణాల మంజూరు విషయంలో డీహెచ్‌ఎఫ్ఎల్ మరియు రుణగ్రహీతకు మధ్య కుదిరిన ఒప్పందంలోభాగంగా దిగువ పేర్కొన్న మొత్తాన్ని నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజుల్లో తిరిగిచెల్లించమని కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత పొందిన బకాయి మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో పాటు చదువగల సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపబడిన వారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకులోబడి జరుపుకోవచ్చును.

క్ర. సం.	రుణగ్రహీత పేరు / నెంబర్ (రుణ ఖాతా నెంబర్) (డిహెచ్‌ఎఫ్ఎల్ ఓల్డ్ ఎల్ఏఎన్ & ఐసిఐసిఐ న్యూ ఎల్ఏఎన్)	ఆస్తి యొక్క వివరణ/ స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	ఉపేందర్ తడబోయిన/ సుజాత తడబోయిన/ QZTEU00005005026	రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించిన విధంగా ప్లాట్ నెం.156, సర్వే నెం. 325, శివ సాయికాలనీ, అనంతారం గ్రామం, భువనగిరి మండలం, నల్గొండ జిల్లా, హైదరాబాద్-508116 లో కవరుచేస్తున్న మొత్తం భాగం. విస్తీర్ణపు ఏరియా 125.3చ.మీ.లు: సరిహద్దులు:ఉత్తరం: ప్లాట్ నెం. 155, దక్షిణం: ప్లాట్ నెం.157, తూర్పు: ప్లాట్ నెం.161, పడమర: 30' వెడల్పు రోడ్డు. లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 07.03.2025.	26/04/2024 Rs. 8,65,055.00/-	ఉప్పల్

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడుతుంది, లేనిచో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తరువాత సదరు తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది :13 మార్చ్, 2025
ప్రదేశం : హైదరాబాద్ & నల్గొండ & ఉప్పల్

అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

---

hmda **హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ**
4వ అంతస్తు, స్వర్ణ జయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్

హెచ్‌ఎండిఎ చట్టం,2008 యొక్క సెక్షన్ 15 (4) క్రింద బహిరంగ నోటిఫికేషన్
(G.O.Ms.No.42 MA & UD Dept., తేది 27.02.2025)

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం 2008 (యాక్ట్ నెం.8 అఫ్ 2008) యొక్క సెక్షన్ 15 యొక్క సబ్-సెక్షన్ (1) ద్వారా సంక్రమించిన అధికారాలతో, ఎంబిపి-2031లోని భూమి వినియోగం విషయంలో ఇక్కడ పేర్కొంటున్న మార్పును చేయుచున్నది, ప్రభుత్వం చేత ఆమోదించబడినది చూడు.. జి.ఓ. ఎంఎస్.నెం.33, ఎంఎ, తేది 24.01.2013., చెప్పబడిన సెక్షన్ యొక్క సబ్-సెక్షన్ (1) చేత అవసరమైనది.

ఆ సైట్ సర్వే నెం. 626/ఏ/1/2 లోనిది, రావల్‌కోల్ (గ్రా.) వద్ద ఉన్నది, మేడ్చల్ (మం.),మేడ్చల్ (జిల్లా). సైట్ విస్తీర్ణం 1575 చ.మీటర్లు, ఏదైతే ప్రస్తుతం రెసిడెన్షియల్ యూజ్ జోన్ (ఆర్1) కొరకు కేటాయించబడింది, మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ ప్లాన్ ఎంబిపి-2031లో నోటిఫై చేయబడినది., చూడు..జి.ఓ. ఎంఎస్.నెం.33, ఎంఎ & యుడి, తేది 24.01.2013., ఇప్పుడది 'గ్రీన్' కేటగిరీ క్రింద కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ అండ్ పైప్డ్ నేచురల్ కొరకు యూనిట్ ఏర్పాటు చేయుటకు మ్యానుఫ్యాక్చరింగ్ యూజ్ జోన్‌గా రూపొందించవైనది.

పైన చెప్పిన వాటి యొక్క వివరాలు వెబ్‌సైట్లు : http://gazette.telangana.gov.in// మరియు http://hmda.gov.in// లో లభిస్తాయి.

సం./- మెట్రోపాలిటన్ కమిషనర్ కొరకు, డైరెక్టర్ ప్లానింగ్-1, హెచ్‌ఎండిఎ.

DIPR R.O.No.11397-PP/CL/ADVT/1/2024-25, Dt: 12-03-2025

తెలంగాణ ప్రభుత్వం
దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ)

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన-16/ 2024-25

స్పెసిఫికేషన్ నెం.102/24-25, 04/24-25 (ఆర్‌విసి > 100ఎల్) మరియు 06/24-25 (ఆర్‌విసి > 100ఎల్) సిఓ/ఓపి/ రూరల్ జోన్ యొక్క రెండవ పొడగింపు. వివరాలు దిగువ విధంగా: వివరాలు: స్పెసిఫికేషన్ నెం.102/24-25, 04/24-25 (ఆర్‌విసి > 100ఎల్) మరియు 06/24-25 (ఆర్‌విసి > 100ఎల్)యొక్క రెండవ పొడగింపు. బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభం: 13.03.25న 14.00గం.లు. బిడ్ డౌన్‌లోడ్ ఆన్‌లైన్ ముగింపు తేది& సమయం: 18.03.25న 14.00గం.ల వరకు. బిడ్ దాఖలుకు చివరి తేది& సమయం: 18.03.25న 14.30గం.లవరకు. డిడిలు/బిజిలతోపాటుగా హార్డ్ కాపీల చివరి తేది& సమయం: 19.03.25న 14.00గం.లు. టెక్నికల్‌బిడ్ తెరుచు తేది& సమయం: 19.03.25న 15.0గం.లు. ప్రైస్‌బిడ్ తెరుచు తేది& సమయం: 25.03.25 15.0గం.లు. తదుపరి వివరాలకు దయచేసి www.tender.telangana.gov.in &www.tgsouthernpower.org దర్శించండి మరియు సిఇ/ఓపి/రూరల్ జోన్, గగన్‌విహార్, నాంపల్లి, హైదరాబాద్ వారి కార్యాలయంలో సంప్రదించండి.

సం/- చీఫ్ ఇంజనీరు, ఆపరేషన్, రూరల్ జోన్,

DIPR R.O.No.11355-PP/CL/ADVT/1/2024-25, Dt:12.03.2025 TGSPDCL గగన్‌విహార్, నాంపల్లి, హైదరాబాద్.

రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ ఎదుట, తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, కేంద్ర ప్రభుత్వం

లిమిటెడ్ లయబిలిటీ పార్ట్‌నర్‌షిప్ యాక్ట్, 2008లోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (3) మరియు ఎల్‌ఎల్‌పి, 2009లోని సెక్షన్ 17 విషయంలో

మరియు

టిఎఎం అండ్ అసోసియేట్స్ ఎల్‌ఎల్‌పి (ఎల్‌ఎల్‌పిఐఎన్: ఏఏపి-3481) విషయంలో మరియు దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: ఫ్లాట్ నెం.206, సైబర్ అపార్ట్‌మెంట్స్, ఇందిరా నగర్, గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500032

....అప్లికంట్

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా పైన పేర్కొన్న ఎల్‌ఎల్‌పి వారు లిమిటెడ్ లయబిలిటీ పార్ట్‌నర్‌షిప్ యాక్ట్, 2008లోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (3) ప్రకారం వారు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ ఎదుట, తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ వారి పరిధిలో ఉన్న వారి యొక్క రిజిస్టర్డ్ కార్యాలయాన్ని ఫ్లాట్ నెం.206, సైబర్ అపార్ట్‌మెంట్స్, ఇందిరా నగర్, గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500032 చిరునామా నుంచి రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, కర్నాటక రాష్ట్రం, బెంగళూర్ వారి పరిధిలో ఉన్న థిన్క్ వర్క్ ప్లేస్, క్యాబిన్ నెం.36, మొదటి అంతస్తు, 27వ మెయిన్ రోడ్డు, సెక్టర్2, హెచ్‌ఎస్‌ఆర్ లేఅవుట్, బెంగళూర్-కర్నాటక-560102 చిరునామాకు మార్చుకునేందుకు అనుమతి కోరుతూ రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, హైదరాబాద్ వద్ద దరఖాస్తు చేసుకోవాలని భావిస్తున్నారు.

ఎల్‌ఎల్‌పి యొక్క రిజిస్టర్డ్ కార్యాలయాన్ని మార్చే విషయం పట్ల ఎవరికైనా అభ్యంతరం ఉన్నట్టయితే దయచేసి అతడు/ఆమె యొక్క అభ్యంతరాలను అఫిడవిట్ రూపంలో పొందుపర్చి అతడు/ఆమె యొక్క ఆసక్తి మరియు ఏ కారణం చేత వ్యతిరేకించదలిచారో తెలియజేస్తూ అఫిడవిట్‌ను జతచేసి రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ వారి చిరునామాకు ఈప్రకటన ప్రచురితమైన తేదీ నుంచి ఇరవై ఒకటి (21) రోజుల్లోపు పంపించాలి, దీనితో పాటుగా అప్లికంట్ ఎల్‌ఎల్‌పి యొక్క పైన పేర్కొన్న రిజిస్టర్డ్ కార్యాలయం వద్ద ఒక కాపీని అందజేయాలి.

టిఎఎం అండ్ అసోసియేట్స్ ఎల్‌ఎల్‌పి, ఫ్లాట్ నెం.206, సైబర్ అపార్ట్‌మెంట్స్, ఇందిరా నగర్, గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500032

టిఎఎం అండ్ అసోసియేట్స్ ఎల్‌ఎల్‌పి కొరకు
సం/-
శ్రీ అనంత చరణ సాహూ
డిసిగ్నేటెడ్ పార్ట్‌నర్
డిపిఐఎన్:07615915

ప్రదేశం: హైదరాబాద్
తేది:12-03-2025

గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ వారి సమక్షంలో
హైదరాబాద్ బెంచ్, హైదరాబాద్ వద్ద
సిపి(సిఎఎ) నెం.07/హెచ్‌డిబి/2025
దీనితో పాటుగా కనెక్టెడ్
సిఎ(సిఎఎ) నెం.05/230/హెచ్‌డిబి/2025
కంపెనీల చట్టం,2013 విషయంలో
మరియు
కంపెనీల చట్టం,2013లోని సెక్షన్ 230 మరియు 232 విషయంలో
మరియు వర్తింపదగిన నిబంధనలకు అనుగుణంగా
మరియు
స్కీమ్ ఆఫ్ అమాల్గమేషన్
ఇరువురి మధ్య
ఈగెన్ డేటా ప్రయివేట్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫరర్ కంపెనీ)
మరియు
స్ప్రింగ్‌ఎంఎల్ ఇండియా డెవలప్‌మెంట్ సెంటర్ ప్రయివేట్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫరీ కంపెనీ)
మరియు
వారి యొక్క సంబంధిత వాటాదారులు మరియు క్రెడిటార్లు

ఈగెన్ డేటా ప్రయివేట్ లిమిటెడ్: దీని యొక్క సిఐఎన్ నెం.యు72200టిజి2021ఎఫ్‌టిసి156601, వ్యవస్థాపన జరిగిన తేది:02-11-2021, కంపెనీల చట్టం,2013లోని నిబంధనలకు అనుగుణంగా కంపెనీ యొక్క వ్యవస్థాపన జరిగింది, దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: విల్లా నెం.19, లాంకో హ్యాంగింగ్ గార్డెన్స్, ల్యాంకో హిల్స్, మణికొండ, హైదరాబాద్-500089, తెలంగాణ.
..................ట్రాన్స్‌ఫరర్ కంపెనీ/పిటిషనర్ కంపెనీ1

స్ప్రింగ్‌ఎంఎల్ ఇండియా డెవలప్‌మెంట్ సెంటర్ ప్రయివేట్ లిమిటెడ్,దీని యొక్క సిఐఎన్ నెం.యు72900టిజి2018పిటిసి123763, వ్యవస్థాపన జరిగిన తేది:11-04-2018, కంపెనీల చట్టం,2013లోని నిబంధనలకు అనుగుణంగా కంపెనీ యొక్క వ్యవస్థాపన జరిగింది, దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: 14వ అంతస్తు, సోహినీ టెక్ పార్క్, సర్వే నెం.142, నానక్‌రామ్‌గూడ గ్రామం, శేరిలింగంపల్లి మండలం మరియు మున్సిపాలిటీ, రంగారెడ్డి, హైదరాబాద్-500032, తెలంగాణ
..................ట్రాన్స్‌ఫరీ కంపెనీ/పిటిషనర్ కంపెనీ 2

కంపెనీలు (కాంప్రమైజెస్, అరేంజ్‌మెంట్స్ అండ్ అమాల్గమేషన్) రూల్స్, 2016లోని రూల్ 16 ప్రకారం పిటిషన్ విచారణకు సంబంధించిన నోటీసు

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 232తో పాటుగా చదవదగిన సెక్షన్ 230 ప్రకారం ఈగెన్ డేటా ప్రయివేట్ లిమిటెడ్ ("ట్రాన్స్‌ఫరర్ కంపెనీ") మరియు స్ప్రింగ్‌ఎంఎల్ ఇండియా డెవలప్‌మెంట్ సెంటర్ ప్రయివేట్ లిమిటెడ్ ("ట్రాన్స్‌ఫరీ కంపెనీ") వారు గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ వారి ఎదుట స్కీమ్ ఆఫ్ అమాల్గమేషన్ మంజూరు కోసం ఇరువురి మధ్య అనగా ఈగెన్ డేటా ప్రయివేట్ లిమిటెడ్ ("ట్రాన్స్‌ఫరర్ కంపెనీ") మరియు స్ప్రింగ్‌ఎంఎల్ ఇండియా డెవలప్‌మెంట్ సెంటర్ ప్రయివేట్ లిమిటెడ్ ("ట్రాన్స్‌ఫరీ కంపెనీ") మరియు వారి యొక్క సంబంధిత వాటాదారులు మరియు క్రెడిటార్లతో కలిసి ఉమ్మడి పిటిషన్‌ను దాఖలు చేశారు. సదరు కంపెనీ పిటిషన్ గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ వద్ద 20,ఫిబ్రవరి,2025 తేదీన అడ్మిట్ చేయబడింది మరియు సదరు పిటిషన్‌పై గౌరవ ట్రిబ్యునల్ **03 ఏప్రిల్, 2025 తేదీన** విచారణ చేపట్టనుంది.

పైన పేర్కొన్న కంపెనీ పిటిషన్‌ను ఎవరైనా వ్యక్తులు సమర్థించినట్టయితే/ వ్యతిరేకిస్తున్నట్టయితే వారంతా పిటిషనర్ తరఫు ప్రతినిధికి (వివరాలు దిగువ ఇవ్వబడినవి) వారి యొక్క ఆసక్తిని వ్యక్తపరుస్తూ, అతడు/ఆమె/ వారి యొక్క న్యాయవాది ద్వారా సంతకం చేసిన కాపీని, పేరు మరియు పూర్తి చిరునామాతో పాటుగా పిటిషన్ విచారణ తేదీ కంటే కనీసం రెండు రోజులు ముందుగా దిగువ పేర్కొన్న పిటిషనర్ తరఫు ప్రతినిధికి చేరేలా పంపించాలి. ఒకవేళ పిటిషన్‌ను అతడు/ఆమె వ్యతిరేకిస్తున్నట్టయితే, ఏ కారణాల చేత వ్యతిరేకిస్తున్నారో తెలియజేస్తూ అఫిడవిట్ రూపంలో అతని యొక్క /ఆమె యొక్క నోటీసు కాపీతో పాటుగా జతచేయాలి. పిటిషన్ కాపీని పొందాలనుకునే వారు దిగువ సంతకందారును సంప్రదించి నిర్దిష్ట రుసుమును చెల్లించి పొందవచ్చును.

సం/- తపస్విలాల్ దియోరా
తపస్విలాల్ దియోరా& అసోసియేట్స్
ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రెటరీలు
ఆఫీస్ నెం.404(2), హైగా ప్లాజా, బషీర్‌బాగ్, హైదరాబాద్-500 004, తెలంగాణ రాష్ట్రం.
ఇ-మెయిల్: cstapasvideopra@gmail.com
సంప్రదించాల్సిన నెంబర్: 99662 99213

తేది : 13 మార్చి, 2025
ప్రదేశం: హైదరాబాద్

HDFC BANK రిజిస్టర్డ్ ఆఫీసు: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపత్ మార్గ్, లోయర్ ప్యారెల్(వెస్ట్), ముంబయి-400013 మరియు దీని మరొక ఆఫీసు: రిటైల్ పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, 1వ అంతస్తు, ఐ-థింక్ టెక్నో క్యాంపస్, కంజుర్‌మార్గ్ (ఈస్ట్), ముంబయి-400042.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌కు తాకట్టుపెట్టిన సెక్యూరిటీల విక్రయానికి సంబంధించిన విక్రయపు సమాచారం మరియు బహిరంగ ప్రకటన

దిగువ పేర్కొన్న హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ ("ది బ్యాంక్") యొక్క రుణగ్రహీతలకు తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వద్ద తనఖాపెట్టి రుణ స్వభావం/ సెక్యూరిటీలపై ఓవర్‌డ్రాఫ్ట్ రూపంలో రుణ సౌకర్యం పొందిన సెక్యూరిటీల గురించి దిగువ విధంగా చూపబడినవి.

లోన్ అగ్రిమెంట్ ప్రకారం బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత విఫలమైన కారణంగా, దిగువ పేర్కొన్న రుణ ఖాతా నెంబర్లు డెలింక్వెంట్ స్థితిలో ఉన్నాయి. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు బ్యాంక్ నుంచి అనేక నోటీసులు పంపడం జరిగింది. చివరిగా దిగువ చూపబడిన తేదీల్లో సేల్ నోటీసు పంపబడింది. దిగువ పేర్కొన్న రుణ ఖాతాలకు సంబంధించి బకాయి ఉన్న మొత్తాన్ని 7రోజుల్లోపు తిరిగి చెల్లించాలి, ఒకవేళ నిర్దిష్ట గడువులోపు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించకపోయినట్టయితే బ్యాంక్ వారు ఇకపై ఎలాంటి నోటీసు జారీ చేయకుండా తనఖాపెట్టిన సెక్యూరిటీలను విక్రయించనున్నారు.

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్‌కు బకాయి ఉన్న మొత్తాలను తిరిగిచెల్లించడంలో రుణగ్రహీతలు అశ్రద్ధచేసి విఫలమయ్యారు కాబట్టి లోన్ అగ్రిమెంట్ ప్రకారం రుణగ్రహీత బ్యాంక్ వద్ద తనఖాపెట్టిన సెక్యూరిటీలను తమకు ఉన్నహక్కులను సద్వినియోగం చేసుకొని **20 మార్చ్, 2025 తేదీన** లేదా ఆ తరువాత బకాయిలను రాబట్టుకునే క్రమంలో విక్రయించనున్నారు. రుణగ్రహీతలకు తెలియజేయునది ఏమనగా ఏ క్షణంలోనైనా బ్యాంక్ వారు తనఖాపెట్టిన సెక్యూరిటీల విలువ స్టాక్ మార్కెట్ అనుగుణంగా తగ్గినట్టయితే ఒక క్యాలెండర్ ఒకరోజు (1)లోపు సదరు సెక్యూరిటీలను ఎలాంటి నోటీసు ఇవ్వకుండా విక్రయించే అధికారం బ్యాంక్ వారికి ఉంటుందని తెలియజేయనైనది.

తనఖాపెట్టిన సెక్యూరిటీలను విక్రయించిన తర్వాత కూడా బ్యాంక్‌కు రావాల్సిన బకాయి మొత్తం సరిపోక పోయినట్టయితే మిగతా మొత్తాన్ని రుణగ్రహీత/లు బ్యాంక్‌కు చెల్లించాల్సి ఉంటుంది.

క్ర సం.	రుణ ఖాతా నెంబర్	రుణగ్రహీతల పేరు	6 మార్చ్, 2025 నాటికి బకాయి మొత్తం (భారతీయ రూపాయలలో)	అమ్మకపు నోటీసు తేది
1	XXXX7380	తక్కులపల్లి సంపత్ రావు	5,75,683.04	11-03-2025
జెడ్డా : రష్యాతో తక్షణమే చర్చలు జరిపేందుకు, అలాగే 30రోజుల పాటు కాల్పుల విరమణకు అమెరికా చేసిన ప్రతిపాదనకు ఉక్రెయిన్ అంగీకరించింది. జెడ్డాలో మంగళవారం ఉక్రెయిన్, అమెరికా మధ్య జరిగిన చర్చల్లో ఈ మేరకు అంగీకారం కుదిరింది. వైట్‌హౌస్‌లో ట్రంప్, జెలెన్‌స్కీ ఘర్షణ పడిన అనంతరం జరిగిన మొట్టమొదటి ఈ ఉన్నత స్థాయి సమావేశంలో కీవ్‌కు మిలటరీ సాయాన్ని పునరుద్ధరించేందుకు అమెరికా అంగీకారం తెలిపింది. సాధ్యమైనంత త్వరలో ఉక్రెయిన్ ఖనిజాలపై కూడా ఒప్పందం కుదుర్చుకుందామని వారు భావించారు. ఈ మేరకు వారుసంయుక్త ప్రకటన విడుదల చేశారు. తాము చేసిన ప్రతిపాదనకు ఉక్రెయిన్ అంగీకరించిందని, ఈ విషయాన్ని రష్యాకు కూడా తెలియచేస్తామని, వారు కూడా శాంతి స్థాపనకు అంగీకరిస్తారని భావిస్తున్నామని అమెరికా విదేశాంగ మంత్రి మార్క్ రూబియో చెప్పారు. ఇప్పుడు బంతి వారి కోర్టులో వుందని ఆయన వ్యాఖ్యానించారు. అమెరికా ప్రతిపాదనను వెంటనే అమల్లోకి తీసుకురావడానికి ఉక్రెయిన్ సంసిద్ధతను వ్యక్తం చేసిందని ఆ ప్రకటన పేర్కొంది. కావాలనుకుంటే ఉభయ పక్షాలు ఆ ఒప్పందాన్ని పొడిగించుకోవచ్చన్నారు. కాల్పుల విరమణ అనేది రష్యా సమాఖ్య ఆమోదానికి, అమలుకు లోబడి వుంటుందని ప్రకటన పేర్కొంది. రష్యా స్పందనే ఇప్పుడు కీలకమని పేర్కొంది. జాతీయ భద్రతా సలహాదారు మైక్ వాల్జ్ మాట్లాడుతూ, ఈ ప్రతిపాదనపై రష్యాతో తాను మాట్లాడనున్నట్లు చెప్పారు. యుద్ధాన్ని ఎలా ముగించాలన్నదే ఇప్పుడు ప్రశ్న అని ఆయన వ్యాఖ్యానించారు. శాంతి నెలకొల్పేందుకు చేయగలిగినదంతా చేయడానికి తాము సిద్ధంగా వున్నామని ఉక్రెయిన్ అధ్యక్షుడి చీఫ్ ఆఫ్ స్టాఫ్ ఆండ్రీ యార్మార్క్ మంగళవారం సమావేశానికి ముందు విలేకర్లతో వ్యాఖ్యానించారు. జెడ్డాలో చర్చలు జరగడానికి ముందు రోజు డ్రోన్‌లతో కీవ్ విరుచుకుపడడాన్ని ప్రస్తావిస్తూ, ఈ దాడుల వల్ల శాంతిచర్చలు పట్టాలు తప్పాయని భావిస్తున్నారా అని ప్రశ్నించగా, అసలు చర్చలే ఇంకా ప్రారంభం కాలేదు, కాబట్టి పట్టాలు తప్పడమనే ప్రశ్నే లేదని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్ర పెస్కోవ్ వ్యాఖ్యానించారు. ప్రతిపాదిత పాక్షిక కాల్పుల విరమణపై రష్యా వైఖరి గురించి వ్యాఖ్యానించడానికి కూడా ఆయన తిరస్కరించారు. ఈ సమయంలోనే వాటి గురించి మాట్లాడడం సాధ్యం కాదన్నారు. శాంతిని నెలకొల్పేందుకు ఉక్రెయిన్ ఏ మేరకు సిద్ధంగా వుందో అమెరికా చెప్పిన తర్వాతే తెలుస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. పాక్షిక కాల్పుల విరమణకు ఉక్రెయిన్ అంగీకరించడంపై ట్రంప్ ప్రభుత్వం సంతృప్తిగానే వున్నట్లు రూబియో వ్యాఖ్యలతో తెలుస్తోంది, అయితే ఇదొక్కటే సరిపోదని, కానీ ఘర్షణకు స్వస్తి చెప్పడానికి గానూ ఇదొక రాయితీ అని ఆయన విలేకరతో వ్యాఖ్యానించారు. జెడ్డా సమావేశంలోనే తుది ఒప్పందం దిశగా పరిస్థితులు సద్దుకుంటాయని తాను భావించలేదని, ఆయన వ్యాఖ్యానించారు. అమెరికా, ఉక్రెయిన్ రూపొందించిన ఈ ప్రతిపాదనకు రష్యా కూడా సమ్మతిస్తుందని ఆశిస్తున్నట్లు ట్రంప్ మంగళవారం పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మొత్తంగా కాల్పుల విరమణ జరగగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.



కార్పొరేట్లకు యంగ్ ఇండియా పాఠశాలల నిర్వహణ బాధ్యతలు

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణ బాధ్యతల్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారుల్ని ఆదేశించారు. కార్పొరేట్ కంపెనీల సీఎస్ఆర్ నిధులను వాటికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. భారీ పరిశ్రమలకు ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలను దశలవారీగా విడుదల చేస్తామని తెలిపారు. బుధవారంనాడిక్కడి ప్రజాభవన్‌లో ఐటీ, పరిశ్రమలు, పురపాలక, పట్టణాభివృద్ధి, ఇంధనశాఖల ప్రీ బడ్జెట్ సమావేశం డిప్యూటీ సీఎం అధ్యక్షతన జరిగింది. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సహా ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రతిష్టను ఐటీ, పరిశ్రమల శాఖలు పెంచాయని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం చెప్పారు. గడచిన ఏడాదికాలంలో అనేక రకాల సమ్మిట్స్ నిర్వహించి, భారీగా పెట్టుబడులు సాధించారని తెలిపారు. రాష్ట్రంలో మెగా లెదర్ పార్కులు, మినీ లెదర్ పార్కుల ప్రగతిని సమీక్షించారు. లెదర్ పార్కులకు కేటాయించిన స్థలాలు ఆక్రమణలకు గురి కాకుండా కాపాడాలని చెప్పారు. తృతీయ శ్రేణి పట్టణాలకు ఐటీ టవర్స్ విస్తరణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. హైదరాబాద్ మహానగర అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు పెద్దమొత్తంలో వస్తుండటంతో, ఉపాధి కోసం వలసలు పెరుగుతున్నాయనీ, దానికి అనుగుణంగా రహదారులు, విద్యుత్, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలపై దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తామని తెలిపారు. గ్రీన్ పవర్‌కు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని చెప్పారు. వేసవిలో పంటలు ఎండిపోకుండా విద్యుత్ అధికారులు నిత్యం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రాధాన్యత రంగమైన ఇంధన శాఖకు ఆ మేరకు బడ్జెట్‌లో కేటాయింపులు ఉంటాయని తెలిపారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీలు రామకృష్ణారావు, జయేష్‌రంజన్, మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దానకిషోర్, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్‌కో సీఎమ్‌డీ కృష్ణభాస్కర్, పరిశ్రమల శాఖ అధికారులు విష్ణువర్ధన్‌రెడ్డి, మెట్రో వాటర్ వర్క్స్ ఎమ్‌డి అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్లు మారారే తప్ప ప్రసంగం మారలేదు

- పాలనా వైఫల్యానికి నిదర్శనం : మాజీ మంత్రి హరీశ్ రావు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గవర్నర్లు మారారే తప్ప గతేడాది గవర్నర్ ప్రసంగానికీ, ఈ ఏడాది గవర్నర్ ప్రసంగానికి తేడా ఏమీ లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. అసెంబ్లీలో బుధవారం ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రసంగించిన తర్వాత హరీశ్‌రావు మీడియా సమావేశంలో మాట్లాడారు. గవర్నర్ ప్రసంగంలో దశ లేదు, దిశ లేదనీ, సీఎం స్తుతి, అసత్యాలు తప్ప కొత్తగా ఏం లేదన్నారు. ప్రసంగం మొత్తం అర్థ సత్యాలు, అబద్ధాలు, అవాస్తవాలతో నిండిందనీ, ఏడాదిన్నర కాంగ్రెస్ పాలన వైఫల్యానికి గవర్నర్ ప్రసంగం నిదర్శనం అని చెప్పారు. చేయనివి చేసినట్టు, ఇవ్వనివి ఇచ్చినట్టు చెప్పుకున్నారని తప్పుపట్టారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి, చంద్రబాబుకు సేవ చేయడంలో నిమగ్నమయ్యారని విమర్శించారు. లగచర్ల న్యాల్కల్, అశోక్ నగర్‌లో రైతులు, నిరుద్యోగుల జీవితాల్లో మార్పు వచ్చిందా? అని ప్రశ్నించారు.

34 లక్షల ఎకరాల నుంచి కోటి ఎకరాల మాగాణంగా కేసీఆర్ మారిస్తే, అదేదో రేవంత్ రెడ్డి సర్కార్ చేసినట్టు చెప్పుకుందని ఎద్దేవా చేశారు. రూ.15 వేల కోట్లు కూడా చేయకుండా రూ.49 వేల కోట్ల రుణమాఫీ చేసినట్టు చెప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుభరోసా రూ.15 వేలు అని చెప్పి రూ.12 వేలకు తగ్గించారనీ, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇస్తున్నట్టు అబద్ధం చెప్పారని విమర్శించారు. అన్ని పంటలకు బోనస్ అని చెప్పి సన్నాలకు పరిమితం చేశారని తెలిపారు. 445 రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఏం చేస్తున్నదని ప్రశ్నించారు. మహాలక్ష్మిలో మొదటి హామీ రూ.2,500 నెరవేర్చలేదని గుర్తు చేశారు. 10 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చినట్టు చెబుతున్నారని విమర్శించారు. విద్యావ్యవస్థను నిర్వీర్యం చేశారనీ, గురుకులాల్లో 83 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రవాస మహిళల కోసం బీఓబీ స్పెషల్ సేవింగ్ ఖాతా

హైదరాబాద్ : ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా కొత్తగా బీఓబీ గ్లోబల్ వుమెన్ ఎన్ఆర్ఈ అండ్ ఎన్ఆర్ఓ సేవింగ్స్ ఖాతాను ఆవిష్కరించినట్టు తెలిపింది. దీన్ని ప్రత్యేకంగా ప్రవాస మహిళల కోసం డిజైన్ చేసినట్టు వెల్లడించింది. ఎన్ఆర్ఐలు తమ గ్లోబల్ అవకాశాలు, బ్యాంకింగ్ అవసరాలను తీర్చుకోవడానికి వీలుగా ఉంటుందని పేర్కొంది. ఇందులో ప్రీమియం ఎన్ఆర్ఈ, ఎన్ఆర్ఓ సేవింగ్ ఖాతా ద్వారా ప్రత్యేక ఫీచర్లు, బెనిఫిట్లు పొందవచ్చని బీఓబీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బీనా వహీద్ పేర్కొన్నారు. ఈ సేవింగ్ ఖాతాతో గ్లోబల్ ఇండియన్ మహిళలు ప్రత్యేక ప్రీమియం బ్యాంకింగ్ సేవలను పొందవచ్చన్నారు. లాకర్ అద్దెలో 100 శాతం రాయితీ, రూ.50 లక్షల విలువ చేసే విమానయాన ఉచిత యాక్సిడెంట్ బీమా, రూ.5 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా, మరిన్ని లాభాలు పొందవచ్చన్నారు. నివాస, వాహన రుణాలపై తక్కువ వడ్డీ రేట్లను అందిపుచ్చుకోవచ్చన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలకు గాంధీ కుటుంబం బాధ్యత వహించాలి

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలకు గాంధీ కుటుంబం బాధ్యత వహించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. గవర్నర్ ప్రసంగంపై ఆమె మీడియాతో మాట్లాడుతూ, గాంధీ కుటుంబానికి ఎన్నికల సమయంలోనే తెలంగాణ గుర్తుకు వస్తుందా? అని ప్రశ్నించారు. గ్యారంటీలపై గాంధీ కుటుంబం సంతకాలను చూసే ఓట్లేశారనీ, స్థానిక నాయకులను చూసి కాదని తెలిపారు. హామీల అమలుపై బాధ్యత తీసుకోవాలని కోరారు. రూ.1.50 లక్షల కోట్ల అప్పులు చేసినా ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని విమర్శించారు. రైతులకు సంపూర్ణ రుణమాఫీ, రైతు భరోసా అమలు చేయకుండానే గొప్పగా అమలు చేశామని చెప్పుకోవడం ప్రభుత్వ అసమర్థత అని విమర్శించారు.

వాస్తవాలకు భిన్నంగా
గవర్నర్ ప్రసంగం

- ప్రజావ్యతిరేక విధానాలను ప్రభుత్వం కొనసాగించేలా ఉంది : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయసభలనుద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేసిన ప్రసంగం వాస్తవాలకు భిన్నంగా ఉందనిసీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలను రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించే విధంగా ఉన్నదని భావిస్తున్నామని తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆరు గ్యారెంటీల్లో మొదటిది మహిళలకు రూ.2500 అమలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, దళిత కుటుంబానికి రూ.12 లక్షలు, ఇల్లులేని పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్ వంటి హామీలు ఈ ఏడాది కూడా అమలు కాని పరిస్థితి కనపడుతున్నదని తెలిపారు. ఈ ప్రసంగంలో రెండు లక్షల ఉద్యోగాల ప్రస్తావన లేదని పేర్కొన్నారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ పూర్తికాలేదని వివరించారు. విద్యా, వైద్యానికి రంగాల అభివృద్ధిపై స్పష్టత లేదని తెలిపారు. రాష్ట్రంలో గత దశాబ్ద కాలంగా 15 వేల పరిశ్రమలు మూతపడ్డాయని పేర్కొన్నారు. వాటిపై ప్రత్యేక దృష్టి పెడదామనీ, గతేడాది నుంచి కేంద్రం, రాష్ట్రం చెపుతున్నప్పటికీ అందుకు తగ్గ చర్యల్లేవని తెలిపారు. 13 లక్షల మంది రైతులు పాసు పుస్తకాల కోసం ఎదురుచూస్తున్నారనీ, భూ సమస్యల పరిష్కార అంశం వివరించలేదని పేర్కొన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన వాటా, విభజన చట్టం అమలు, ఇచ్చిన హామీల అమలుపై కేంద్ర బడ్జెట్‌లో ఎలాంటి ప్రతిపాదనలు లేకపోయినా బీజేపీ ప్రభుత్వ వైఖరిపై గవర్నర్ ప్రసంగంలో ఎలాంటి ప్రస్తావన లేదని విమర్శించారు.ధరణిని భూమాతగా పేరు మార్చినా భూ సమస్యలు పరిష్కారం కాలేదని జాన్‌వెస్లీ తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో ఫ్యూచర్ సిటీ పేరుతో పెద్దఎత్తున మాయాజాలాన్ని సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. దావోస్ పర్యటన ద్వారా రూ.1.70 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులు వస్తాయని చెప్తున్నారని తెలిపారు. వాస్తవానికి ఫ్యూచర్ సిటీ పరిధిలోని రైతుల భూములన్నింటినీ కార్పొరేట్ సంస్థలకు అప్పగించి, రియల్ ఎస్టేట్ వ్యాపారం ద్వారా రూ.కోట్లు సంపాదించేట్టుగా ఉన్నదని వివరించారు. వారి భూములను ఆక్రమిస్తుంటే పెట్రోల్ పోసుకుని కలెక్టర్ కార్యాలయం ముందు రైతు ఆత్మహత్యాయత్నం వంటి ఘటనలు రైతుల వ్యతిరేకతను స్పష్టం చేస్తున్నాయని తెలిపారు. అందుకే అబ్దుల్ కలాం గురించి చెప్తూ 'కలలు కనండి, అవి ఆలోచనలుగా మారుతాయి. అవి కార్యాచరణగా మారుతాయి'అని చెప్పి ముగింపు చేశారని వివరించారు. కానీ రాష్ట్రంలో పాలన చూస్తే కలలు కలలుగానే మిగిలిపోయే పరిస్థితి ఉంది తప్ప, శ్రామిక వర్గాలకు, సామాజిక తరగతులకు న్యాయం, అభివృద్ధి జరుగుతుందనే స్పష్టత గవర్నర్ ప్రసంగంలో లేదని విమర్శించారు. బడ్జెట్ ప్రవేశపెట్టే సందర్భంలోనైనా ఈ అంశాలన్నిటినీ పరిగణనలోకి తీసుకుని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బడ్జెట్ ప్రతిపాదనలను చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

19న రాష్ట్ర బడ్జెట్

(మొదటిపేజీ తరువాయి)

మరోసారి బీఏసీ సమావేశమై నిర్ణయం తీసుకుందామని అధికార పక్షం సూచించింది. ప్రభుత్వ వైఖరిని ప్రతిపక్షాలు తప్పుపట్టాయి. ప్రజా సమస్యలపై చర్చించేందుకు పనిదినాలను పొడిగించాలని కోరాయి. బుధవారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్‌లో శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన బీఏసీ సమావేశమైంది. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, శాసనసభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. బీఆర్ఎస్ నుంచి హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, బీజేపీ నుంచి ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, సీపీఐ పక్షనేత కూనంనేని సాంబశివరావు, ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ హాజరయ్యారు. ఈ నెల 27 వరకు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. 19న ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. 14న హోలీ పండుగ, 16న ఆదివారం సెలవు దినాలుగా ప్రకటించారు. 17న ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధతపై చర్చించనున్నారు. 18న బీసీ కులగణన, రిజర్వేషన్లపై చర్చ జరుగనుంది. 21న బడ్జెట్‌పై చర్చను ప్రారంభిస్తారు. మూడు రోజుల పాటు పద్దులపై చర్చ జరుగనుంది. 27న ద్రవ్యవినిమయ బిల్లుకు ఆమోదం తెలపనుంది. అయితే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు తొలిరోజు హాజరైన ప్రతిపక్ష నేత కేసీఆర్...ఉభయసభలనుద్దేశించి గవర్నర్ ప్రసంగించిన వెంటనే అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా కీలకమైన బీఏసీ సమావేశానికి హాజరు కావాల్సిన ఆయన ముఖం చాటేశారు. బీఆర్ఎస్ అధికారం కోల్పోయాక కేసీఆర్ కేవలం మూడే సార్లు అసెంబ్లీకి హాజరయ్యారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయడానికి ఒకసారి...గత ఏడాది బడ్జెట్ సందర్భంగా మరోసారి హాజరైన కేసీఆర్.. ఇప్పుడు బడ్జెట్ సందర్భంగా హాజరయ్యారు.

అది కాంగ్రెస్ ప్రెస్‌మీట్

(మొదటిపేజీ తరువాయి)



మాట్లాడుతూ గవర్నర్ ప్రసంగంలో ప్రజలకిచ్చిన 420 హామీలు, ఆరు గ్యారెంటీల ప్రస్తావన లేదని తెలిపారు. గాంధీభవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగముందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో పంటలు ఎండిపోతున్నాయనీ, రైతాంగం ఆందోళనలో ఉందన్నారు. 480 మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారనీ, వారికి భరోసా ఇచ్చే మాట ఆ ప్రసంగంలో లేకపోవటం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో 25 శాతం నుంచి 35 శాతానికి మించి రైతు రుణమాఫీ కాలేదని చెప్పారు. రుణమాఫీ అయినట్టు ఆ ప్రసంగంలో చెప్పడం ద్వారా గవర్నర్ స్థాయిని దిగజార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలన కాలంలో ఉన్న రైతుబంధు ఆపేసి అబద్ధాలు చెప్తారని విమర్శించారు. కేసీఆర్ మీద ద్వేషంతో మేడిగడ్డను రిపేర్ చేయకపోవటంతో పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. చేతగాని రేవంత్ రెడ్డి పాలనలో రైతులు నీళ్ళు లేక అవస్థలు పడుతున్నారని విమర్శించారు. సాగునీటి సంక్షోభం, రైతుల ఇబ్బందుల ప్రస్తావన గవర్నర్ ప్రసంగంలో ఎందుకు లేదని ప్రశ్నించారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర సచివాలయంలో 20శాతం కమీషన్ లేనిదే బిల్లులు రావడంలేదని చెప్పారు. వీరికి విజన్ లేదు, మన్ను లేదు, ఓన్లీ 20శాతం కమిషనేనని ఎద్దేవా చేశారు. గురుకులాల్లో అధ్వాన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తంచేశారు. దీని గురించి గవర్నర్ ప్రసంగంలో ఒక్కమాట లేదన్నారు. పదేండ్ల పాలనలో రూ. 4.17 లక్షల కోట్ల అప్పులు చేశారంటూ కేసీఆర్ ప్రభుత్వంపై ఎగిసిపడ్డారు కదా? మరి కాంగ్రెస్ సర్కార్ ఒకే ఏడాదిలో రూ. 1.62 లక్షల కోట్ల అప్పు చేయటాన్ని ఏమనాలని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి పాలన వల్ల వరి ధాన్యం ఉత్పత్తి పెరిగిందని అబద్ధాలు చెపుతున్నారన్నారు. కుంభకోణాలు, 30 శాతం ల్యాండ్ డీలింగ్‌లు, కాంట్రాక్టర్ల నుంచి 20శాతం కమీషన్లు దండుకోవటంలో అధికార పార్టీ నేతలు బిజీగా ఉన్నారని విమర్శించారు. పదవులు కాపాడుకోవటానికి ఢిల్లీకి మూటలు పంపుతున్నారని ఆరోపించారు. స్వయంగా కాంగ్రెస్ పార్టీ నాయకులే కమీషన్లు లేకుండా తమ నాయకులు పని చేయట్లేదని చెపుతున్నారని విమర్శించారు. దావోస్ నుంచి గతంలో చేసుకున్న ఒప్పందాలకు సంబంధించి శ్వేతపత్రం విడుదలకు సిద్ధంగా ఉన్నారా? అని సీఎంను ప్రశ్నించారు. స్వచ్ఛ బయో కంపెనీలో సీఎం సోదరుడు పెట్టుబడి పెడుతున్నారన్నారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ మొత్తం పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగమంతా పచ్చి అబద్ధమనీ, ఇది ఆయన్ను కూడా మోసం చేయడమేనని తెలిపారు. బీసీ కులగణనను ప్రశ్నించిన ఒక ఎమ్మెల్సీని కాంగ్రెస్ పార్టీ తొలగించిందని కేటీఆర్ గుర్తుచేశారు. కాంగ్రెస్ తల్లిని సెక్రటరియట్‌లో, రాహుల్ తండ్రి విగ్రహాన్ని సెక్రటేరియట్ ముందు పెట్టారనీ, వాటిని రెండేండ్ల తర్వాత ప్యాక్ చేసి గాంధీభవన్‌కు పంపుతామని చెప్పారు.

దీటుగా స్పందించాలి

- సభలో సమన్వయంతో వ్యవహరించాలి
- సబ్జెక్టుల వారీగా బాధ్యతలు తీసుకుని మాట్లాడాలి : సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

శాసనసభలో సమన్వయంతో వ్యవహరించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికార పార్టీ సభ్యులకు దిశానిర్దేశం చేశారు. ప్రతిపక్షాల విమర్శలకు ధీటుగా సమాధానం చెప్పాలని ఆయన సూచించారు. అందుకోసం సబ్జెక్టుల వారీగా పని విభజన చేసుకోవాలనీ, దానికి అనుగుణంగా స్పందించాలన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ కమిటీ హాల్‌లో నిర్వహించిన కాంగ్రెస్ శాసనసభాపక్ష (సీఎల్పీ) సమావేశంలో రేవంత్ మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాలకు ఎమ్మెల్యేలందరూ తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. ప్రతిపక్షాలు గందరగోళం చేసే ప్రయత్నం చేస్తాయనీ, సంయమనంతో వ్యవహరించాలని సూచించారు. ప్రజా ప్రభుత్వంలో ఇవి రెండో పూర్తిస్థాయి బడ్జెట్ సమావేశాలని చెప్పారు. అత్యంత కీలకమైనవిగా గుర్తించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15నెలల్లో ప్రజాప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై పూర్తిగా చర్చించుకునేందుకు ఈ సమావేశాల్లో అవకాశముందని అన్నారు. అందువల్ల సభ్యులందరూ కచ్చితంగా సభకు రావాల్సిందేనన్నారు. అంశాల వారీగా ప్రిపేర్ అయి సభకు రావాలని తెలిపారు. హాజరుపై ప్రభుత్వ విప్‌లు పర్యవేక్షించాలని ఆదేశించారు. కొందరు ఎమ్మెల్యేలు అసెంబ్లీని నిర్లక్ష్యం చేస్తున్నారని ఈ సందర్భంగా సీఎం అసహనం వ్యక్తం చేశారు. హాజరైతేనే సభలో ఏం జరుగుతుందో తెలుస్తుందనీ, సోషల్ మీడియాలో ఎమ్మెల్యేలు యాక్టివ్‌గా ఉండాలని కోరారు. త్వరలోనే జిల్లాల వారీగా ఎమ్మెల్యేలతో సమావేశమవుతానని చెప్పారు.

ఎమ్మెల్యేలు, విప్‌లపై సీఎం సీరియస్

ప్రభుత్వ విప్‌లు, ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈసందర్భంగా సీరియస్ అయ్యారు. శాసనసభలో ప్రతిపక్షాలను ఎదుర్కొనే విషయంలో నిర్లక్ష్య వైఖరిపై ఆయన వారికి క్లాస్ తీసుకున్నట్టు తెలిసింది. గవర్నర్ ప్రసంగం తర్వాత సీఎం ఛాంబర్‌కు వెళ్లిన ఎమ్మెల్యేలు, విప్‌లు సీఎం ఆగ్రహానికి గురయినట్టు వినికిడి. గవర్నర్ ప్రసంగం సందర్భంగా బీఆర్ఎస్ సభ్యులు నిరసన వ్యక్తం చేస్తుంటే మీరేం చేస్తున్నారు? మనం లిక్కర్ పాలసీ తెచ్చాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లిక్కర్ పాలసీ లేకుండా చేసి, ఆ పార్టీ నేతలు కోట్ల రూపాయలను వెనకేసుకోవడానికి దోహదపడింది. ఈ విషయాన్ని శాసనసభలో ఎండగట్టాలని అని రేవంత్ సూచించారు. ప్రభుత్వ విప్‌లు పని తీరు మార్చుకోవాలనీ, సభ్యులకు అన్ని విషయాలపై అవగాహన కల్పించాలని చెప్పారు. అందరూ అన్ని విషయాలు మాట్లాడాలనుకోకండి. ఒక్కొక్కరు ఒక్కో విషయాన్ని ఎంపిక చేసుకోండి. ఫ్లోర్ కో ఆర్డినేషన్ పకడ్బందీగా చేయండి' అని సూచించారు. ఈ సందర్భంగా బయటకు వెళ్లిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డిపై సీఎం అసహనం వ్యక్తం చేశారు.

ఆరు నెలల్లో సమస్యలు పరిష్కరించండి

తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆవేదన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఉద్యోగుల పెండింగ్ సమస్యలను ఆరు నెలల్లో పరిష్కరించాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మెన్ మారం జగదీశ్వర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆ సంఘం రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం బుధవారం హైదరాబాద్‌లోని నాంపల్లి కేంద్ర కార్యాలయంలో జరిగింది. కాంగ్రెస్ అధికారంలోకొచ్చిన ఏడాదిన్నర కాలంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు, భవిష్యత్ కార్యాచరణపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ గతంలో లాగానే ఇప్పుడు కూడా రెండేండ్ల నుంచి మెడికల్, జీపీఎఫ్, లీవ్ జీతం తదితర బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని ఉప ముఖ్యమంత్రి చెప్పిన నేపథ్యంలో 17 నెలలుగా ఓపిక పట్టామని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి స్వయంగా చెప్పినా కొంతమంది మంత్రులు, ఐఏఎస్ అధికారులు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాము సర్కార్ వద్ద ఉంచిన 57 డిమాండ్లలో మెజార్టీ సమస్యలు ఆర్థిక అంశాలకు సంబంధం లేనివేనని గుర్తు చేశారు. అయినా ఆయా శాఖలకు చెందిన మంత్రులు, అధికారులు పరిష్కారానికి చొరవ చూపడం లేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో బదిలీ అయిన ఉద్యోగులను తిరిగి తమ తమ స్థానాలకు ఎందుకు పంపడం లేదని ప్రశ్నించారు. వీఆర్ఏ వ్యవస్థ రద్దయినప్పుడు వివిధ శాఖల్లో సర్దుబాటు చేసిన వారిని తిరిగి నియమించే క్రమంలో వారికి రాత పరీక్ష నిర్వహించాలనడం సర్కార్ అవగాహనా రాహిత్యానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోని ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించి గత రెండేండ్లుగా రూ.8వేల కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని ఆందోళన చేశారు. వారి సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన మంత్రి వర్గ ఉపసంఘం ఆరు నెలలు గడిచినా ఒక్క సారి కూడా ఎందుకు సమావేశం కాలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 186 జీవో ద్వారా 11 మంది సభ్యులతో ఏర్పాటు చేసిన ట్రస్ట్‌కు అతీగతి లేదని విమర్శించారు. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏప్రిల్ 1 నుంచి 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు వినతిపత్రాలు అందజేస్తామని ప్రకటించారు. అప్పటికీ సర్కార్ స్పందించకుంటే భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా తాము సర్కార్‌కు అండగా ఉంటామనీ, అదే సందర్భంలో ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. జేఏసీ సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ పదేండ్ల కష్టాల నుంచి విముక్తి కోసం కాంగ్రెస్ సర్కార్‌ను తెచ్చుకున్నా తమ సమస్యల పరిష్కారంలో ఎలాంటి మార్పు రాలేదని వాపోయారు. అన్ని ఆస్పత్రుల్లోనూ అమలయ్యేలా హెల్త్ కార్డులకు తాము కంట్రిబ్యూషన్ చెల్లిస్తామని చెప్పినా సర్కార్ స్పందించడం లేదని ఆరోపించారు. 19 నెలలైనా పీఆర్సీ రిపోర్టును ఎందుకు తెప్పించుకోవడం లేదని ప్రశ్నించారు. ఆర్థిక అంశాలతో సంబంధం లేని సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మెన్లు చావ రవి, వి.దామోదర్‌రెడ్డి, జి.సదానందగౌడ్, జి.సురేష్ కుమార్, జి.జ్ఞానేశ్వర్, ఎన్, తిరుపతి, మధుసూదన్‌రెడ్డి, టి.లింగారెడ్డి, జి.దామోదర్‌రెడ్డి, కే.లక్ష్మణ్, ఎస్.శ్రీధర్, డిప్యూటీ సెక్రెటరీ జనరల్ ఎస్ఎం. హుస్సేని (ముజీబ్) ఏ.సత్యనారాయణ, జి.స్థితప్రజ్ఞ, వైస్ చైర్మెన్ చంద్రమోహన్, అంజిరెడ్డి తిప్పర్తి యాదయ్య, ఎం.చంద్రశేఖర్‌గౌడ్, పర్వ సత్యరాయణ, ఏ.సత్యనారాయణరెడ్డి, ఫైనాన్స్ సెక్రెటరీ కస్తూరి వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి శ్యాం, కార్యదర్శులు ఎం.సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

యూకేజీ విద్యార్థిని స్కేల్‌తో కొట్టిన టీచర్

- ప్రశ్నించిన తల్లిదండ్రులను కులం పేరుతో దూషణ
- బోడుప్పల్‌లో ఘటన





నవతెలంగాణ-బోడుప్పల్

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని ఓ ప్రయివేటు పాఠశాలలో యూకేజీ విద్యార్థి బి.ఇషాన్ భార్గవ్ వీపుపై టీచర్ స్కేల్‌తో కొట్టడంతో అతనికి గాయమైంది. బాలుడు ఇంటికి వెళ్లిన అనంతరం తల్లిదండ్రులకు చెప్పడంతో వారు స్కూల్ ప్రిన్సిపాల్‌ను నిలదీశారు. అయితే జరిగిన విషయంపై చింతించాల్సిన ప్రిన్సిపాల్ రాజేందర్.. కులం పేరుతో తమను దూషించాడని విద్యార్థి తల్లిదండ్రులు ఆరోపించారు. అంతేకాకుండా విద్యార్థి తండ్రి బొమ్మకు శ్రీశైలం కూడా అదే విద్యాసంస్థ (వేరే బ్రాంచ్)లో పని చేస్తుండటంతో అతన్ని ఇబ్బందులు పెట్టాలని ఆ బ్రాంచ్ హెడ్‌కు చెప్పాడని వారు తెలిపారు. దాంతో చేసేదేమీ లేక బాధితులు మీడియాను ఆశ్రయించారు.

ప్రిన్సిపాల్ వైఖరిని ఖండించిన విద్యార్థి, దళిత సంఘాలు

విద్యార్థులను కొట్టొద్దనే నిబంధనను పక్కన పెట్టి ఇలా దాడులు చేయడం ఏంటని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఆర్.సంతోష్ రాథోడ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్ ప్రశ్నించారు. పాఠశాల ప్రిన్సిపాల్‌పై అనేక సార్లు ఫిర్యాదులు వచ్చినా అతనిలో ఎలాంటి మార్పూ రావడం లేదన్నారు. పాఠశాలలో ఎలాంటి మౌలిక సదుపాయాలూ లేవని తెలిపారు.

కనీసం గ్రౌండ్ సౌకర్యం కూడా లేదని, వందలాది మంది విద్యార్థులకు సరిపడా బాత్‌రూమ్‌లు లేవని అన్నారు. ఇన్ని ఇబ్బందులున్నా విద్యా శాఖ అధికారులు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. టీచర్ కొట్టడంపై తల్లిదండ్రులు అడిగితే కులం పేరుతో దూషించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు మైసగళ్ల శివ డిమాండ్ చేశారు.

రాంకీలో సీఐటీయూ ఘనవిజయం

నవతెలంగాణ - జవహర్‌నగర్



జీహెచ్ఎంసీలో రాంకీ సంస్థ నిర్వహిస్తున్న హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ మున్సిపల్ సాలిడ్ వేస్ట్(హెచ్ఐఎమ్ఎస్‌డబ్ల్యూ) జవహర్ నగర్ డంపింగ్ యార్డులో బుధవారం జరిగిన కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికల్లో సీఐటీయూ అనుబంధ యూనియన్ ఘన విజయం సాధించింది. బీఎంఎస్ అనుబంధ యూనియన్‌పై 607 ఓట్లతో విజయబావుట ఎగురేసింది. మొత్తం 1266 ఓట్లకుగానూ 1199 ఓట్లు పోలవ్వగా సీఐటీయూకి 883 ఓట్లు దక్కాయి. బీఎంఎస్ 276 ఓట్లకే పరిమితమైంది.32 ఓట్లు చెల్లుబాటు కాలేదు. దీంతో డంపింగ్ యార్డులో కార్మిక గుర్తింపు సంఘం అధ్యక్షులుగా పాలడుగు భాస్కర్ ఎన్నికయ్యారు. కార్యనిర్వాహక అధ్యక్షులుగా ఎర్ర అశోక్, ప్రధాన కార్యదర్శిగా ఐ.రమేశ్ ఉండనున్నారు. భారీ మెజార్టీతో గెలిపించి రాంకీ కార్మికులకు సీఐటీయూ రాష్ట్ర కమిటీ అభినందనలు తెలిపింది. జీహెచ్ఎంసీ పరిధిలో సాలిడ్ వేస్ట్ నిర్వహణను రాంకీ సంస్థ నిర్వహిస్తున్నది. సంస్థలో 2000 మంది డ్రైవర్లు హెల్పర్లు పనిచేస్తున్నారు. అంతకుముందే రాంకీ సంస్థకు సంబంధించిన మరో కంపెనీలో 2008 మంది కార్మికులతో సీఐటీయూ యూనియన్‌ను ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు, పోరాటాలు చేసింది. 2022 డిసెంబర్ 30న పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికులతో కలిపి ఒక యూనియన్‌ను ఏర్పాటు చేసింది. వారి సమస్యలపై నిరంతరం ఉద్యమాలు చేసి 1300 మందిని పర్మినెంట్ చేయించింది. దీంతోపాటు బోనస్, లీవ్ అండ్ క్యాష్ మెంట్ సాధించింది. యజమాన్యం అక్రమంగా తొలగించిన 40 మంది డ్రైవర్లను పోరాడి తిరిగి పనుల్లో పెట్టించింది. సీఐటీయూ అనుబంధ యూనియన్ ప్రధాన కార్యదర్శితో సహా అనేకమంది ఆఫీస్‌బేరర్లపై యాజమాన్యం కక్షసాధింపు చర్యలకు దిగితే..సీఐటీయూ నాయకత్వం ప్రతిఘటించి కార్మిక హక్కులను కాపాడింది. ఇటీవల వేతన ఒప్పంద చర్చలు కొనసాగుతుండగానే..బీఎంఎస్ యూనియన్‌తో యాజమ్యాం కుమ్మక్కై కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికలను ముందుకు తెచ్చింది. ఎన్నికలను ప్రజాస్వామ్య పద్ధతిలో ఎదుర్కోవాలని సీఐటీయూ అనుబంధ సంఘం నాయకులు పట్టుదలతో శ్రమించారు. బీఎంఎస్, యాజమాన్య తీరును గుర్తించి కార్మికులంతా గుర్తింపు సంఘం ఎన్నికల్లో సీఐటీయూ అనుబంధ యూనియన్‌ను భారీ మెజార్టీతో గెలిపించి బ్రహ్మరథం పట్టారు. రాంకీ సంస్థలో సీఐటీయూ భారీ మెజార్టీతో గెలిపించిన కార్మికులకు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు, మేడ్చల్ జిల్లా కార్యదర్శి జె.చంద్రశేఖర్, ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.శ్రీకాంత్ అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.

గుర్తింపు సంఘంగా గెలిచిన సీఐటీయూ ప్యానల్ ఇదే..

గుర్తింపు సంఘం అధ్యక్షులుగా పాలడుగు భాస్కర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అశోక్, జనరల్ సెక్రటరీగా ఐ.రమేశ్, కమిటీ సభ్యులుగా కుమారస్వామి, మల్లేశ్, బాలకృష్ణ, రవీందర్, మస్తాన్, శ్యామ్‌రాజ్, సతీశ్, వెంకటేశ్ విజయం సాధించారు.

జవహర్‌నగర్‌లో మిన్నంటిన సంబరాలు

జవహర్‌నగర్ డంపింగ్ యార్డులో సీఐటీయూ అనుబంధ యూనియన్ గెలుపొందటంతో సంబరాలు మిన్నంటాయి. కార్మికులు బాణాసంచా కాల్చారు. మిఠాయిలు పంచుకుని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. విజయోత్సవ సభలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గుర్తింపు సంఘం అధ్యక్షులు పాలడుగు భాస్కర్, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శులు జె.వెంకటేశ్, జె.చంద్రశేఖర్, కూరపాటి రమేశ్, శ్రీకాంత్, రాష్ట్రకమిటీ సభ్యులు యాటల సోమన్న, మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు, హైదరాబాద్ సౌత్‌జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రవణ్‌కుమార్, మీనా, సీఐటీయూ మేడ్చల్ జిల్లా కార్యదర్శి నర్సింగరావు, సహాయ కార్యదర్శులు జి.శ్రీనివాసులు, గణేశ్, వెంకన్న, రాజశేఖర్, రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి రుద్రకుమార్, రాంకీ సంస్థ సీఐటీయూ అనుబంధ యూనియన్ ఆఫీస్ బేరర్లు కుమారస్వామి, వెంకీ, అజయ్, కిట్టూ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. సీఐటీయూ గెలుపును అడ్డుకునేందుకు యాజమాన్యం, బీఎంఎస్ ఎన్ని కుతంత్రాలు పన్నినా కార్మికులు వాటిని తిప్పికొట్టారన్నారు. సీఐటీయూ స్టార్ గుర్తుకు ఓటేసి గెలిపించిన కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు. రాంకీ సంస్థలో పనిచేస్తున్న కార్మికుల హక్కులు, మెరుగైన వేతన ఒప్పందం కోసం సీఐటీయూ కార్మికులకు అండగా ఉంటుందని భరోసానిచ్చారు. కార్మికులంతా ఒక్కటై భారీ మెజార్టీ కట్టబెట్టడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

యాసంగి పంటలను కాపాడాలి

- పొలాలకు, చెరువులకు ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయాలి : తెలంగాణ రైతు సంఘం డిమాండ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో సాగునీరు లేకపోవడంతో దాదాపు 10లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయని తెలంగాణ రైతు సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. ఆ పంటలను కాపాడేందుకు ప్రాజెక్టుల నుంచి తక్షణం నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేసింది.ఈమేరకు బుధవారం ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతినేని సుదర్శన్‌రావు, టి. సాగర్ ఒక ప్రకటన విడుదల చేశారు. యాసంగిలో కూడా 56లక్షల ఎకరాల్లో వరిపంట, మరో ఏడు లక్షల ఎకరాల్లో మొక్కజొన్నతోపాటు జొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజల పంటల సాగైందని పేర్కొన్నారు. యాసంగి పంటలు వేసేటప్పుడు వ్యవసాయ, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ నీటి లభ్యత విషయంలో ఎలాంటి అభ్యంతరం చెప్పకపోవడంతో రైతులు పంటలు వేశారని తెలిపారు. మరో నెల రోజుల్లో ఆ పంటలు కోతకు వస్తాయని పేర్కొన్నారు. నీరు లేకపోవడంతో వరిపంట ఎండిపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఎకరాకు రూ.30వేలకు పైగా పెట్టిన పెట్టుబడి నష్టపోతున్నారని గుర్తు చేశారు. భూగర్భ జలాలు కూడా పడిపోవడంతో బావుల కింద కోతకు వచ్చిన పంటలు కూడా ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పంట నష్టం జరగకుండా వెంటనే ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టుల నుంచి పంటలకు నీళ్లు వదిలినప్పటికీ రానున్న మూడు మాసాలకు తాగునీటికి ఎలాంటి ఇబ్బంది రాదని గుర్తు చేశారు. తాగునీటి పేరుతో నీటిని నిల్వ ఉంచి పంటలను ఎండబెట్టడం సరైందికాదని తెలిపారు. కృష్ణా, గోదావరి రివర్ బోర్డులపై ఒత్తిడి తెచ్చి నీటిని విడుదల చేయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టాలని సూచించారు.

కేసీఆర్‌కు సీఎం రేవంత్ క్షమాపణలు చెప్పాలి

- తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మెన్ మేడే రాజీవ్‌సాగర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మెన్ మేడే రాజీవ్‌సాగర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మాజీ సీఎంను ఉద్దేశించి స్ట్రెచర్ నుంచి మార్చురీకి వెళుతారన్న అభ్యంతరకర వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి చిల్లర మాటలు మానుకోవాలని సూచించారు. రుణమాఫీ, రైతుభరోసా రాక ప్రజలు కాంగ్రెస్ పార్టీని తిడుతుంటే తట్టుకోలేని రేవంత్ రెడ్డి ఫ్రస్టేషన్‌లో సహనం కోల్పోయి మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రజలిచ్చిన తీర్పును అపహాస్యం చేస్తున్న సీఎం తన వైఖరి మార్చుకోవాలని హితవు పలికారు.

కల్లు గీత ఆర్థిక సహకార సంస్థకు నీరాకేఫ్ బదిలీ

- ప్రభుత్వ నిర్ణయం పట్ల కల్లుగీత కార్మిక సంఘం హర్షం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

టూరిజం శాఖ పరిధిలో ఉన్న నీరాకేఫ్‌ను తెలంగాణ కల్లు గీత ఆర్థిక సహకార సంస్థకు బదిలీ చేస్తూ సర్కార్ తీసుకున్న నిర్ణయం పట్ల కల్లుగీత కార్మిక సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మేకపోతుల వెంకటరమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు బుదవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సానుకూల నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. నీరా కేఫ్‌ను టాడి కార్పొరేషన్‌కు అప్పగించాలని డిమాండ్ చేస్తూ తమ సంఘం ఇతర సంఘాలను కలుపుకొని 2023 నుంచి ఆందోళన చేపట్టిందని గుర్తు చేశారు. తమ పోరాటంతో ప్రభుత్వం దిగొచ్చిందని పేర్కొన్నారు. నీరాకేఫ్‌ను తెలంగాణ కల్లు గీత ఆర్థిక సహకార సంస్థకు బదిలీ చేయడంలో కృషి చేసిన మంత్రులకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.

గిరిజన యూనివర్సిటీ వీసీకి సీఎం అభినందనలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సమక్క సారక్క గిరిజన యూనివర్సిటీ వైస్ చాన్సలర్‌గా నియమితులైన వైఎల్. శ్రీనివాస్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందించారు. బుధవారం సీఎం ఆయనకు స్వయంగా ఫోన్ చేసి మాట్లాడారు. సమ్మక్క సారక్క యూనివర్సిటీ ద్వారా విద్యార్థుల నైపుణ్యాన్ని పెంచి, ఉద్యోగావకాశాలు కల్పించేలా కృషి చేయాలని కోరారు. యూనివర్సిటీకి కావాల్సిన మౌలిక వసతుల కోసం ప్రతిపాదనలు పంపితే ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం పేర్కొన్నారు.

'ఎస్ఎల్‌బీసీ' మృతునికి పరిహారం చెల్లింపు

- కుటుంబ సభ్యులకు భౌతికకాయం అప్పగింత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో మృతి చెందిన ఎరెక్టర్ ఆపరేటర్ గురుప్రీత్ సింగ్ మృతదేహాన్ని పంజాబ్‌లోని అతడి స్వగ్రామానికి తరలించి, భార్య రజ్వీందర్ కౌర్‌కు అప్పగించినట్టు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియాను కుటుంబ సభ్యులను అందజేసినట్టు వివరించారు.

కేరళలో మరో ఆదర్శ ఘటన

- 165 ఏండ్ల చర్చిలో తొలి మహిళా ట్రస్టీ నియామకం





అలప్పుజా : ప్రగతిశీల, అభ్యుదయ భావాలకు నిలయమైన కేరళలో మరో ఆదర్శన ఘటన చోటు చేసుకుంది. రాష్ట్రంలోని 165 ఏండ్ల చరిత్ర కలిగిన క్యాథలిక్ చర్చ్‌లో ట్రస్టీగా తొలిసారిగా ఒక మహిళను నియమించారు. సాధారణంగా చర్చ్‌ల్లో ఈ ట్రస్టీ బాధ్యతలను పురుషులే నిర్వహించడం ఇప్పటి వరకూ అనవాయితీగా వస్తోంది. దీనికి భిన్నంగా అలప్పుజా పట్టణ శివారుల్లో ఉన్న అవర్ లేడీ ఆఫ్ అజంప్షన్ చర్చి ట్రస్టీగా 39 ఏండ్ల సుజా అనిల్‌ను నియమించారు. దీంతో ఈ వారం ప్రారంభంలో జరిగిన కార్యక్రమంలో మరో ఇద్దరు పురుష ట్రస్టీలతో పాటు సుజా అనిల్ కూడా బాధ్యతలు స్వీకరించారు. ఈ విషయంపై చర్చి వికార్ ఫాదర్ జేవియర్ చిరామెల్ మాట్లాడుతూ 'మహిళా సాధికారితపై చర్చి యొక్క నిబద్ధతకు అనుగుణంగా ఒక మహిళా ట్రస్టీని నియమించాలనే నిర్ణయం తీసుకున్నాం' అని తెలిపారు. అలాగే తనకు తెలిసినంత వరకూ కేరళలోని క్యాథలిక్ చర్చ్‌ల్లో ట్రస్టీగా ఒక మహిళను నియమించడం ఇదే మొదటిసారని ఫాదర్ జేవియర్ చెప్పారు. సుజాను ఒక చురుకైన, అంకితభావం కలిగిన సభ్యులుగా జేవియర్ వర్ణించారు. ట్రస్టీగా ఒక మహిళా నియామకాన్ని పరిగణించాలని పారిస్ పాస్టోరల్ కౌన్సిల్‌ను ఫాదర్ జేవియర్ గతంలో కోరారు. దీనికి అనుగుణంగా కొన్ని వారాల క్రితం కౌన్సిల్ చేసిన సిఫార్సుకు కొచ్చిన్ డియోసెస్ ఆమోదం తెలిపింది.ఈ సందర్భంగా సుజా అనిల్ మాట్లాడుతూ 'చర్చి ట్రస్టీగా నియమించబడటం నాకు గౌరవంగా ఉంది. ఇది మహిళా సాధికారత వైపు ఒక ముఖ్యమైన అడుగు. నా తోటి ట్రస్టీలతో కలిసి పనిచేయడానికి నేను ఎదురు చూస్తున్నాను' అని చెప్పారు.సోషియాలజీలో డిగ్రీ చేసిన సుజా రెండేండ్లపాటు ఈ పదవిలో ఉంటారు. ట్రస్టీగా సుజా తన సహ-ట్రస్టీలు ఎన్.డి. సెబాస్టియన్, పి. మనోజ్‌లతో కలిసి చర్చి యొక్క ఆర్థిక, ఆస్తుల నిర్వహణలో వికార్‌కు సహాయం చేస్తారు.అలాగే, కేరళ లాటిన్ క్యాథలిక్ అసోసియేషన్ యూనిట్ సెక్రెటరీగా కూడా సుజా పనిచేస్తున్నారు. అంతేకాకుండా ప్రజాప్రతినిధిగా 2015 నుంచి 2020 మధ్య మారారికులం దక్షిణ గ్రామ పంచాయతీలోని 11వ వార్డుకు ప్రాతినిధ్యం వహించారు.

బిజినెస్

ఎల్ఐసీలో మళ్లీ వాటాల విక్రయం..!

- 2-3 శాతం అమ్మాలని కేంద్రం యోచన

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని దిగ్గజ జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి)లో 2-3 శాతం వాటాలను విక్రయించాలని మోడీ సర్కార్ యోచిస్తోంది. 2022లో ఐపీఓకు వచ్చిన సమయంలో 3.5 శాతం వాటాకు సమానమైన 22.13 కోట్ల షేర్లను విక్రయించింది. దీంతో రూ.21,000 కోట్ల నిధులను తమ ఖజానాలో వేసుకుంది. ప్రభుత్వానికి ప్రస్తుతం ఎల్ఐసీలో 96.5 శాతం వాటా ఉంది. కాగా.. 2027 నాటికి ఇందులో కనీసం 10 శాతం వాటాను ప్రయివేటు శక్తులకు కట్టబెట్టాలని బీజేపీ ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. మార్కెట్ పరిస్థితులకు అనుకూలంగా క్రమంగా వాటాలను విక్రయించాలనేది ప్రభుత్వ వ్యూహమని మింట్ ఓ కథనంలో వెల్లడించింది.



వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26)లో 2-3 శాతం వాటా విక్రయం ద్వారా రూ.9,500 కోట్ల నుంచి రూ.14,500 కోట్ల వరకు నిధుల్ని సమకూర్చుకొనే అవకాశం ఉంది. 2027 మే నాటికి ఎల్ఐసీలో కనీసం 10 శాతం వాటాలను విక్రయించాలని సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) ఆదేశించింది. ఈ వాటాలను చిన్న విడతలుగా ఉపసంహరించుకోవాలని కేంద్రం యోచన. ప్రపంచంలోనే బీమా రంగంలో ఎల్ఐసీ మూడో అత్యంత బలమైన కంపెనీగా గుర్తింపును పొందింది. బ్రాండ్ స్ట్రెంత్ ఇండెక్స్ (బీఎస్ఐ)లో 100కు గాను 88 స్కోర్ పొందినట్టు బ్రాండ్ ఫైనాన్స్ ఇన్సూరెన్స్ 100 రిపోర్ట్-2025లో ఇటీవల వెల్లడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో ఎల్ఐసీ నికర లాభాలు 17 శాతం పెరిగి రూ.11,056 కోట్లకు చేరాయి. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.9,444.42 కోట్ల లాభాలు నమోదు చేసింది. గడిచిన క్యూ3లో ముఖ్యంగా ఉద్యోగుల వ్యయాలు తగ్గడంతో ప్రధానంగా నిర్వహణ వ్యయాలు తగ్గి సంస్థ మెరుగైన లాభాలకు దోహదం చేశాయి.

79 శాతం తగ్గిన ఎంఎఫ్ పెట్టుబడులు

న్యూఢిల్లీ : ప్రస్తుత ఏడాది జనవరితో పోల్చితే గడిచిన ఫిబ్రవరిలో మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడుల్లో ఏకంగా 79 శాతం పతనం చోటు చేసుకుంది. ఈక్విటీ ఎంఎఫ్‌లు 26 శాతం తగ్గి రూ.29,303 కోట్లకు పరిమితమయ్యాయి. జనవరిలో ఈ మొత్తం రూ.39,687 కోట్లుగా నమోదయ్యిందని అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా (ఎఎంఎఫ్ఐ) వెల్లడించింది. డెట్ మ్యూచువల్ ఫండ్స్‌లో జనవరిలో అత్యధికంగా రూ.1.28 లక్షల కోట్ల పెట్టుబడులు నమోదు కాగా.. ఫిబ్రవరిలో రూ.6,525 కోట్ల మేర పెట్టుబడులు తరలిపోయాయి. స్మాల్‌క్యాప్ ఫండ్స్‌లో పెట్టుబడులు 35 శాతం తగ్గాయి. జనవరిలో రూ.5,720 కోట్లుగా ఉన్న ఈ మొత్తం ఫిబ్రవరిలో రూ.3,722 కోట్లకు చేరింది. మిడ్‌క్యాప్ ఫండ్స్‌లోనూ 34 శాతం క్షీణతతో రూ.3,406 కోట్లకు తగ్గాయి. ఇంతక్రితం నెలలో రూ.5,147 కోట్ల పెట్టుబడులు చోటు చేసుకున్నాయి. మ్యూచుఫల్ ఫండ్స్ ఇండస్ట్రీ పరిధిలో ఉన్న నికర ఆస్తుల నిర్వహణ 4 శాతం క్షీణించి రూ.64.26 లక్షల కోట్లకు చేరింది. గడిచిన ఫిబ్రవరి సిప్‌ల్లోనూ పెట్టుబడులు 2 శాతం తగ్గి రూ.26,400 కోట్లుగా చోటు చేసుకున్నాయి.



స్పేస్‌ఎక్స్‌తో రిలయన్స్ జియో ఒప్పందం

న్యూఢిల్లీ : రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన రిలయన్స్ జియో ఎలన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. భారతీ ఎయిర్‌టెల్ బాటలోనే జియో కూడా భారత్‌లో శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను అందించడానికి వీలుగా స్టార్‌లింక్‌లో భాగస్వామ్యమయ్యింది. ఈ ఒప్పందంతో దేశంలో హై స్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ సేవల్ని అందివ్వనున్నట్లు రిలయన్స్ జియో సీఈఓ మాథ్యూ ఒమన్ ఓ ప్రకటనలో తెలిపారు. జియో సంస్థ తన రిటేల్ ఔట్‌లెట్ల ద్వారా స్టార్‌లింక్ పరికరాలను అందించనుందన్నారు.



సామ్‌సంగ్ నుంచి గెలాక్సీ బుక్ 5సిరీస్ పీసీలు

న్యూఢిల్లీ : ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ కొత్తగా ఏఐ ఆధారిత గెలాక్సీ బుక్5 సిరీస్ పర్సనల్ కంప్యూటర్లను విడుదల చేసింది. గెలాక్సీ బుక్5 ప్రో, బుక్ ప్రో 360, బుక్5 360 మోడళ్లను ఆవిష్కరించింది. గెలాక్సీ ఎఐ సహా మైక్రోసాఫ్ట్ కాపీలోడ్ ప్లస్ పీసీ అనుభవం, ఇంటెల్ కోర్ అల్ట్రా సిరీస్ 2 ప్రాసెసర్‌తో వీటిని అభివృద్ధి చేసింది. వీటి ప్రారంభ ధరలను రూ.1,14,990గా నిర్ణయించింది.

ఫుడ్ డెలివరీ విభాగంలోకి ర్యాపిడో..!

హైదరాబాద్ : ప్రముఖ క్యాబ్ బుకింగ్ సేవల సంస్థ ర్యాపిడో ఫుడ్ డెలివరీ విభాగంలోకి రావడానికి కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం ఈ రంగంలో పాతుకుపోయిన స్విగ్గీ, జొమాటోలకు పోటీని ఇవ్వాలని భావిస్తోంది. ఇందుకోసం పలు రెస్టారెంట్ సంస్థలతో ర్యాపిడో చర్చలు జరుపుతుందని సమాచారం. ప్రస్తుతం ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లలో అమలుచేస్తున్న కమిషన్ విధానాన్ని సవాలు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తోందని తెలుస్తోంది.

మిత్సుబిషి కోసం ఆజాద్ ఇంజనీరింగ్ యూనిట్



హైదరాబాద్ : మిత్సుబిషి హెవీ ఇండస్ట్రీస్ కోసం ప్రత్యేకంగా లీన్ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీని ప్రారంభించినట్టు ఆజాద్ ఇంజనీరింగ్ తెలిపింది. హైదరాబాద్‌లోని తునికొల్లారంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక న్యూ లీన్ తయారీ కేంద్రం ప్రారంభోత్సవంలో ఎంహెచ్ఐ ఎనర్జీ సిస్టమ్ జీటీసీసీ బిజినెస్ డివిజన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మసాహితో కటావోకా, తెలంగాణ పరిశ్రమలు, ఐటి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, ఆజాద్ ఇంజనీరింగ్ చైర్మన్, సిఇఒ రాకేష్ చోప్దార్ తదితరులు పాల్గొన్నారు. ఎంహెచ్ఐతో ఆజాద్ ఇంజనీరింగ్ దశాబ్దకాల భాగస్వామ్యంలో ఈ లీన్ మాన్యుఫాక్చరింగ్ ఒక ప్రధాన మైలురాయిని సూచిస్తుందని రాకేష్ చోప్దార్ పేర్కొన్నారు. 2024 నవంబర్ 3న ఆజాద్ జపాన్‌లోని మిత్సుబిషి హెవీ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌తో దీర్ఘకాలిక కాంట్రాక్ట్, ప్రైస్ అగ్రిమెంట్ (ఎల్టిసిపిఎ)పై సంతకం చేసిన తర్వాత ఈ పరిణామం జరిగింది.

ఆ రైలులో మాంసాహారం నిషిద్ధం!

సాత్విక భోజనంతో సరిపెట్టుకోవాల్సిందే

న్యూఢిల్లీ : రైలు ప్రయాణాన్ని ఇష్టపడనివారు ఉండరేమో. ఓ వైపు కనుమరుగైపోతున్న పచ్చని ప్రకృతి దృశ్యాలను చూసి పరవశిస్తూ, మరోవైపు ఇష్టమైన ఆహారాన్ని భుజిస్తూ ప్రయాణాన్ని ఆస్వాదించడం ఎవరికైనా ఆనందమే కదా. రైలు ప్రయాణం అనేది ఓ అనిర్వచనీయమైన గొప్ప అనుభవమే. మధ్యలో వచ్చే టీ, కాఫీలు తాగుతూ, సమోసాలు వంటి చిరుతిండ్లు తింటూ 'ఆహా ఏమి రుచి... తినరా మైమరచి' అని పాడుకోవచ్చు. ఐఆర్‌సీటీసీ పాంట్రీ సర్వీస్ మనం కోరుకున్న ఆహార పదార్థాలను వేడివేడిగా నిమిషాల వ్యవధిలో అందిస్తుంది. అటు శాఖాహారులు, ఇటు మాంసాహారులు కూడా థాలీని తింటూ ఎంజాయ్ చేయవచ్చు. అయితే ఏ రైలులో అయినా కేవలం శాఖాహారమే అందిస్తారని అంటే పచ్చి వెలక్కాయ గొంతుకు అడ్డం పడినట్లు అనిపించక మానదు. ఇది నిజం... నిజంగా నిజం.

ఢిల్లీ నుండి జమ్మూకాశ్మీర్‌లోని కత్రాకు ప్రయాణించే వందేభారత్ రైలులో కేవలం శాఖాహార భోజనాన్ని మాత్రమే అందిస్తారట. దీర్ఘకాల ప్రయాణంలో ప్రయాణికులు కేవలం శాఖాహార వంటకాలతో సంతృప్తి చెందాల్సిందేనట. మాంసం కానీ, గుడ్లు కానీ ఇవ్వరట. చివరికి ఆహారాన్ని వండే కిచెన్‌లో కూడా కేవలం శాఖాహార పదార్థాలే ఉంటాయి. అక్కడ ఉండే వెయిటర్లు సైతం మాంసాహారాన్ని ముట్టుకోరు. ఐఆర్‌సీటీసీ, స్వచ్ఛంద సంస్థ సాత్విక్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మధ్య కుదిరిన ఒప్పందంలో భాగంగా ఈ రైలుకు సాత్విక్ సర్టిఫికెట్ లభిస్తుంది. దేశంలోని మరో 18 రైళ్లలో కూడా ఇదే విధంగా కేవలం శాఖాహార భోజనాన్ని మాత్రమే అందించే ఏర్పాట్లు చేయబోతున్నారని తెలుస్తోంది.



విదేశీ పెట్టుబడులు ఆర్థికరంగాన్ని బలోపేతం చేయలేవు

ప్రజావసరాలు పట్టని కేంద్ర బడ్జెట్ : 'పట్నం' సదస్సులో ఏఐఐఈఏ మాజీ ప్రధాన కార్యదర్శి కే వేణుగోపాల్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

విదేశీ పెట్టుబడులు దేశ ఆర్థికరంగాన్ని ఏమాత్రం బలోపేతం చేయలేవని ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఏఐఐఈఏ) మాజీ ప్రధాన కార్యదర్శి కే వేణుగోపాల్ స్పష్టం చేశారు. దేశంలోకి వందశాతం విదేశీ పెట్టుబడుల్ని ఆహ్వానిస్తూ కేంద్ర బడ్జెట్‌లో పేర్కొనడాన్ని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. 'పట్నం' రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బుధవారంనాడిక్కడి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'కేంద్ర బడ్జెట్ 2025-ప్రజల ప్రత్యామ్నాయం' అంశంపై జరిగిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ అంతరంగమే తప్పుగా ఉందనీ, ప్రజావసరాలకు ప్రాధాన్యత ఇవ్వలేదని తెలిపారు. ఉపాధి, ధరల స్థిరీకరణ, విద్య, వైద్యరంగాలకు ప్రాధాన్యత ఇచ్చి, కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. దేశ భవిష్యత్‌ను ఈ రంగాలే నిర్ణయిస్తాయని వివరించారు. ప్రజల పొదుపు వల్లే దేశ ఆర్థికరంగం స్థిరమైన వృద్ధిని సాధిస్తుందని విశ్లేషించారు. 2024-25 రైల్వే బడ్జెట్ రూ.2.65 లక్షల కోట్లు ఉండగా, 2025-26 బడ్జెట్‌లో రూ.2.55 లక్షల కోట్లు మాత్రమే కేటాయించారని తెలిపారు. రూ.50.65 లక్షల కోట్ల దేశ బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం 2.25 శాతం, వైద్యరంగానికి రెండు శాతమే కేటాయింపులు చేశారని ఉదహరించారు. భవిష్యత్ తరాలను నిర్దేశించే ఈ రెండు రంగాలకు స్వల్పంగా నిధులు కేటాయించడం ద్వారా ప్రజా సదుపాయాల అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని చెప్పేసినట్టు అయ్యిందన్నారు. ప్రజల పొదుపు శక్తి పూర్తిగా సన్నగిల్లిందనీ, దీనికి కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలే కారణమని విమర్శించారు. ఎకనామిక్ సర్వేలో దేశ ప్రజల కష్టాలన్నీ ప్రస్తావించారనీ, ప్రజా సదుపాయాలు అభివృద్ధి చేసేలా బడ్జెట్ కేటాయింపులు మాత్రం చేయలేదన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ఉద్యోగులకు రూ.12 లక్షల వరకు ఆదాయపన్ను మినహాయింపు అంశాన్నే దేశవ్యాప్తంగా మీడియా ప్రధానాంశంగా ప్రస్తావించిందని చెప్పారు. వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులు కేవలం 8.6 కోట్ల మంది మాత్రమే ఉన్నారనీ, అంతకుమించి పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమం, ఆర్థిక స్వావలంబన అంశాలపై కేంద్ర ప్రభుత్వ విధాన నిర్ణయాలు ఎలా ఉన్నాయనే విషయాలపై దృష్టి పెట్టిఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. జీఎస్టీ పేరుతో ఏ రంగాన్ని వదలకుండా కేంద్రం పన్నులు విధిస్తున్నదనీ, ఫలితంగా ప్రజల ఆర్థిక పరిస్థితులు తారుమారవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి పన్ను చెల్లింపుదారులు, పన్ను చెల్లించని వారు అనే విభజన ఏమీ లేదని విశ్లేషించారు. మొత్తంగా కేంద్ర బడ్జెట్ ప్రజావసరాలకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదని స్పష్టం చేశారు. సమావేశానికి పట్నం కార్యదర్శి కే ఉమామహేశ్వరరావు అధ్యక్షత వహించారు. తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సీహెచ్ భానుకిరణ్, ఏఐఆర్ఆర్ఎఫ్ జోనల్ జాయింట్ సెక్రటరీ కే శివకుమార్, ఎస్‌సీజెడ్ఐఈఎఫ్ ప్రధాన కార్యదర్శి టీవీఎస్ రవీంద్రనాథ్ తదితరులు మాట్లాడారు.

పరిశీలించాకే ఆమోదం

- తెలంగాణలో మూడు సెమీకండక్టర్ యూనిట్స్
- ఏర్పాటు ప్రతిపాదనలపై కేంద్రం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణలో ఫ్యాబ్ ఫెసిలిటీ, అవుట్ సోర్స్‌డ్ సెమీకండక్టర్ అసెంబ్లీ అండ్ టెస్ట్ ఫెసిలిటీ ఏర్పాటుకు సంబంధించిన మూడు ప్రతిపాదనలు వివిధ దశల్లో పరిశీలనలో ఉన్నాయని కేంద్రం వెల్లడించింది. ఈ సెమీకండక్టర్ యూనిట్స్ ఏర్పాటు ప్రతిపాదనలకు వివిధ దశల్లో పరిశీలించాకే ఆమోదం తెలుపుతామని స్పష్టం చేసింది. లోక్‌సభలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ లేవనెత్తిన ప్రశ్నకు కేంద్ర ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్ రాతపూర్వక సమాధానమిచ్చారు. సెమికాన్ ఇండియా ప్రోగ్రాం కింద దేశంలో ఇప్పటివరకు ఐదు సెమీకండక్టర్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపినట్టు వెల్లడించారు. లక్ష యాభై రెండు వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు సంబంధించిన ఈ ఐదు ప్రాజెక్టుల్లో నాలుగు గుజరాత్‌లో, ఒకటి అసోంలో ఏర్పాటు అవుతున్నాయని వివరించారు. అయితే సెమీకండక్టర్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్స్ ఏర్పాటు చేసేలా ఇండియా సెమీకండక్టర్ మిషన్‌కు మద్దతునిస్తుందని సమాధానంలో వెల్లడించారు. ఏ రాష్ట్రంలో కూడా సెమీకండక్టర్ మిషన్‌ని ఏర్పాటు చేయడానికి అవకాశం లేదనీ, రాష్ట్రాలు సొంతగా సెమీకండక్టర్ మిషన్ ఏర్పాటు చేసుకోవచ్చని క్లారిటీ ఇచ్చారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో డిజైన్ లింక్డ్ ఇన్సెంటివ్ (డీఎల్ఐ) స్కీం కింద ఆర్థిక మద్దతు కోసం 3 ప్రతిపాదనలు, ఈడీఏ టూల్ యాక్సెస్ మద్దతు కోసం 9 ప్రతిపాదనలు ఆమోదించబడినట్టు వెల్లడించింది. దీనికి అదనంగా తెలంగాణ రాష్ట్రంలో చిప్-టూ-స్టార్టప్ (సీ2ఎస్) కార్యక్రమం కింద 7 సంస్థలు / విశ్వవిద్యాలయాలు ఆమోదించబడ్డట్టు స్పష్టం చేసింది

తెలంగాణలో ఐటీఐఆర్ పునరుద్ధరణకు నో ఛాన్స్

ఇందుకు బదులు కొత్త స్కీంలు తెచ్చాం : కేంద్రం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణలోని హైదరాబాద్‌కు కేటాయించిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్(ఐటీఐఆర్)ను నిలిపివేసినట్టు కేంద్రం వెల్లడించింది. ఈ ప్రాజెక్ట్ కింద చేపట్టిన అన్ని కార్యకలాపాలనూ మూసివేసినట్టు స్పష్టం చేసింది. ఇందుకు బదులు కొత్త స్కీంలు తెచ్చామనీ, అందువల్ల ఐటీఐఆర్ ప్రాజెక్ట్ పునరుద్ధరణకు అవకాశం లేదని క్లారిటీ ఇచ్చింది. ఈ మేరకు లోక్‌సభలో ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి ప్రశ్నకు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సహాయ మంత్రి జితిన్ ప్రసాద్ రాతపూర్వక సమాధానమిచ్చారు. 2008 మే 28లో ఆనాడు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ సర్కార్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇన్వెస్ట్మెంట్ రీజియన్ విధానం తీసుకువచ్చిందని తెలిపారు. ఈ విధానం కింద హైదరాబాద్‌లో ఐటీఐఆర్ నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్) నుంచి ప్రతిపాదన రాగా 2013లో ఆమోదం తెలిపినట్టు వెల్లడించారు. అయితే 2017లో చేపట్టిన సమీక్ష సమావేశం తర్వాత 2008 నాటి ఐటీఐఆర్ పాలసీని నిలిపివేసినట్టు తెలిపారు. అలాగే 2008 పాలసీ కింద తీసుకున్నటువంటి కార్యకలాపాలన్నిటినీ ఆపివేసినట్టు వివరించారు. అయితే... కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ స్కీం, మోడీఫైడ్ ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ ట్రస్ట్ స్కీముని తీసుకొచ్చిందని వెల్లడించారు. ఈ రెండు స్కీమ్స్ కింద తెలంగాణలో 3 ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్, ఒక సీఎఫ్‌సీ ప్రాజెక్టుకు ఆమోదం తెలిపామన్నారు. 1,293 ఎకరాల్లో నిర్మితమయ్యే ఈ ప్రాజెక్టుకు రూ.1,778 కోట్ల వ్యయంలో కేంద్ర ప్రభుత్వం రూ. 724 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని వివరించారు.


గవర్నర్ ప్రసంగం.. కౌశిక్ అరుపులు

జతకలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం ఆసాంతం బీఆర్ఎస్ సభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి అరుస్తూ, సీఎం చైర్, కాంగ్రెస్ సభ్యుల వైపు చూస్తూ చేతులతో సైగలు చేయడం కనిపించింది. ఆయనతోపాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు 'షేమ్.. షేమ్.. సిగ్గు.. సిగ్గు.. ఫేక్.. ఫేక్.. ఫాల్స్.. ఫాల్స్..' అంటూ అరవడం కనిపించింది. అయితే, వారిని పట్టించుకోకుండా తన స్వరాన్ని పెంచి గవర్నర్ ప్రసంగించారు. ప్రారంభంలో కేటీఆర్, జగదీశ్‌రెడ్డి బీఆర్ఎస్ సభ్యుల చైర్ల దగ్గరకు వెళ్లి ఏదో చెప్పి వచ్చారు. అప్పటి నుంచి కంటిన్యూగా ఆ పార్టీ సభ్యుల్లో ఎవరో ఒకరు రన్నింగ్ కామెంట్ చేస్తూనే కనిపించారు. రాష్ట్రంలో 25.35 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల లోపు రుణమాఫీ చేశామని గవర్నర్ చదువుతుండగా... ఫాల్స్.. ఫాల్స్ అని కౌశిక్‌రెడ్డి నినదించారు. 'ఆడియో, విజువల్ మీడియా సమకూర్చి 566 రైతు వేదికలను ఏర్పాటు చేశాం' అని చెబుతుంటే.. 'మీరు చేయలేదు..కేసీఆర్ చేశారు' అంటూ కౌశిక్‌రెడ్డి అరిచారు. సన్నరకం వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ చొప్పున మొత్తం 1,206 కోట్లు ఇచ్చామని గవర్నర్ చెప్పే సమయంలో... 'బోనస్..బోగస్' అని బీఆర్ఎస్ సభ్యులు నినదించారు. రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకంపై గవర్నర్ మాట్లాడే సమయంలో 'నిరుద్యోగ భృతి ఏమాయే?' అంటూ కౌశిక్‌రెడ్డి అరిచారు. రాష్ట్రంలో గతేడాది 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చామని గవర్నర్ చదువుతున్న సమయంలో... 'అంతా ఫేక్..కేసీఆర్ ఇచ్చిండు..మీ ఖాతాలో వేసుకున్నారు..' అని మరోమారు చేతులతో సైగలు చేస్తూ అరిచారు. కేసీఆర్ దృష్టిలో పడాలనుకున్నారో ఏమోగానీ.. గవర్నర్ ప్రసంగం ఆసాంతం కౌశిక్‌రెడ్డి అరుస్తూ..చేతులతో సైగలు చేస్తూ...నినాదాలు చేస్తూ కనిపించారు. ఒకటెండ్రు సార్లు హరీశ్‌రావు, గంగుల కమలాకర్ వారించినా కౌశిక్‌రెడ్డి మాత్రం వెనక్కి తగ్గలేదు.





బీఆర్ఎస్ నేతలు గవర్నర్‌ప్రసంగాన్ని అడ్డుకునేకుట్ర

ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేక గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకునేందుకు కుట్రలు పన్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. బుధవారం శాసన సభ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఇష్టానుసారంగా అసెంబ్లీలో ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజం అసహ్యించుకునే విధంగా వారి చర్యలున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగాన్ని అగౌరవ పర్చడం ఆక్షేపణీయమన్నారు. ప్రతిపక్ష నేత రోజూ అసెంబ్లీకి రావాలని సూచించారు. లిక్కర్ రాణి, కమీషన్ల కాకతీయ, కమీషన్ల కాళేశ్వరమని తాము కూడా అనగలమని ఎద్దేవా చేశారు. ఓట్లు వేయకపోతే ఆత్మహత్య చేసుకుంటామనీ, మైనర్లతో ఎన్నికల ప్రచారం చేయించింది బీఆర్ఎస్ నేతలేనని వ్యాఖ్యానించారు.

రుణమాఫీపై అసత్యాలు

బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



రైతు రుణ మాఫీ చేయకున్నా..చేసినట్టు గవర్నర్ ద్వారా అబద్ధాలు చెప్పించారని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆరోపించారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ గవర్నర్ ప్రసంగంపై విమర్శలు గుప్పించారు. మహిళా సోదరీమణులను కోటీశ్వరులను చేశామని అబద్ధాలు చెప్పించారని ఎద్దేవా చేశారు. 317 జీవోతో ఉద్యోగులు బాధపడుతున్నారనీ, దానిపై స్పష్టత లేదని చెప్పారు. భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతులు కన్నీరు కారుస్తున్నారన్నారనీ, ఆ విషయాన్ని ప్రస్తావించకపోవటం విడ్డూరంగా ఉందన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో ప్రభుత్వాన్ని ఈ అంశాలన్నింటిపై ప్రశ్నిస్తామని చెప్పారు.

గవర్నర్ ప్రసంగం మీద గౌరవం లేదు

కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



గవర్నర్ ప్రసంగం పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఏ మాత్రం గౌరవం లేదని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ విమర్శించారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడారు. కేసీఆర్ దగ్గర మార్కులు కొట్టేయడానికే ఆ పార్టీ ఎమ్మెల్యేలను గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. గత పదేండ్లలో కల్వకుంట్ల కుటుంబం మాత్రమే లబ్ధి పొందిందని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో పదో తరగతి పేపర్ నుంచి గ్రూప్ వన్ వరకు పెపర్ లీకేజీలు జరిగిన విషయాన్ని మర్చిపోయారా? అని ప్రశ్నించారు.ఆ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే, కేసీఆర్ 80 వేల పుస్తకాలు చదివింది నిజమే అయితే..సభకొచ్చి ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. రాబందుల మాదిరిగా ఆ పార్టీ నేతలు రాష్ట్రాన్ని దోచుకున్నారని విమర్శించారు.

ముగిసిన రైలు హైజాక్ ఆపరేషన్

ఉగ్రవాదుల్ని మట్టుబెట్టాం: పాక్ ఆర్మీ

ఇస్లామాబాద్: పాకిస్తాన్‌లో రైలు హైజాక్ అయిన ఘటనలో మొత్తం 21 మంది ప్రయాణికులతో పాటు నలుగురు పారామిలిటరీ సైనికులు మృతి చెందారని పాక్ ఆర్మీ జనరల్ పేర్కొన్నారు. పాక్ భద్రతా బలగాల కాల్పుల్లో మొత్తం 33 మంది మిలిటెంట్లు మృతి చెందారని ఆర్మీ అధికార ప్రతినిధి, లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ తెలిపారు. రైలులో ఉన్న అందరు మిలిటెంట్లను భద్రతా బలగాలు హతమార్చాయని, ఆపరేషన్ విజయవంతంగా ముగిసిందని ఆయన పేర్కొన్నారు. మిగిలిన ప్రయాణికులను కాపాడామని వెల్లడించారు.

బలోచిస్తాన్ ప్రావిన్సులోని పర్వతప్రాంతమైన క్వెట్టా నుంచి ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సులోని పెషావర్‌కు జాఫర్ ఎక్స్‌ప్రెస్ వెళ్తున్న బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) మిలిటెంట్లు రైలును హైజాక్ చేసిన విషయం తెలిసిందే. ఘటన జరిగిన సమయంలో 9 కోచ్‌లలో మొత్తం 440 మంది ప్యాసింజర్లు ఉన్నారు. ఈ ఘటనకు తామే బాధ్యులమని బీఎల్ఏ మిలిటెంట్లు ప్రకటించారు. దీంతో రంగంలోకి దిగిన బలగాలు విజయవంతంగా రైలును తమ నియంత్రణలోకి తీసుకున్నారు.



రైలు హైజాక్ ఘటనకు సంబంధించి లెఫ్టినెంట్ జనరల్ షరీఫ్ ఓ టీవీ ఛానల్‌తో మాట్లాడారు. "మార్చి 11న మధ్యాహ్నం 1 గంట సమయంలో బలోచ్ మిలిటెంట్లు రైల్వే ట్రాక్ పేల్చేసి రైలును తమ నియంత్రణలోకి తీసుకున్నారు. ఆ ప్రాంతమంతా కష్టతరమైన భూభాగం. మిలిటెంట్లు ప్రయాణికులను రక్షణ కవచాలుగా ఉపయోగించుకున్నారు. వెంటనే ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, ఫ్రాంటియర్ కార్ప్స్, స్పెషల్ సర్వీస్ గ్రూప్ కమాండోస్‌తో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాం. ఈ ఆపరేషన్ సమయంలో మిలిటెంట్లు అఫ్గాన్‌లోని తమ సహాయకులు, సూత్రధారులతో శాటిలైట్ ఫోన్ల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం చేరవేశారు. ప్రయాణికులను రక్షణ కవచాలుగా ఉంచుకోవడంతో ఈ ఆపరేషన్ ముగించడానికి సమయం పట్టింది. మంగళవారం సాయంత్రానికి 100 మంది ప్యాసింజర్లను సురక్షితంగా కాపాడాం. ఇక బుధవారం మిగిలిన మొత్తం ప్రయాణికులను కాపాడాం. ఈ ఆపరేషన్ అత్యంత కచ్చితత్వంతోపాటు, జాగ్రత్తగా చేయాల్సి వచ్చింది.

ఆత్మాహుతి బాంబర్లను మొదట స్నిపర్స్ చంపేశారు. అనంతరం ఒక్కో కంపార్ట్‌మెంట్‌లోని టెర్రరిస్టులను హతమారుస్తూ వచ్చాం. తమ ఆపరేషన్ సమయంలో ప్రయాణికులకు ఎవరికి ఏం జరగలేదు. ప్రస్తుతం ఘటన ప్రాంతంలో మిలిటెంట్లు ఎవరూ బతికిలేరు. అయితే బాంబు నిర్వీర్య దళం రైలును చెక్ చేస్తోంది. తమ ఆపరేషన్ కొనసాగుతున్న సమయంలో పారిపోయిన ప్రయాణికులను ఒక్కదగ్గరికి చేర్చేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. మిలిటెంట్లు, వారికి సహాయం చేసేవారు ఎక్కడున్నా వదిలేదు లేదు. పాకిస్థానీయులను లక్ష్యంగా చేసుకునే ఏ విదేశీ శక్తుల ఆటలు సాగనివ్వం" అని పేర్కొన్నారు. రైలు హైజాక్ ఘటన తమ భద్రత పరిస్థితినే పూర్తిగా మార్చివేసిందని షరీఫ్ తెలిపారు.

'భగీరథ' ప్రయత్నం..!

- పంటను కాపాడుకునేందుకు ట్యాంకర్లతో నీరు పడుతున్న రైతు



నవతెలంగాణ-లింగాలగణపురం

పొట్ట దశ ఈనే దశలో చేతికం దొచ్చే పంట నీరు లేక ఎండి పోతుంటే రైతు కన్నీటి పర్యంతమై పంటను కాపాడుకునేందుకు భగీరథ ప్రయత్నాలు చేస్తున్నారు. ట్యాంకర్ సాయంతో వరి పంట పొలానికి నీళ్లు పోస్తూ కాపాడేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. జనగామ జిల్లా లింగాలగణపురం మండలంలోని బండ్లగూడెం గ్రామానికి చెందిన రైతు చల్ల వెంకట్‌రెడ్డి తన వ్యవసాయ బోరుబావి కింద వేసిన వరి పంట పైరు ఈనుతున్న క్రమంలో నీరు లేక పూర్తిగా ఎండిపోయే దశకు చేరుకుంది. దాంతో వరి పంటను కాపాడేందుకు ఒక్కొక్క ట్యాంకర్‌కు రూ.500 వెచ్చించి నీటిని తీసుకొచ్చి పొలానికి పోస్తున్నారు. మండల కేంద్రానికి చెందిన కౌలు రైతు దేవయ్య బోర్ బావి పూర్తిగా ఎత్తిపోవడంతో వేసిన వరి పంట ఎండిపోతుంది. దాంతో పొలంలో పశువులను మేపుతున్నాడు. భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోయి బోర్లు, బావులు చుక్క నీరు లేకుండా ఎండిపోవడంతో రైతులు సాగుచేసిన పంటలు చేతికి వస్తాయా లేదా అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కాలువల ద్వారా చెరువులు నింపి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

మహిళా జర్నలిస్ట్ అరెస్టుకు కేటీఆర్ ఖండన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీనియర్ మహిళా జర్నలిస్టు రేవతి అరెస్టును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఉదయం 5 గంటలకు రేవతి ఇంటిపై దాడి చేసి ఆమెతోపాటు కుటుంబ సభ్యులను నిర్బంధించి ప్రభుత్వం వేధింపులకు గురి చేసిందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి తన కుటుంబంతో పాటు, తనపై ఒత్తిడి చేస్తూ బెదిరింపులకు దిగుతున్నారని రేవతి స్వయంగా ఆరోపించిన నేపథ్యంలో ఆమెకు ఎలాంటి ప్రమాదం జరగకుండా చూడాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రేవతితో పాటు యువ జర్నలిస్టు తన్వి యాదవ్ అరెస్టు చేయడం దారుణమని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం అని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి తెలంగాణను నియంతల రాజ్యంగా రేవంత్ రెడ్డి మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెల్లవారకముందే చట్ట వ్యతిరేకంగా మహిళా జర్నలిస్ట్ రేవతిని అరెస్టు చేసిన తీరు, ఇందిరాగాంధీ ఎమర్జెన్సీలో మీడియాపై విధించిన ఆంక్షలను, ఎమర్జెన్సీ నాటి దుర్మార్గపు రోజులను గుర్తుకు తెస్తున్నాయని తెలిపారు. రాహుల్ గాంధీ చెబుతున్న రాజ్యాంగబద్ధమైన పాలన ఇదేనా? అని ప్రశ్నించారు. ప్రజా పాలనలో మీడియా స్వేచ్ఛ అనేదే లేకుండా పోయిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు మీడియా, సోషల్ మీడియా గొంతుకలపై చేస్తున్న ఈ దాడులను, అక్రమ కేసులను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు.

రైతులపై బీఆర్ఎస్ మొసలి కన్నీరు

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పదేండ్లలో రైతులకు రుణ మాఫీ చేయని వారు ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య విమర్శించారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్‌కు చెందిన ఒక ఎమ్మెల్యే గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారన్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కుల గణన చేస్తే దానిపై మతి లేక మాట్లాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయడానికి బీఆర్ఎస్ నేతలు కంకణం కట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కమీషన్లు తీసుకుని ఇప్పుడు గొప్పలకు పోతున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేయని అభివృద్ధిని పది నెలల్లో రేవంత్ ప్రభుత్వం చేస్తే తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. ఏడాదిలో 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా? అని ప్రశ్నించారు. దాన్ని చూసి ఓర్వలేక పింక్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో కలపాలనటం తగదు

- బీజేపీ ఎంపీ డీకే అరుణ తన వైఖరిని మార్చుకోవాలి : టీజీఎస్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో కలపాలంటూ బీజేపీ ఎంపీ డీకే అరుణ పార్లమెంట్‌లో మాట్లాడటం తగదని తెలంగాణ గిరిజన సంఘం(టీజీఎస్) విమర్శించింది. ఈ మేరకు బుధవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం ధర్మానాయక్, ఆర్ శ్రీరాంనాయక్ ఒక ప్రకటన విడుదల చేశారు. బీజేపీ తన రాజకీయ అవసరాల కోసం గతంలో ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాబురావు ద్వారా గిరిజన తెగల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టిందని గుర్తు చేశారు. మళ్లీ ఇప్పుడు గిరిజన తెగలకు బీసీ కులాల్లోని వాల్మీకి బోయల మధ్య చిచ్చు పెట్టి రాజకీయంగా లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. గిరిజన తెగల జాబితాలో కలపాలంటే ఆర్థిక వెనుకబాటు ఒక్కటే ప్రామాణికం కాదనే విషయాన్ని డీకే అరుణకు తెలియదా? అని ప్రశ్నించారు. అందుకు రాజ్యాంగ బద్దంగా నియమించిన అనేక కమిషన్లు కొన్ని లక్షణాలను ప్రామాణికంగా తీసుకోవాలని చెప్పాయని గుర్తు చేశారు.

దుకాణాల సముదాయంలో షార్ట్‌సర్క్యూట్

- ఐదు దుకాణాలు దగ్ధం.. నిజామాబాద్ జిల్లాలో ఘటన



నవతెలంగాణ-ఆర్మూర్

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ 44వ జాతీయ రహ దారిపై బుధవారం ఉదయం దుకాణాల సముదాయంలో షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. భారత్ పెట్రోల్ పంపు పక్కన 5 దుకాణ సముదాలయాలకు అగ్ని ప్రమాదం సంభవించగా స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఈ సముదాయాల్లోని కిరణా షాప్, హొటల్, ఆటోమొబైల్ షాపులను నిర్వహిస్తూ పలువురు ఉపాధి పొందుతున్నారు. సుమారుగా ఐదు లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని బాధిత దుకాణ యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న వెంటనే మంటలను ఆర్పి వేసినట్టు అగ్నిమాపక అధికారి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని సంబంధిత దుకాణదారులు వేడుకుంటున్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

- బీఆర్ఎస్వీ నాయకులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని బీఆర్ఎస్వీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లో అసెంబ్లీ సమావేశాల మొదటి రోజు ముట్టడించేందుకు కొంత మంది నాయకులు చేసిన ప్రయత్నాన్ని పోలీసులు భగ్నం చేశారు. అసెంబ్లీ వద్దకు వచ్చిన నాయకులు, రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రిని కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉదయం 11 గంటల సమయంలో కొద్ది మంది నాయకులు అసెంబ్లీ వైపుకు వెళుతుండగా అడ్డుకున్న పోలీసులు వారిని అరెస్ట్ చేసి అక్కడ్నుంచి తరలించారు. మరికొద్ది సేపట్లోనే మరి కొంత మంది నాయకులు అటువైపు వెళ్లేందుకు రాగా వారిని కూడా పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేసి అక్కడ్నుంచి తీసుకెళ్లారు.

తప్పుల తడకగా ఎల్‌ఆర్ఎస్ సర్వే..

ఎడిట్ ఆప్షన్ లేదని చేతులెత్తేసిన అధికారులు

- దాదాపు నాలుగు రెట్లు అధిక చార్జీలు వసూలు
- గ్రేటర్ వరంగల్ బాధితుల ఆందోళన



నవతెలంగాణ-వరంగల్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనధికార లేఅవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ఎల్‌ఆర్ఎస్ తీసుకొచ్చింది. 25 శాతం తగ్గింపుతో ఈనెల 31 లోపు క్రమబద్ధీకరణ చేసుకోవడానికి ప్రభుత్వం గడువు విధించింది. గ్రేటర్ వరంగల్ పరిధిలో 2020లో అనధికార లేఅవుట్ ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకోవడానికి రూ.1000 చెల్లించి సుమారు లక్షమంది అర్జీదారులు మీసేవ ద్వారా దరఖాస్తులు చేసుకున్నారని అధికారిక వర్గాల సమాచారం. ఆరేండ్ల క్రితం అర్జీదారులు సుమారుగా రూ.10కోట్లు ఎల్‌ఆర్ఎస్ పేరుతో చెల్లించారు. ఇప్పటివరకు బల్దియా సిబ్బంది సుమారు 3వేల ప్లాట్లకు మాత్రమే ఎల్‌ఆర్ఎస్ సర్వే చేశారు. అయితే కొన్ని చోట్ల కొన్నప్పుడు ఉన్న మార్కెట్ విలువ ప్రకారం నమోదు చేయకుండా ప్రస్తుతం ఉన్న మార్కెట్ విలువ నమోదు చేశారని, దాంతో అదనంగా చార్జీలు పడటంతో ఆర్థికంగా నష్టపోతున్నామని బాధితులు వాపోతున్నారు. గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్‌లో ఎల్‌ఆర్ఎస్‌కు సంబంధించిన సమస్యలు పరిష్కరించేందుకు కౌంటర్లు ఏర్పాటుచేశారు. దానిపై సిబ్బందికి అవగాహన లేకపోవడంతో ఎల్‌ఆర్ఎస్ దరఖాస్తులు చేసుకున్న వారు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులను సంప్రదిస్తే కనీసం స్పందన ఉండటం లేదు. సర్వే చేసినప్పుడు ఏదైనా తప్పులు దొర్లితే సవరణ చేసుకోవడానికి ఆప్షన్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం సవరణ కోసం ఎడిట్ ఆప్షన్ లేకపోవడంతో ఎల్‌ఆర్ఎస్ చేసుకోవాలంటే అదనపు చార్జీలు చెల్లించాల్సి వస్తున్నదని పలువురు తెలిపారు. సంబంధిత ఉన్నతాధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని బాధితులు వేడుకుంటున్నారు.

ఎల్‌ఆర్ఎస్‌కు ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలి



వరంగల్ జిల్లా పైడి పల్లి శివారులో 263 గజాల స్థలం 2020న కొనుగోలు చేశారు. అప్పుడు స్థలం గజానికి మార్కెట్ విలువ రూ.800 ఉన్నది. ప్రస్తుతం రూ.3100 ఉన్నది. ఎల్‌ఆర్ఎస్ సర్వే కోసం వచ్చిన బిల్డింగ్ ఇన్స్‌పెక్షన్‌లో కొన్నప్పటి మార్కెట్ విలువ వేయకుండా ప్రస్తుతం ఉన్న మార్కెట్ విలువ వేయడంతో రూ.1,31,734 చార్జీలు చెల్లించాల్సి వస్తుంది. ఇలా అయితే ఆర్థిక భారం పడుతుంది. రూ.50,545 చెల్లించడానికి బదులుగా రూ. 81,188 అదనంగా చెల్లించాల్సిన అవసరం ఏర్పడుతున్నది. సర్వేలో ఏర్పడిన తప్పులను సరిదిద్దుకొనేందుకు ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలి.

హుస్సేన్, హనుమకొండ

సుమారు 4 రెట్లు ఎక్కువ చార్జీలు

అనధికార లేఅవుట్ ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం 25శాతం తగ్గించింది. గతంలో ఎల్‌ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న వాళ్లు అనధికార ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ఊరట కలగడంతో చాలామంది ఎల్‌ఆర్ఎస్ చేసుకునేందుకు ముందుకు వస్తున్నారు. గతంలో గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలో ఉన్న అనధికార ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకోవడానికి బల్దియా సిబ్బంది సర్వే చేయడంలో నిర్లక్ష్య ధోరణిలో ఉండి సర్వే తప్పులు తడకగా చేశారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్నప్పుడు మార్కెట్ విలువను వేయాలని ఆప్షన్‌లో ఉన్నప్పటికీ ప్రస్తుతం ఉన్న మార్కెట్ విలువను వేయడంతో ఎల్‌ఆర్ఎస్ చేసుకోవాలంటే సుమారు నాలుగు రెట్లు ఎక్కువగా చార్జీలు చెల్లించాల్సిన అవసరం ఏర్పడుతుందని, అంత స్తోమత లేని వారు ఎల్‌ఆర్ఎస్ చేసుకోవడానికి ఆసక్తి చూపట్లేదని పలువురు పేర్కొంటున్నారు.

గ్రేటర్ వరంగల్ పరిధి సొసైటీ కాలనీకి చెందిన గాదె రవీందర్ 2020లో 200 గజాల స్థలంను క్రమబద్ధీకరణ చేసుకోవడానికి ఎల్‌ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్నారు. రూ.24,196 చెల్లించడానికి బదులుగా సర్వేలో నమోదు చేసిన తప్పుల వల్ల రూ.1,63,500 చెల్లించాల్సి వచ్చింది. అలాగే రంగు ఉమాదేవి స్తంభంపెల్లి శివారులో 216 గజాలను క్రమబద్ధీకరణ చేసుకోవడానికి రూ.32,644 చెల్లించాలి. కానీ, తప్పుడు సర్వే చేయడం వల్ల రూ.1,87,435 చెల్లించాల్సి వచ్చింది. చిట్యాల ఎలియాస్ 200 గజాలను క్రమబద్ధీకరణ చేసుకోవడానికి 2020లో దరఖాస్తు చేసుకోగా అప్పుడున్న మార్కెట్ విలువ ప్రకారం రూ.10,344 చార్జీలు చెల్లించాలి. కానీ, ప్రస్తుత మార్కెట్ ప్రకారం రూ.41,378 చెల్లించాలని ఉంది. ఇలా ఎల్‌ఆర్ఎస్ సర్వే తప్పుల తడకగా ఉండటంతో గ్రేటర్ వరంగల్ పరిధిలో అనేకమంది అనధికార లేఅవుట్ ప్లాట్లను క్రమబద్ధీకరించుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు.

స్త్రీలను గౌరవించడం బడి నుంచే మొదలవ్వాలి

మహిళా, శిశుసంక్షేమ మంత్రి సీతక్క

- ఆటంకాలను ఛాలెంజ్‌గా తీసుకుని ముందుకెళ్లాలి :రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ.రాణి కుముదిని
- ఓయూలో జాతీయ సదస్సు



నవతెలంగాణ-ఓయూ

స్త్రీలను గౌరవించడం అనేది "అమ్మ ఒడి, చదువుకునే బడి" నుంచే ప్రారంభం కావాలని పంచాయత్ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ మంత్రి డా.దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం హైదరాబాద్ ఓయూ ఆర్ట్స్ కళాశాల వేదికగా నిర్వహించిన "ప్రమోటింగ్ విమెన్ రైట్స్, జెండర్ ఈక్వాలిటీ, ఫాస్టరింగ్ ఎంపవర్‌మెంట్" అంశంపై ఒక రోజు జాతీయ సదస్సులో మంత్రి పాల్గొన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. సి.కాశీం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం విద్యారంగంలోనే కాకుండా సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో క్రియాశీలకంగా పనిచేయాలని సూచించారు. నిరంతరం సమాజం కోసం పాటుపడాలనే లక్ష్యమే ఉన్నతులుగా తీర్చిదిద్దుతుందని, తాను అదే నమ్ముతానని చెప్పారు.

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ.రాణి కుముదిని మాట్లాడుతూ.. మగవారితో పోలిస్తే మహిళలకు విజయాన్ని సాధించడంలో అనేక ఆటంకాలు వస్తాయని తెలిపారు. అయితే, వాటిని ఛాలెంజ్‌గా తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. తాను ఒక మహిళగా అన్ని బాధ్యతలూ నెరవేరుస్తూనే, అనేక విజయాలు అందుకున్నానని తెలిపారు. మహిళలకు కుటుంబాల అండ లభిస్తే ఎంతటి లక్ష్యాన్నైనా సాధిస్తారన్నారు. ఓయూ వీసీ ప్రొఫెసర్ ఎం.కుమార్ మాట్లాడుతూ విద్యార్థులందరూ వినడం, రాయడం, మాట్లాడటం అనే నైపుణ్యాలను అలవర్చుకొని, విద్య, ఉపాధి రంగాల్లో కృషి చేయాలని సూచించారు. ఓయూ విద్యార్థుల కోసం సాధ్యమైనన్ని సదుపాయాలు కల్పించడం కోసం నిరంతరం కృషి చేస్తామని చెప్పారు. అనంతరం సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొ.శ్రీరాం వెంకటేశ్, ఓయూ ఆర్ట్స్ డీన్ ప్రొ. సయిదా తలత్ సుల్తానా, సామాజిక శాస్త్రాల డీన్ ప్రొ. సి.అరుణ జ్యోతి, ఐసీఎస్ఎస్ఆర్ ఓయూ డైరెక్టర్ ప్రొ.సుధాకర్‌రెడ్డి, సైబర్ ఫోరమ్ జాయింట్ సెక్రటరీ టి.తంగెళ్ల ప్రవీణ్ కుమార్, ప్రముఖ జానపద గాయని దాస లక్ష్మీ, యూజీసీ డీన్ ప్రొ. బి.లావణ్య, ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కన్వీనర్ ప్రొ. వి.శ్రీలత, ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా సమానత్వమే ఐద్వా లక్ష్యం

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రజాస్వామ్యం, సమానత్వం, స్త్రీవిముక్తి సాధన కోసం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) పని చేస్తున్నదని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి తెలిపారు. బుధవారం ఐద్వా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని వీరనారి ఐలమ్మ భవన్ ముందు సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సంఘం1981లో ఏర్పడిన నాటి నుంచి దేశవ్యాప్తంగా సాధారణ మహిళలను సమీకరించి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తోందని తెలిపారు. స్త్రీ, పురుషుల మధ్య అసమానతలు అన్ని రకాల అణిచివేతలను తొలగించడం కోసం ఉద్యమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. విద్య, వైద్యం, ఉపాధిలో ఇంకా స్త్రీలు వెనుకబడి ఉన్నారని తెలిపారు. వారి అభివృద్ధికి ప్రణాళిక బద్ధమైన విధానాలు రూపొందించాలని డిమాండ్ చేశారు.

బీజేపీ ప్రభుత్వం భేటీ బచావో, బేటి పడావో అని గొప్పలు చెపుతుందనీ, కానీ మహిళలపై అనేక రూపలో హింస, వివక్ష జరుగుతున్నా పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టరీత్యా హక్కులున్నా అవేవీ స్త్రీలకు అందుబాటులో లేవని తెలిపారు. అత్యాచారాలు, వరకట్న మరణాలు, కుటుంబంలో హింస, బలవంతపు పెండ్లిండ్లు, బాల్యవివాహాలు వంటి అనేక సమస్యలు స్త్రీలను వేధిస్తున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో మహిళలు తమ హక్కుల అమలు కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎమ్ వినోధ, వై. వరలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎమ్. స్వర్ణలత, ఎమ్.ఎ. షాజాన బేగం, ఆర్. లక్ష్మి, గాయింత్రి, డి, మాదవి, జె. మంజుల, సిత్రామని తదితరులు పాల్గొన్నారు.



పసుపు రైతుల అభివృద్ధే లక్ష్యం

- రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాస్తే పసుపునకు మద్దతు ధర : పసుపు బోర్డు చైర్మెన్ పల్లె గంగారెడ్డి

నవతెలంగాణ-ఆలూర్(ఆర్మూర్)

పసుపు రైతుల అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని పసుపు బోర్డు చైర్మెన్ పల్లె గంగారెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా ఆలూర్ మండల కేంద్రంలో బుధవారం పసుపు రైతుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పసుపు సాగు విస్తరణ, మార్కెట్ సదుపాయాలు, ధర స్థిరీకరణపై ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. మార్కెట్‌లో రైతులకు మద్దతు ధర లేని పంటలపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాస్తే మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం కింద కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకునే అవకాశం ఉందని తెలిపారు. అనంతరం నిపుణులు పసుపు ఉత్పత్తి మెరుగు పరిచేందుకు ఆధునిక పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. నాణ్యతా ప్రమాణాలు, అంతర్జాతీయ మార్కెట్ అవకాశాలపై వివరించారు. రైతులు తమ అనుభవాలు పంచుకుని, పసుపు ధర స్థిరత్వం, ప్రభుత్వ మద్దతు ధర, ఎగుమతి సౌకర్యాలపై తమ సమస్యలు తెలియజేశారు. జాతీయ పసుపు బోర్డు రైతుల కండగా ఉంటుందని, వారి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్పైసెస్ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ సుందరీషణ్, ఫీల్డ్ ఆఫీసర్ రాజ్ మాణిక్యం, మాజీ సర్పంచ్ కళ్లెం మోహన్ రెడ్డి, రైతు సంఘాల ప్రతినిధులు, శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచుల అరెస్టులను ఖండిస్తున్నాం

- తెలంగాణ సర్పంచుల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్యగౌడ్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పెండింగ్ బిల్లులను చెల్లించాలని అడుగుతుంటే..అసెంబ్లీ సమావేశాలున్నాయనే పేరుతో అర్ధరాత్రి పూట మాజీ సర్పంచులను అరెస్టు చేయడమేంటి? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ సర్పంచుల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్యగౌడ్ ప్రశ్నించారు. అరెస్టులను తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం.. ప్రజా పాలన అంటూనే ఈ నిర్బంధాలు, అణచివేతలు ఏంటని నిలదీశారు. ప్రశ్నించే గొంతులను నొక్కేయడాన్ని తప్పుబట్టారు. అధికారంలోకి వచ్చి 14 నెలలవుతున్నా మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడం దుర్మార్గమన్నారు. స్థానిక ప్రజాప్రతి నిధులమైన తమను గౌరవించకపోగా..అవమానించేవిధంగా అరెస్టు చేయడం సరిగాదని వాపోయారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలనీ, స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, గుంటి మధుసూదన్ రెడ్డి, బీరప్ప, రవి, పద్మారెడ్డి, కేశ బోయిన మల్లయ్య, నెమలి సుభాష్ గౌడ్, మెడబోయిన గణేష్, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ వేతనాలివ్వాలి

హైదరాబాద్ రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) అధ్యక్షులు ఎం.వెంకటేష్ డిమాండ్

సంచాలన్ భవన్ వద్ద ధర్నా

- వారంలో వేతనాలు చెల్లిస్తాం : డీఈఎన్‌హెచ్ఎం శ్రీహర్ష



నవతెలంగాణ-ఓయూ

సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజన్‌లో రక్షక్ సెక్యూరిటాస్ ప్రయివేటు లిమిటెడ్ సంస్థ కింద పనిచేస్తున్న సుమారు 50 మంది కాంట్రాక్టు కార్మికుల పెండింగ్ వేతనాలు, బోనస్ ఇవ్వాలని హైదరాబాద్ రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) అధ్యక్షులు ఎం.వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం సికింద్రాబాద్‌లోని సంచాలన్ భవన్ డీఆర్ఎం కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులకు కాంట్రాక్టర్ వేతనాలు, బోనస్ ఇవ్వకపోతే యాజమాన్యమే ఇవ్వాలని 2024 అక్టోబర్ 7న రీజనల్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) డైరెక్షన్ ఇచ్చారని గుర్తు చేశారు.

కానీ రైల్వే యాజమాన్యం, కాంట్రాక్టర్ పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేశారని తెలిపారు. ఇప్పటివరకు 4 నెలల వేతనాలు, 2 సంవత్సరాల బోనస్ కార్మికులకు ఇవ్వలేదని చెప్పారు. అడిగిన ప్రతిసారీ వాయిదాలు వేస్తూ కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2024 జూన్, జులై, ఆగస్టు, సెప్టెంబర్ 4 నెలల వేతనాలు ఇప్పటివరకు ఇవ్వకపోతే ఎలా బతకాలని ప్రశ్నించారు. కాంట్రాక్టు కార్మికులంటే కాంట్రాక్టర్లకు, రైల్వే యాజమాన్యానికి పట్టింపు ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టం ప్రకారం ప్రతినెలా 7వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని, కానీ రైల్వేలో ఏ కాంట్రాక్టర్ కూడా దాన్ని అమలు చేయడం లేదని, రైల్వే అధికారులు కూడా పట్టించుకోవడం లేదని అన్నారు. ఎవరైనా కార్మికులు వేతనాలు అడిగితే వారిని తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు కాంట్రాక్టర్ 7వ తేదీ లోపు వేతనాలు ఇవ్వకపోతే ఆలస్యంగా ఇచ్చిన రోజుకు రూ.5000/- ఆ కాంట్రాక్టర్‌పై పెనాల్టీ వేసి రైల్వే యాజమాన్యం డబ్బులు సంపాదించుకున్నది కానీ కార్మికులకు మాత్రం సకాలంలో వేతనం రావడం లేదన్నారు. కాంట్రాక్టు కార్మికులకు ప్రతినెలా 7లోపు వేతనాలు ఇవ్వని, పేస్లిప్పులు, ఈఎస్ఐ, పీఎఫ్ తదితర హక్కులు అమలు చేయని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. రక్షక్ సెక్యూరిటాస్ ప్రయివేటు లిమిటెడ్ సంస్థను కూడా బ్లాక్ లిస్టులో పెట్టాలని కోరారు.

సీఐటీయూ నగర అధ్యక్షులు జె.కుమారస్వామి మాట్లాడుతూ.. ఖర్చు తగ్గించుకోవాలనే పేరుతో రైల్వే యాజమాన్యం కార్మికుల సంఖ్యను తగ్గించి శ్రమదోపిడీ చేస్తోందన్నారు. గతంలో 150 మంది పని చేసిన చోట 30 మందితో పనిచేయిస్తున్నారని తెలిపారు. తీవ్ర పని ఒత్తిడితో కార్మికుల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల అభివృద్ధికి ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే కాలంలో రైల్వే కాంట్రాక్ట్ కార్మికులను అందరినీ ఏకం చేసి పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సీనియర్ డీఈఎన్‌హెచ్ఎం శ్రీహర్షకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీహర్ష స్పందిస్తూ.. కాంట్రాక్టు కార్మికుల నాలుగు నెలల వేతనాలకు సంబంధించి అకౌంట్స్ విభాగంలో అప్రూవ్ అయిందని, వారం రోజుల్లోపు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సికింద్రాబాద్ జోన్ కన్వీనర్ ఎం.అజయ్ బాబు, కార్మికులు ఎ.శాంతులు గౌడ్, ఏ.కవిత, సాజిదా బేగం, హైమ తదితరులు పాల్గొన్నారు.

నాగోల్‌లో మహిళ అదృశ్యం



నవతెలంగాణ- నాగోల్

మహిళ అదృశ్యమైన సంఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చేసుకుంది. నాగోల్ ఎస్ఐ పి. శివ నాగ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. నాగోల్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీలో నివాసం ఉంటున్న నామని జ్యోతి బుధవారం ఉదయం 10 గంటలకు ప్రాంతంలో ఇంట్లో ఎవరు చెప్పకుండా వెళ్లి ఎంతకూ తిరిగి రాలేదు. ఆమె ఆచూకీ కోసం పరిసర ప్రాంతాలతో పాటు బంధుమిత్రుల వద్ద వెతికినా ఫలితం లేకపోయింది. దాంతో ఆమె భర్త నామని హరికృష్ణ నాగోల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు నాగోల్ పోలీసులు తెలిపారు.



మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మెన్ మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో ఏఎంహెచ్ఓ డాక్టర్ హేమలత, జీహెచ్ఎంసీ సిబ్బందిని సన్మానించిన బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఎన్ గౌతమ్ రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్య కిషన్ రెడ్డి, నల్లకుంట కార్పొరేటర్ వై అమృత, స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు తదితరులు. నవతెలంగాణ-అంబర్‌పేట

ఏసీ రిపేర్ కోసం కస్టమర్ కేర్ నెంబర్ సెర్చ్..

- వృద్ధుని అకౌంట్ నుంచి రూ.1.90 లక్షలు స్వాహా చేసిన సైబర్‌నేరస్తులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇంట్లో ఏసీ చెడిపోవడంతో దాన్ని రిపేయిర్ చేయించేందుకు 'గోద్రేజ్ కంపెనీ' కస్టమర్‌కేర్ నెంబర్‌కోసం ఓ వృద్ధుడు ఆన్‌లైన్‌లో సెర్చ్‌చేశాడు. టార్గెట్‌చేసిన సైబర్‌నేరస్తులు బాధితుని బ్యాంక్ అకౌంట్ నుంచి రూ.1.90లక్షలను స్వాహా చేశారు. సోమవారం అదనపు సీపీ విశ్వప్రసాద్ తెలిపిన వివరాల మేరకు నగరానికి చెందిన ఓ వృద్ధుడు తన ఇంట్లో 'గోద్రేజ్ కంపెనీకి చెందిన ఏసీ చెడిపోవడంతో దాన్ని రిపేయిర్ చేయించాలను కున్నాడు. ఇందులో భాగంగా సదురు కంపెనీకి చెందిన కస్టమర్ కేర్ నెంబర్‌కోసం ఆన్‌లైన్‌లో సర్చ్‌చేశాడు. ఈ క్రమంలో ఓ వ్యక్తి ఫోన్‌చేశాడు. ఓ మెసేజ్ వస్తుంది దాన్ని క్లిక్‌చేసి వివరాలు పంపిస్తే ఏసీ మెకానిక్ వస్తాడని నమ్మించాడు. అదే సమయంలో బాధితుని సెల్‌కు ఓ మెసేజ్ రావడంతో దాన్ని క్లిక్‌చేసి పూర్తివివరాలను పంపాడు. బాధితుని ఖాతానుంచి కన్ఫామ్ కోసం రూ.10లు పంపించాలని కోరడంతో అనుమానం వచ్చిన బాధితుడు వెంటనే ఫోన్‌ను డిస్‌కనెక్టు చేశాడు. తెల్లారి చూసేసరికి బాధితుని బ్యాంక్ ఖాతా నుంచి రూ.1.90,000లను డెబిట్ అయినట్టు సమాచారం వచ్చింది. ఆందోళనకు గురైన బాధితుడు సీసీఎస్ పోలీసులను ఆశ్రయించాడు.

పల్లె రవికుమార్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత

నవతెలంగాణ-ఎల్బీనగర్



కాలి ఫ్రాక్చర్ గాయం నుంచి కోలుకుంటున్న రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పల్లె రవి కుమార్ గౌడ్‌ను సరూర్ నగర్‌లోని ఆయన నివాసంలో ఎమ్మెల్సీ కవిత ,ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పరామర్శించారు. వారితో పాటు మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్ రెడ్డి, జిన్నారం విఠల్ రెడ్డి,సాగర్ రెడ్డి,జిట్టా రాజశేఖర్ రెడ్డి, పలువురు సీనియర్ బీఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారులు, మహిళలు తదితరులు ఉన్నారు.

జిల్లెలగూడలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం..

- మాజీ కార్పొరేటర్ బొక్క రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ - మీర్ పేట్



జిల్లెలగూడ ఓల్డ్ విలేజ్ పరిసర ప్రాంతంలో మంచినీటి సమస్యకు శాశ్వత లభించిందని, అది మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి ప్రత్యేక చొరవ వల్లేనని మాజీ కార్పొరేటర్ బొక్క రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఒక ప్రకటనలో ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. మూడు రోజులకు ఒకసారి మంచినీరు సరఫరా అవుతుండేదని దాంతో ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారని తెలిపారు. రోజు సరిపడా నీరు అందక ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కున్నారని గుర్తు చేశారు. ముఖ్యంగా వేసవిలో సమస్య మరింత తీవ్రంగా ఉండేద న్నారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మంత్రిగా ఉన్నప్పుడు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నూతన పైపులైన్లు, రిజర్వా యర్లు, ట్యాంకులు నిర్మించారని, అందుకే నేడు ప్రజలకు రోజు తప్పి రోజు నీళ్లు ఇవ్వడానికి అవకాశం వచ్చిందని చెప్పారు. ప్రస్తుతం రోజు విడిచి రోజు నీరు సరఫరా అవుతోందని కాలనీవాసులు, ప్రజలు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలియ జేశారు. వారి తర పున ఎమ్మెల్యే సబితా రెడ్డికి, జలమండలి జీఎం, మేనేజర్, అధికారులు, సిబ్బందికి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా మేకల సత్యనారాయణ

నవతెలంగాణ -ఎల్బీనగర్



తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మేకల సత్యనారా యణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎల్బీనగర్ నియోజక వర్గం మోహన్ నగర్ కు చెందిన మేకల సత్యనారాయణ గతంలోఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా, జిల్లా సంయుక్త కార్యదర్శి గా, జాతీయా కౌన్సిల్ సభ్యుడుగా విధులు నిర్వర్తించారు. 33 సంవత్సారాలుగా జర్నలిజం వతిలో ఉన్నారు. అలాగే మోహన్‌నగర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా, నాగోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శిగా, విక్టరి షాటోకాన్ కరాటే అకాడమి రాష్ట్ర అధ్యక్షుడిగా భాధ్యతలు నిర్వహిస్తున్నారు. అనేక సేవ కార్యక్రమాల్లో పాల్గొని అందరి మన్ననలు పొందారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా : మేకల సత్యనారాయణ

రంగారెడ్డి జిల్లా జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంఘం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సత్యనారాయణ తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన యావత్ పాత్రికేయ మిత్రులకు దన్యవాదాలు తెలిపారు. యూనియన్ పెద్దలు, రాష్ట్ర కార్యవర్గం సహకారంతో, రాష్ట్ర నాయకుల సహకారంతో జిల్లా నూతన కార్యవర్గం తో కలిసి సమిష్టిగా పనిచేస్తామని తెలిపారు. నూతన అధ్యక్షుడు సలీం భాషా, జిల్లా బాధ్యులను కలుపుకుని ముందుకు సాగుతామని చెప్పారు.

టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా మొగిలి నరసింహ

నవతెలంగాణ- ఎల్బీనగర్



తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టీయూడబ్ల్యూజే) రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన మొగిలి నరసింహ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా ద్వితీయ మహాసభ అనంతరం నిర్వహించిన ఎన్నికల్లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్ నరసింహ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. నరసింహ మాట్లాడుతూ తన ఎన్నికలకు సహకరించిన రంగారెడ్డి జిల్లా యూనియన్ ప్రతినిధులకు, పాత్రికేయుల మిత్రులకు అభినందనలు తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాలు మండలాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. అందరూ ఐక్యతతో తమ సమస్యలను పరిష్కారానికి ముందుకు సాగాలన్నారు. నూతన కార్యవర్గ సభ్యుల సహకారంతో రానున్న రోజులో యూనియన్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు

దాతల సహకారంతో ఆలయం అభివృద్ధి



నవతెలంగాణ-చంపాపేట్

శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానంలో దాతలు జాలె నర్సింహా రెడ్డి, ప్రేమలతలు.. దివంగత జాలె వెంకట్ రెడ్డి, అణ్ణాలమ్మల జ్ఞాపకార్థం వంటశాల ప్రాంగణంలో రఫ్ గ్రానైట్ పరిచారు. మరి కొంత మంది దాతలు దివంగత డాక్టర్ కంచనాపల్లి రవీందర్ రావు, డి. ప్రకాష్ రెడ్డి, బబ్బూరి ఆనంద్ కుమార్ గౌడ్‌ల ద్వారా రాజ గోపురం ముందర గ్రిల్స్ తో గేటు ఏర్పటు పనులు పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి యన్. లావణ్య.. దాతలకు వేద పండితులచే ఆశీర్వచనము, శ్రీ స్వామి వారి శేష వస్త్రములు, ప్రసాదములు అందించి వారికి ధన్యవాదాలు తెలిపారు. ఆలయంలో అన్నదాన సత్రం నిర్మాణమునకు కూడా దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. దాతలు జాలె తిలక్ రెడ్డి, శతి దంపతులు, డి. ప్రకాష్ రెడ్డి (రెడ్డి బ్రదర్స్), బబ్బూరి ఆనంద్ గౌడ్, ఆలయ వేద పండితులు, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

విద్యాశాఖలో పలువురికి సీనియర్ అసిస్టెంట్‌లుగా ఉద్యోగోన్నతి

నవతెలంగాణ-సిటీబ్యూరో



విద్యాశాఖలో పదిమంది జూనియర్ అసిస్టెంట్‌లకు సీనియర్ అసిస్టెంట్‌లుగా ఉద్యోగోన్నతి లభించింది. ఇందులో జూనియర్ అసిస్టెంట్‌లు ఎన్.వి పవన్ (డీఈవో సంగారెడ్డి), సర్వసతి (డీఈవో కార్యాలయం హైదరాబాద్) జి.శ్రీధర్(డీఈవో-రంగారెడ్డి), యూ.భాగ్యలక్ష్మి, జీబీ దామోదర్ (మేడ్చల్-మల్కాజిగిరి), కుమారి జె వల్లీ స్వరూప, వనజ, (ఎస్-ఎస్ఏ-హైదరాబాద్), ఫజల్ రహమాన్, షేక్ తాజువుద్దీన్(డీఈవో-వికారాబాద్), రమాకాంత్ హైదరాబాద్ జిల్లా డీఈవో కార్యాలయం నందు సీనియర్ అసిస్టెంట్‌లుగా నియమించారు. ఈ పదోన్నతి ఫైల్‌ను ఆర్జేడీ ఆఫీస్ ఏడీ శాస్త్రీ, సూపరిటెండెంట్ శశికాంత్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ఆశ్విని ద్వారా ఆర్జేడీ విజయలక్ష్మికి పంపగా ఆమె ఆమోదం తెలిపారు. ఈ మేరకు బుధవారం టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్, స్కూల్ ఎడ్యూకేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కె.ఆర్.రాజ్ కుమార్, కార్యదర్శి ఎం.భాస్కర్, వారి కార్యవర్గం ఆధ్వర్యంలో ఆర్జేడీ విజయలక్ష్మికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.హుస్సేనిలకు(ముజీబ్) కృతజ్ఞతలు తెలియజేసి.. శాలువాతో సత్కరించారు.టీఎన్జీవోస్ హైదరాబాద్ జిల్లా అధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు విజయవంతం కావడంతో స్కూల్ ఎడ్యూకేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముజీబ్‌కి పూలబోకే అందించి శాలువాతో సత్కరించారు. జిల్లా అధ్యక్షులు విక్రమ్ కుమార్, కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్, అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్ కుమార్‌ను వారు శాలువాతో సన్మానించారు. స్కూల్ ఎడ్యూకేషన్ సెక్రటరీ ఎం.భాస్కర్, జాయింట్ సెక్రటరీ జయంతి రెడ్డి, ఈసీ ముజాహిద్, ప్రియా, ఎగ్జిక్యూటివ్ ఫోరం జాయింట్ సెక్రటరీలు రమేష్, సుదర్శన్, పవన్, రమాకాంత్, శ్రీధర్, సరస్వతి, వల్లీస్వరూప, టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా జాయింట్ సెక్రటరీ ఖలీద్ అహ్మద్, పబ్లిక్ సెక్రటరీ వైదిక్ శాస్త్ర, ఈసీ మెంబర్లు ముఖీమ్, శ్రీధర్, ఏపీఆర్వో వహీద్, ఐటీఐ సత్యనారాయణ, ఈఎస్ఐ రాజ్ కుమార్, జూపార్క్ నరేందర్ ఈఎన్‌టీ రాజు, డెంటల్ హరీష్, ఎక్సైజ్ కృష్ణ, పారామెడికల్ మోహన్ పాల్గొన్నారు.

దమ్ముంటే పనిలో పోటీ పడండి

- ఇండ్లు కట్టుకునేవారు ఎవరికీ డబ్బులు ఇవ్వద్దు
- ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి
- మన్సూరాబాద్ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-హయత్ నగర్

దమ్ముంటే పనిలో పోటీపడాలి కానీ శిలాఫలకల వద్ద ప్రోటోకాల్ అని రాద్ధాంతం చేయడం సరికాదని ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో రూ.71 లక్షల వ్యయంతో చేపట్టిన అభివద్ధి పనులకు బుధవారం ఆయన విచ్చేసి శంకుస్థాపన చేశారు. దానిలో భాగంగా సరస్వతి నగర్ కాలనీలో నీటి స్తబ్దత తొలగింపు, సీ.సీ.రోడ్లుకు,టీ.నగర్ వద్ద సీ.సీ.రోడ్డకు, వీరన్న గుట్ట కాలనీలో నూతన ఓపెన్ జిమ్ ఏర్పాటుకు,వీరన్న గుట్ట కాలనీ పోచమ్మ దేవాలయం దగ్గర నుంచి సి.సి.రోడ్డకు, విజయ్ నగర్ కాలనీ కమాన్ నుంచి సీ.సీ.రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని శివం హిల్స్,దుర్గాభవని నగర్,వీరన్నగుట్ట నందు చుట్టుపక్కల మరికొన్ని డ్రైన్స్,రోడ్లు వేయాల్సిన అవసరం ఉందని, అతి త్వరలోనే అట్టి అభివద్ధి పనులు ప్రారంభమవుతాయన్నారు. అలాగే కొన్ని కాలనీల యందు మంచినీటి సమస్యలు, విద్యుత్ సమస్యలపై తమ దృష్టికి తీసుకువస్తే అధికారులచే మాట్లాడతా మన్నారు. గతంలో తాము వాటర్ వర్క్స్ ఎండీచే మాట్లాడి రాబోయే వేసవి దష్ట్యా మంచినీటి సమస్యలు రాకుండా చూడాల ని కోరగా వారు సానుకూలంగా స్పందించారని గుర్తు చేశారు. చట్టబద్ధంగా ఇండ్లు కట్టుకునే వారు ఎవరికి భయపడకుండా ఉండాలని, ఏ ఒక్కరికి డబ్బులు ఇవ్వొద్దని తెలిపారు.అలాగే నేషనల్ హైవే నుంచి కాలనీలోకి వెళ్లే మార్గం మూలమలుపు వద్ద వెంటనే బి.టీ.రోడ్లు వేయాలని సూచించినట్టు తెలిపారు. అలాగే నేషనల్ హైవే మీద చేస్తున్న పనుల్లో భాగంగా యూ టర్న్ దాదాపు రెండు కిలోమీటర్ల దూరంగా ఉన్న నేపథ్యంలో ప్రజల అభిప్రాయాల మేరకు యూ టర్న్ నిర్మించాలని అధికారులను కోరినట్టు తెలిపారు.వారు సానుకూలంగా స్పందించి త్వరలోనే అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారన్నారు. మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,మాజీ అధ్యక్షులు జగదీష్ యాదవ్, కోసనం వెంకట్ రెడ్డి,జక్కిడి రఘువీర్ రెడ్డి,రుద్ర యాదగిరి,అనిల్ కుమార్,కెకెఎల్ గౌడ్,ఆనంద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై నీరు నిలువుండకుండా చర్యలు

- ఎమ్మెల్యే ముజాఫర్ జాఫర్ మిరాజ్



నవతెలంగాణ-చంపాపేట్

రోడ్లపై మురుగునీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పు డు క్లియర్ అయ్యేలా చూడాలని యాకుత్ పురా ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మిరాజ్ అన్నారు. స్థానికంగా తరచూ రోడ్లపై మురుగునీరు నిలిచిపోతుందని స్థానికుల ఫిర్యాదు మేరకు బుధవారం రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో ఎమ్మెల్యే అధికారులతో కలిసి పర్యటించారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. మరోసారి సమస్యలు రాకుండా చూడాలని తెలిపారు. స్థాని క సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురా వాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

మాజీ ఎమ్మెల్యేను కలిసిన కాలనీ అసోసియేషన్ సభ్యులు

నవతెలంగాణ-సిటీబ్యూరో



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతాపసింగారంలో మహంకాళి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పడింది. ఈ మేరకు అసోసియేషన్ సభ్యులు బుధవారం మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. కలిసిన వారిలో అసోసియేషన్ ప్రెసిడెంట్ గద్వాల సురేందర్, వైస్ ప్రెసిడెంట్ సాయి ప్రకాష్, సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి , జాయింట్ సెక్రటరీ వరుణ్ కుమార్, ట్రెజరర్ లక్ష్మీ నారాయణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌లు శ్రీనివాస్, సాయి కిరణ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ చంద్రమౌళి, సురేష్, ప్రభాకర్ గౌడ్ ఉన్నారు.

మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి..

- మాజీ కో ఆప్షన్ సభ్యులు జటావత్ రవి నాయక్

నవతెలంగాణ - మీర్ పేట్



మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లెనిన్ నగర్‌లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని కోరుతూ మాజీ కో ఆప్షన్ సభ్యులు జటావత్ రవి నాయక్ మీర్ పేట్ కార్పొరేషన్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లెనిన్ నగర్ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లల్లో ప్రజలు మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతు న్నారని తెలిపారు. వారానికి, ఒకటి రెండు రోజులకు ఒకసారి మంచినీరు సరఫరా అవుతుందని చెప్పారు. వచ్చిన రోజు కుడా సరిపడా నీరు అందక ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కున్నారని గుర్తు చేశారు. ముఖ్యంగా వేసవిలో సమస్య మరింత తీవ్రంగా ఉందన్నారు. కనీసం వాడుకోవడానికి కూడా నీళ్లు రావడం లేదని చెప్పారు. ఎండలు చాలా ఎక్కువ అవుతున్నాయని ఎండలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున మంచినీటి సమస్య తీవ్రం కాకముందే ప్రత్యేక చర్యలు తీసుకొవాలని అధికారులను కోరారు. భవిష్యత్తులో కూడా మంచినీటి సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ కోఆర్డినేటర్ ధరావత్ స్వామి నాయక్, బాలకృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సినిమా నిర్మాణం సమిష్టి కృషితోనే సాధ్యం



- ప్రముఖ నటి ప్రభ

నవతెలంగాణ-కల్చరల్

సినిమా నిర్మాణం అనేది నిర్మాత, దర్శకుడితో పాటు సాంకేతిక నిపుణులు, నటీ నటుల సమిష్టి కృషి తో ముడిపడి ఉంటుందని ప్రముఖ సినీ నటి ప్రభ అన్నారు రవీంద్ర భారతిలోని సమావేశ మందిరం లో ప్రముఖ సాంస్కృతిక సంస్థ యువ కళా వాహిని నిర్వహణ లో వైట్ల కిషోర్ కుమార్ రచించిన చారిత్రక చిత్ర వైభవం పుస్తక ఆవిష్కరణ సభ జరిగింది. ముఖ్య అతిథిగా ప్రభ పాల్గొని పుస్తకం ఆవిష్కరించి మాట్లాడారు. తెలుగు లో ఎన్నో చారిత్రక కథా అంశాలతో కూడిన సినిమాలు వచ్చాయని వాటిని గుర్తు చేస్తూ కిషోర్ కుమార్ రాసిన గ్రంథం పరిశోధనకు ఉపయుక్తం అన్నారు. కళాకారులను ప్రోత్సహించటానికి సారి పల్లి కొండల రావు వంటి కళా పోషకులు అవసరం అన్నారు. అధ్యక్షత వహించిన అక్కినేని నాగేశ్వరరావు నాటక కళా పరిషత్ అధ్యక్షుడు సారిపల్లి కొండల రావు మాట్లాడుతూ కిషోర్ కుమార్ రచనా శైలి ఆసక్తిగా చదివించే రీతిలో ఉందన్నారు. పుస్తక ఆవిష్కరణ కు ఐదు చారిత్రాత్మక సినిమాలలో నటించిన ప్రభ ను ఎంచుకోవటం సముచితంగా ఉందని చెప్పారు. దర్శకుడు రేలంగి నరసింహారావు మాట్లాడుతూ విదేశీ సంస్కృతికి అలవాటు పడి అటువంటి సినిమాలు చూస్తున్న యువ తరానికి మనకు సంబంధించిన చరిత్రను తెర పై చిత్రించిన చిత్రాల వివరాలు అందించిన కిషోర్ కుమార్ ఆలోచన అభినందనీయం అన్నారు. సినీ రచయిత బుర్ర సాయి మాధవ్, నటుడు సుబ్బరాయ శర్మ తదితరులు పాల్గొన్న వేదిక పై సంస్థ అధ్యక్షులు లంక లక్ష్మీ నారాయణ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రచయిత కిషోర్ కుమార్ తన గ్రంథాన్ని లాంఛనం గా సినీ జర్నలిస్ట్ ఏస్.వీ. రామారావు దంపతులకు అంకితమిచ్చారు. తొలుత ప్రముఖ గాయకుడు బాల కామేశ్వర రావు, గాయని సురేఖ పాడిన పాటలు ఆకట్టుకున్నాయి

మతిస్థిమితం లేని వ్యక్తిని చేరదీత..

నవతెలంగాణ-బడంగ్‌పేట్



మతిస్థిమితం లేని వ్యక్తిని చేర దీసి మాతృ దేవోభవ అనాథ ఆశ్రమంలో ఆశ్రయం కల్పించినట్టు నిర్వాహకులు గట్టు గిరి తెలిపారు.బుధవారం నాదర్ గుల్ ఎంవిఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో మతిస్థిమితం సరిగ్గా లేని వ్యక్తి ప్రశాంత్ తనను ఎవరో కొట్టడానికి వెంబడిస్తున్నారని డయల్ 100 కు ఫోన్ చేయడంతో ఆదిబట్ల పోలీస్ సిబ్బంది అక్కడికి వెళ్లారు. అయితే ప్రశాంత్ ఒంటి పై షర్ట్ లేకుండా రోడ్డుపై పడుకొని వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్నాడని గమనించి అతని పరిస్థితి గమనించి మాతృదేవోభవ అనాథ ఆశ్రమం ఫౌండర్ గట్టు గిరిని సంప్రదించారు. దాంతో ఆయన ఆశ్రమ సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లి ప్రశాంత్‌కు ఆశ్రయం కల్పించారు. త్వరలోనే అతని పూర్తి వివరాలు తెలుసుకొని వారి కుటుంబసభ్యులకు అప్పగిస్తామని తెలిపారు.



'మీరున్నది, మేమున్నది ప్రతిపక్షంలోనే..'

నవతెలంగాణ- హయత్ నగర్

మీ ప్రోటోకాల్ తో మీరు టెంకాయలు కొట్టండి, తన ప్రోటోకాల్‌తో తాము టెంకాయలు కొడతామని డిప్యూటీ ఫ్లోర్ లీడర్,వ మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి అన్నారు.మన్సూరాబాద్ డివిజన్ లోని బీజేపీ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షుడు మునగాల హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి కార్పొరేటర్ విచ్చేసి మాట్లాడారు. ఎల్.బి నగర్ ఎమ్మెల్యే కనీస సమాచార లోపంతో ప్రోటోకాల్ పాటించకుండా చేసిన శంకుస్థాపన ప్రారంభోత్సవం చేశారని ఆరోపించారు. ముందుగా నేను రిప్రజెంటేషన్ ఇచ్చిన దగ్గర నుంచి అధికారులు ఎస్టిమేషన్ వేసినానంతరం, టెండర్ పూర్తయిన తర్వాత ప్రతి ఫైల్‌ను పర్యవేక్షణలో ఉన్నానని తెలియజేసుకుంటూ తాను తెచ్చిన శాంక్షన్‌లకు మీరు టెంకాయలు కొట్టడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ముందుగా కాలనీ వాళ్లకు సమాచారం అందజేసి తర్వాత మళ్లీ అధికారులతో నాకు ఈనెల 11 నాడు ఫోన్ చేయించి సమయం సుమారు మధ్యాహ్నం 2:00 తర్వాత ఏ ఈ సప్న ఫోన్లో ఎమ్మెల్యే శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్ర మాలు చేస్తున్నారు.. మీకు సమయం ఉందా అని నన్ను కించపరిచే విధంగా అధికారులతో అడిగిపించడం ముందు గానే కాలనీ సంక్షేమ సభ్యులకు శంకుస్థాపనలు చేస్తున్నామని సమాచారం అందజేయడం ఇలా కాలనీవా సులకు తప్పుడు సమాచారం ఇస్తూ కార్పొరేటర్ ని చులకన చేయాలని భావన ఇంకా మీరు మానుకోరా అని ప్రశ్నించారు. మీరు ఎంత ప్రతిపక్షంలో ఉన్నారో నేను అంతే ప్రతిపక్షంలో ఉన్నానని ఇది అధికారికంగా చేసిన శంకుస్థాపన మరి ప్రారంభోత్సవ కార్యక్రమాలు కావన్నారు. అధికారికంగా అయితే స్థానిక ఎంపీ, అధికారులు అందరూ కలిసి కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాలని మీరు మాకు ఎంత గౌరవం ఇస్తే మీకు అంతే గౌరవం ఇస్తామని తెలియజేశారు. ఇంతకుముందున్న జోనల్ కమిషనర్ కనీసం కార్పొరేటర్ తో గాని ఇంక కాలనీ సభ్యులతో కానీ స్వయంగా వచ్చి సమస్యలు పరిశీలించింది లేదని కానీ ఇప్పుడున్న ఐఏఎస్ అధికారులు మాత్రం కాలనీలో చిన్న సమస్య వచ్చినా ఒక ఫోన్ కాల్ తో స్పందించి సమస్యలు పరిష్కరిస్తున్నారన్నారు. ఆయన వెంట జగన్, శ్రీధర్ గౌడ్, కిరణ్ రెడ్డి,పారంద సాయి తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ లో 10 కేసులు

నవతెలంగాణ-చంపాపేట్

చంపాపేట్ డివిజన్ చౌరస్తా, యాదిరెడ్డి గార్డెన్ వద్ద సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీసులు మంగళవారం రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. సౌత్ జోన్ ఈస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రకుమార్ ఆదేశం మేరకు సీఐ నరసింహ నాయక్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించగా సుమారు 10 కేసులను నమోదు చేసినట్టు ట్రాఫిక్ ఎస్సై సత్యనారాయణ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేసినట్టు పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుం టామని ఎస్సై హెచ్చరించారు. ఎన్ని అవగాహన కార్యక్రమాలను నిర్వహించినా వాహనదా రుల్లో మార్పు రావడం లేదన్నారు. కార్యక్రమంలో పోలీసులు సిబ్బంది కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరి శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన విశాలాంధ్ర దినపత్రిక విలేకరి సూరేపల్లి శ్రీనివాస్ కుటుంబానికి రంగారెడ్డి జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి రూ.11వేలు ఆర్థిక సాయం అందజేశారు. బుధవారం బాధిత కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. తాను ఎల్లవేళలా అండగా ఉంటానని వారికి భరో సా కల్పించారు. ఏ అవసరం వచ్చినా తమను సంప్రదించాలని సూచించారు.



బాలింతలకు పౌష్టిక ఆరోగ్యానికి స్వచ్ఛమైన మిల్క్ బ్రెడ్ అందిస్తున్నామని అక్షిత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సన్నీ రాపాక తెలిపానెరు. పేట్ల బుర్జు ఆధునిక ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో 100 మంది బాలింతలకు అక్షిత ఫౌండేషన్ అధ్వర్యంలో స్వచ్ఛమైన మిల్క్‌బ్రెడ్ ను ఆయన అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. తల్లి పాలే పిల్లలకు పౌష్టికమని, సంపూర్ణ ఆరోగ్యమును కల్గిస్తుందన్నారు. ఆస్పత్రి హెల్త్ సూపర్వైజర్ డి. వినోదా భాయ్, సునీల్ కుమార్, రాజేష్, తానజీ, వాసవి, లత, అనుషా తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-ధూల్‌పేట్

యువజన కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జిగా సురేష్



నవతెలంగాణ-బోడుప్పల్

యువజన కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇన్‌చార్జిగా ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్ నియమితులయ్యారు. బుధవారం యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయభాను చిబ్ సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జిలు సయ్యద్ ఖలీద్, సురభి దివేది, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డిలు నియామక పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ..15 ఏండ్లుగా విద్యార్థి, యువజ కాంగ్రెస్‌లో అంచెలంచెలుగా ఎదుగుతూ వరుసగా మూడోసారి యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికల్లో విజయం సాధించానన్నారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో పార్టీ అభివృద్ధికి, పార్టీ అభ్యర్థుల విజయం కోసం నిరంతరం కృషి చేశామన్నారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా యువజన కాంగ్రెస్‌ను బలోపేతం చేస్తామని తెలిపారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పరిశీలన



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఉత్తమ నగర్‌లో జనవాసాల మధ్య ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ బుధవారం పరిశీలించారు. గత కొంతకాలంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా షార్ట్ సర్క్యూట్ అవుతుందని, దానివల్ల భయాందోళన గురవుతున్నామని కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ సంఘటన స్థలానికి వెళ్లి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను పక్కకు జరపాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్, భైరు అనిల్, నర్సింగ్ రావు, మర్రి శీను, నందు, రాఘవేంద్రరావు, స్థానిక కాలనీ వాసులు, పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) ఇంటింటి సర్వే



నవతెలంగాణ - పోచారం

పోచారం మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహకల్పలో బుధవారం సీపీఐ(ఎం) నాయకులు ప్రజా సమస్యలపై ఇంటి ఇంటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎన్.సబిత, పార్టీ నాయకులు చింతల యాదయ్యలు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారంటీలు గ్యాస్ సబ్సిడీ, ఉచిత కరెంటు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల సమస్యలు ఉన్నాయని ప్రజలు వివరించారని తెలిపారు. కొత్త పెన్షన్లు, ఎన్‌టీపీసీ నుండి రాజీవ్ గృహకల్ప కాలనీకి వచ్చే దారిలో వీధి దీపాలు, డ్రయినేజీ, దోమలు సమస్యలు ఉన్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. సర్వేద్వారా తమ దృష్టికి వచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు ప్రభుత్వంపై పోరాడుతామన్నారు. పాలకులు మారినా ప్రభుత్వ విధానాలు మారలేదని అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చల్లగొండ అరుణ బి.సునీత, కే.అలివేల, పద్మ, శోభ లావణ్య, చంద్రకళ, నరసమ్మ, విద్యాసాగర్ పాల్గొన్నారు.

'పీఎం శ్రీ, మొబైల్ సెంటర్స్, ఎన్‌ఈపీ'తో ఐసీడీఎస్ నిర్వీర్యం

- వెంటనే ఉపసంహరించుకోవాలి
- అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్‌కు గత, ప్రస్తుత ప్రభుత్వాల హామీలు, కోర్టు తీర్పులు గ్రాట్యూటీ, పర్మినెంట్ అమలు చేయాలి
- ఈ నెల 17, 18 తేదీల్లో కలెక్టరేట్ ఎదుట 48 గంటల ధర్నా, వంటావార్పు
- తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి బి.శోభారాణి



నవతెలంగాణ-సిటీబ్యూరో

పీఎం శ్రీ, మొబైల్ సెంటర్స్, ఎన్‌ఈపీతో ఐసీడీఎస్ నిర్వీర్యం అవుతుందనీ, వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అల్వాల్ ప్రాజెక్టు సీడీపీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి బి.శోభారాణి మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రయివేటీకరణ విధానాల ద్వారా ఐసీడీఎస్‌ను క్రమంగా నిర్వీర్యం చేయాలని చూస్తున్నదన్నారు. ఇందులో భాగంగానే నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని తెచ్చిందనీ, ఇది అమలైతే ఐసీడీఎస్ స్వతంత్రంగా ఉండదనీ, ఐసీడీఎస్‌లో అనేక మార్పులు చోటు చేసుకుంటాయనీ, ఐసీడీఎస్ మూతపడే పరిస్థితికి దారి తీస్తాయని తెలిపారు. అందుకే ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ పెద్దఎత్తున పోరాటాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా గట్టిగా నిలబడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపైన ఉన్నా ఈ అంశాలను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోతున్నదన్నారు. అనేక హామీలతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు ఇచ్చిన హామీలకు భిన్నంగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నదన్నారు. ఐసీడీఎస్‌కు వ్యతిరేకంగా అత్యంత దుర్మార్గంగా కేంద్రం చేసిన నిర్ణయాలను రాష్ట్రంలో అమలు చేయాలని చూడటం అన్యాయం అన్నారు. ఈ చర్యలు రాష్ట్రంలో ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేస్తాయని తెలిపారు. పేద ప్రజలకు, అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్‌కు తీవ్రమైన నష్టం కలిగిస్తుందన్నారు. ఐసీడీఎస్ వ్యతిరేక విధానాల అమలను రాష్ట్రంలో వెంటనే ఆపాలనీ, ఎన్‌ఈపీ చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలనీ, అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ గత, ప్రస్తుత ప్రభుత్వాల హామీలు, కోర్టు తీర్పులు, గ్రాట్యూటీ, పర్మినెంట్ అమలు చేయాలని కోరుతూ ఈ నెల 17, 18 తేదీల్లో జిల్లా కేంద్రాల్లో జరిగే 48 గంటల ధర్నా, వంటావార్పు కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

కేఎల్. మహేంద్ర సోషల్ స్టడీ సర్కిల్‌కు బుక్స్ వితరణ



నవతెలంగాణ-కాప్రా

ఈసీఐఎల్ సీపీఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేఎల్. మహేంద్ర సోషల్ స్టడీ సర్కిల్ గ్రంథాలయానికి ఉస్మానియా విశ్వవిద్యాలయ మాజీ విద్యార్థి నాయకుడు స్టాలిన్ 100 సాహిత్య, పోటీ పరీక్షల మెటీరియల్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోటీ పరీక్షలకు సిద్ధమ య్యే నిరుద్యోగులు అన్ని అంశాలను పఠనం చేయాలన్నారు. చరిత్ర పుస్తకాలను అధ్యయనం చేయడం ద్వారా వాస్తవిక విషయ పరిజ్ఞానం పెరుగుతుందన్నారు. నేడు చరిత్రను వక్రీకరించే కుట్రలు చేస్తున్నారని, దీనిని సాహిత్యపరులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్టడీ సర్కిల్ కార్యదర్శి జీ.దామోదర్ రెడ్డి, పీఎస్. బోస్, సత్య ప్రసాద్, ధర్మేంద్ర, పోటీ పరీక్షల అభ్యర్థులు సాయి, అరుణ్, ప్రదీప్, నరహరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఐద్వా ఆవిర్భావ దినోత్సవం

- జెండాను ఆవిష్కరించిన అన్నపూర్ణమ్మ



నవతెలంగాణ-కాప్రా

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కమలానగర్ జిల్లా ఆఫీస్‌లో బుధవారం జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా నాయకురాలు బి. అన్నపూర్ణమ్మ జెండా ఎగరవేశారు. అనంతరం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వినోద, ఆఫీస్ బేరర్ ఆర్. లక్ష్మీదేవీలు మాట్లాడుతూ.. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం 1981 మార్చి 10, 11, 12 తేదీల్లో అప్పటి మద్రాసు నగరం ఇప్పటి చెన్నై నగరంలో మొట్టమొదటి మహాసభ జరిగిందన్నారు. ఆ మహాసభలోనే ఐద్వా ఏర్పడిందని చెప్పారు. అంతకుముందు అనేక రాష్ట్రాల్లో వివిధ పేర్లతో సంఘం పని చేసిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘంగా, పశ్చిమ బెంగాల్‌లో పశ్చిమబంగా గణతంత్ర మహిళా సమితిగా, మహారాష్ట్రలో కామ్ మహిళా సమితిగా ఏర్పడి పని చేసిందన్నారు. కేరళ ,తమిళనాడు పంజాబ్, అనేక రాష్ట్రాల్లో మహిళా సంఘం ఏర్పడి పనిచేస్తూ 1981లో జరిగిన మొదటి మహాసభతో అఖిల భారత స్థాయి రూపం తీసుకుని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఏర్పడిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు రక్షణ, భద్రత, ఉపాధిని కల్పించాలని, పని ప్రదేశాలలో వేధింపులను అరికట్టాలని, అధిక ధరలను తగ్గించాలని, అత్యాచా రాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. మద్యం, డ్రగ్స్, గంజాయి, మాదకద్రవ్యాలను నియంత్రించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ బేరర్ సఫీయా సుల్తాన, కమిటీ సభ్యులు ఎ.శారద, గాయత్రి, జి. సుభాషిణి, సిప్రాణి, శోభ, గౌసియా పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్‌లో..



ఐద్వా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మల్కాజిగిరి సర్కిల్ మౌలాలి డివిజన్‌లోని శ్రామిక నగర్, ఆర్టీసీ కాలనీ, పిల్లి నర్సింగరావు నగర్, పలు కాలనీలలో జెండా ఆవిష్కరణ చేశారు. శ్రామిక నగర్, పీఎస్ఆర్ నగర్‌లో చల్ల లీలావతి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఐద్వా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఎం. వినోద, మల్కాజిగిరి మండల కార్యదర్శి పి. మంగ హాజరై జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు. ఆధునిక యుగంలో స్త్రీ ఇప్పటికీ అవస్థలకు గురవుతుందని, దీన్ని మహిళలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. మహిళల సౌకర్యాలు అంటే నీళ్లు, ఇల్లు మాత్రమే కాదని, ఆహార పదార్థాలు, చదువు, వైద్యం, రేషన్ కార్డులు అన్నీ ప్రభుత్వం కల్పించాలన్నారు. ప్రభుత్వం మహిళలను ఓటు బ్యాంకుగా చూస్తుందని, ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పడమే కానీ చేయడం లేదన్నారు. ప్రజలు పోరాటాలు చేసి హక్కులు సాధించుకోవాలన్నారు. కార్యక్రమంలో విజయలక్ష్మి, అన్నపూర్ణ, తాహెరా, సత్తెమ్మ శారద, స్థానిక మహిళలు, పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ రాష్ట్ర క్రీడల ఇన్‌చార్జిగా పొన్నం తరుణ్ గౌడ్



నవతెలంగాణ-ఉప్పల్

రాష్ట్ర యువజన కాంగ్రెస్ రాష్ట్ర క్రీడలు ఇన్‌చార్జిగా పొన్నం తరుణ్ గౌడ్ నియమితులై య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందు కు, తన నియామకానికి కృషి చేసిన జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ చీబ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇన్‌చార్జి సురభి, ఖాలీద్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో యువజన కాంగ్రెస్ బలోపేతానికి, క్రీడల పట్ల యువకులు ఆకర్షించే విధంగా కృషి చేస్తానన్నారు. యువత క్రీడల్లో రాణించేలా, క్రీడలపై ఆసక్తి పెంచేలా కార్యక్రమాలు చేపడతామన్నారు.

వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-కాప్రా

ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన కుషాయిగూడ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసున్నది. పోలీసులు, ఫిర్యాదుదారు కురాకుల తులసి తెలిపిన వివరాల ప్రకారం.. తులసి భర్త నాగేశ్వరరావు (36) మానసిక ఒత్తిడికి గురై కొంతకాలంగా మౌనంగా ఉంటున్నాడు. డ్యూటీకి వెళున్నానని భార్యకి చెప్పి తన ఫోన్‌ను ఇంట్లోనే ఉంచి ఇంటి నుండి బయలుదేరాడు. మధ్యాహ్నం 12:00 గంటలకు భార్యకు వేరే నంబర్ నుండి కాల్ చేసి తాను డ్యూటీకి వెళ్లలేదని, మానసిక ఆందోళన కారణంగా వేరే ప్రదేశానికి వెళ్లానని తెలిపాడు. మరుసటి రోజు వరకు ఇంటికి రాకపోవడంతో తులసి బుధవారం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



నవతెలంగాణ-కాప్రా

సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్‌అన్నారు. మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని ఇంద్రానగర్ కాలనీలో వేస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డితో కలిసి పరిశీలించారు.. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ కాలనీ ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ లింగరావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, కాలనీవాసులు దుర్గారెడ్డి, గణేశ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి



- కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్

నవతెలంగాణ - చర్లపల్లి

పెండింగ్‌లో ఉన్న రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అధికారులకు పలు సూచనలు చేశారు. బుధవారం కాప్రా సర్కిల్ పరిధిలోని చర్లపల్లి డివిజన్‌లో పలు కాలనీలలో జరుగుతున్న సీసీ రోడ్లు, సీఆర్ఎంపీ రోడ్లు, బాక్స్ డ్రెయిన్ పనులు, పెండింగ్‌లో ఉన్న ప్యాచ్ వర్క్స్ పనులపై ఇంజనీరింగ్ సెక్షన్ డీఈ బాలకృష్ణ, సంబంధిత అధికారులతో బొంతు శ్రీదేవి రెడ్డి కాలనీలో వారి నివాసంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్‌లో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనుల స్థితిగతుల వివరాలు తెలుసుకుని వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు పలు సూచనలు చేశారు. కాలనీవాసులకు త్వరగా అందుబాటులోకి తేవాలన్నారు. పనుల్లో నాణ్యత పాటించాలన్నారు. భవిష్యత్తులో చేపట్టే అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సమావేశంలో ఏఈ స్వరూప, వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, ప్రవీణ్ గౌడ్, సైట్ ఇంజనీర్ ప్రశాంత్, ఏఎంసీ మార్కెటింగ్ డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి, స్థానిక డివిజన్ నాయకులు బొడిగె ప్రభుగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్ యాదవ్, సదానంద గౌడ్, రాజు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు న్యాయం జరిగేలా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తా



- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరిగేలా అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల సమంలో కాంగ్రెస్ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేసేలా అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని కోరుతూ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం బోయిన్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉద్యమకారులను విస్మరించిందన్నారు. వారికి న్యాయం జరిగేలా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి సర్కిల్, అల్వాల్ సర్కిల్ ఉద్యమకారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చట్టం చేశాకే గ్రూప్స్ ఫలితాలు విడుదల చేయాలి



- ఎంజేఫ్ జాతీయ ఇన్‌చార్జి తిప్పారపు లక్ష్మణ్ మాదిగ
- బాలాజీ నగర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ నాయకుల నిరాహార దీక్ష

నవతెలంగాణ - జవహర్ నగర్

ఎస్సీలలో ఏబీసీడీ వర్గీకరణ చేశాక గ్రూప్స్ పరీక్ష ఫలితాలు విడుదల చేయాలని ఎంజెఫ్ జాతీయ ఇన్‌చార్జి తిప్పారపు లక్ష్మణ్ మాదిగ అన్నారు. బుధవారం మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాల వద్ద ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శివకుమార్ మాదిగ అధ్యక్షతన నిరవధిక నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేంతవరకు గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, వివిధ పరీక్షా ఫలితాల విడుదల నిలిపివేయాలన్నారు. విడుదల చేసిన ఫలితాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పరీక్ష ఫలితాలను ఉపసంహరించకపోతే రేవంత్ రెడ్డికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. మాదిగ, ఉపకులాలకు అన్యాయం చేస్తే ఎమ్మార్పీఎస్ ఊరుకోదన్నారు. వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండా మాలలకు తలొగ్గి, మాదిగలకు, ఉపకులాలకు అన్యాయం చేసిన రేవంత్ రెడ్డికి మాదిగల సత్తా ఏంటో చూపిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రజా కళామండలి రాష్ట్ర అధ్యక్షులు జాన్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ కుమార్, జిల్లా కళామండలి అధ్యక్షులు గజ్జెల్లి రామచందర్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర సెక్రెటరీ కంది పెంటాచారి, మాజీ కార్పొరేటర్ గండి రామచందర్, ఏఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోళ్ల మల్లేష్, కొయ్యడ వెంకటేష్, జవహర్ నగర్ కన్వీనర్ కొమ్ము ఆనంద్, మేడ స్వామి, రామగిరి విజయశంకర్, ఆంజనేయులు, ఆశయ్య, ఎంజెఎఫ్ రాష్ట్ర నాయకులు మహంకాళి బిక్షపతి, బూడిద నరేందర్, జవహర్ నగర్ నాయకులు గాదరి స్వామి, శాగ వెంకటేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు గుర్రం కొమురయ్య, కొమ్ము శ్రీకాంత్, యాదగిరి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో శ్రీ చైతన్య విద్యా సంస్థ విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ - చర్లపల్లి

శ్రీ చైతన్య విద్యా సంస్థలు విద్యతో పాటు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి అన్ని రకాలుగా ప్రోత్సహిస్తుందన్ని ఏజీఎం మహ్మద్ నూరు అలీ అన్నారు. శ్రీ చైతన్య విద్యా సంస్థల అధినేత బీఎస్ రావు జ్ఞాపకార్థం నిర్వహించిన క్రీడల్లో నాచారం బ్రాంచ్ విద్యార్థులు ఆల్ రౌండర్ ప్రతిభను చాటుకున్నారు. శ్రీచైతన్య నారాయణ గూడ జోన్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియంలో జోనల్ స్పోర్ట్స్ మీట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో నాచారం బ్రాంచ్ విద్యార్థులు ఓవరాల్ చాంపియన్షిప్‌ను సొంతం చేసుకోవడం అభినందనీయ మని ఏజీఎం అన్నారు. విద్యార్థులకు క్రీడలూ ముఖ్యమేనన్నారు. ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ఇన్‌చార్జి మల్లికార్జున్ నాయుడు, జోనల్ కో ఆర్డినేటర్స్, ప్రిన్సిపాల్స్, పీఈటీలు పాల్గొన్నారు.

ఎల్‌ఆర్ఎస్ రిజిస్ట్రేషన్‌పై అవగాహన సదస్సు

- మార్చి 31వరకు చెల్లించే దరఖాస్తుదారులకు 25 శాతం డిస్కౌంట్
- ఎల్‌ఆర్ఎస్ చెల్లింపుతో ఆస్తుల విలువ పెరుగుతుందని వెల్లడి



నవతెలంగాణ- మేడ్చల్

ఎల్‌ఆర్ఎస్ రిజిస్ట్రేషన్‌పై రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో మేడ్చల్ పట్టణంలోని జిల్లా రిజిస్టర్ కార్యాలయంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు హాజరైన స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డీఐజీ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ 26 ఆగస్ట్ 2020 కంటే ముందు ఎల్‌ఆర్ఎస్ దరఖాస్తు చేసుకోని ప్లాట్ల యజమానులకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని అన్నారు. అనధికార లే ఔట్లలో అమ్మకాలు కాకుండా మిగిలిపోయిన ప్లాట్లకు ఎల్‌ఆర్ఎస్ కట్టుకొని అమ్ముకునే విధంగా ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు. ఎల్‌ఆర్ఎస్ కట్టడం ద్వారా ఆస్తుల విలువ విలువ పెరుగుతుందన్నారు. మార్చి 31వరకు చెల్లించే దరఖాస్తుదారులకు 25శాతం డిస్కౌంట్ కల్పిస్తున్నట్లు తెలిపారు. సదస్సుకు హాజరైన ప్రజలు, డాక్యుమెంట్ రైటర్ల సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా రిజిస్టర్ సిహెచ్.అశోక్ కుమార్, జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్లు, డాక్యుమెంట్ రైటర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల త్యాగాలు మరువలేనివి



నవతెలంగాణ-ఉప్పల్

భగత్ సింగ్, రాజుగురు, సుఖదేవ్‌ల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఎస్ఎఫ్ఐ మేడ్చ జిల్లా అధ్యక్షులు అవినాష్ అన్నారు. బుధవారం వారిని స్మరించుకుంటూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉప్పల్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.."భగత్‌సింగ్, రాజుగురు, సుఖదేవ్‌లు చూపిన త్యాగ మార్గం ఆదర్శప్రాయం అన్నారు. విద్యార్థుల హక్కుల కోసం, నాణ్యమైన విద్య అందుబాటులోకి రావడానికి వారి స్ఫూర్తిని అనుసరించాలన్నారు. స్ఎఫ్ఐ ఉప్పల్ మండల అధ్యక్షుడు సాయి, కార్యదర్శి శ్రీమాన్ మాట్లాడుతూ విద్యార్థుల హక్కుల పరిరక్షణకు, ప్రయివేటీకరణకు , వ్యాపారీకరణకు వ్యతిరేకంగా పోరాడేందుకు ఎస్ఎఫ్ఐ కట్టుబడి ఉంటుందన్నారు. విద్యార్థులు సామాజిక న్యాయం, లౌకికవాద సిద్ధాంతాలను పాటిస్తూ సమాజ మార్పునకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు భగత్, సహాయ కార్యదర్శి శ్యామ్, జిల్లా కమిటీ సభ్యులు మనీష్, ఉప్పల్ మండల కమిటీ సభ్యులు అజయ్, రాజేష్, గిరి, సాయి, రాకేష్,సాయి రామ్, రామచరణ్, ప్రణీత్, సాయి తేజ,జి.సంజయ్, సంజయ్, వర్షిత్, నీరజ్, సాను, అనిల్, పవన్ ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
11
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
గురువారం | మార్చి 13, 2025 | www.navatelangana.com

భవనంపై నుంచి పడి కార్మికుడు మృతి

- పేట్ బషీరాబాద్‌లో ఘటన

నవతెలంగాణ- పేట్ బషీరాబాద్

పేట్ బషీరాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలో భవన నిర్మాణ కార్మికుడు మృతి చెందిన ఘటన కొంపల్లిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భవన్ రజాక్ (వయస్సు 40 సంవత్సరాలు) అనే కార్మికుడు అమృత ప్రాజెక్టులో పనిచేస్తున్నాడు. మంగళవారం అమృత ప్రాజెక్ట్‌లో భవనం రెండవ అంతస్తు పైన ప్రమాదవ శాత్తు కిందపడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. తోటి సహచరులు హుటాహుటిన కొంపల్లిలోని ARKE హాస్పిటల్‌కు తీసుకు వెళ్లి చికిత్స పొందుతుండగా పరిస్థితి విషమించి మధ్యాహ్నం 1.20 గంటలకు మరణించినట్టు వైద్యులు నిర్ధారించారు. యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే తన భర్త చనిపోయాడని తాము అస్సాం నుంచి వలస వచ్చినట్టు భార్య పోలీసులకి ఫిర్యాదులో తెలిపింది. పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో భాగంగా బుధవారం అసెంబ్లీకి విచ్చేసిన బీఆర్ఎస్ అధినేత, శాసనసభ పక్ష నేత, కేసీఆర్‌ను బీఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కలిసి, పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న వారికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా.. కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన 42 మందికి సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన పదహారు లక్షల పదహారు వేల రూపాయల చెక్కులను అందజేశారు.



మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్, ఇతర శాసన సభ్యులతో కలిసి, బుధవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో కూకట్‌పల్లి శాసన సభ్యులు మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు..

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో హైదర్ నగర్ నుంచి బాల్ రెడ్డి, హనుమాన్ రెడ్డి ఆధ్వర్యంలో.. 50 మంది కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేండ్ల కాలంలో జరిగిన అభివృద్ధిని, కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన తర్వాత ఈ సంవత్సర కాలంలో జరుగుతున్న విధ్వంసాన్ని ప్రజలు గమనించారని తెలిపారు. మళ్లీ అభివృద్ధికే పట్టం కట్టాలన్న ఉద్దేశంతో.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నాయకత్వంలో కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని, శేరిలింగంపల్లి అభివృద్ధి కొరకు బీఆర్ఎస్‌లో చేరామన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరినవారు రాజేష్, నాగ రాజు, నగేష్, రవీందర్ శ్రీనివాస్ రెడ్డి, దొరబాబు, రవళి, దుర్గ భవాని తదితరులు పాల్గొన్నారు.



బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహన వర్క్‌షాప్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తించడం ప్రాణాలను కాపాడుతుందని జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ రెక్టర్ డాక్టర్ కె.విజయకుమార్ రెడ్డి అన్నారు. జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ సహకారంతో బుధవారం బ్రెస్ట్ క్యాన్సర్ పై జేఎన్‌టీయూహెచ్ అడ్మిషన్ బిల్డింగ్‌లోని గోల్డెన్ జూబ్లీ హాల్లో అవగాహన వర్క్ షాప్ విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్లోబల్ లీడర్‌షిప్ అవుట్‌రీచ్ అండ్ వెల్‌బీయింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆయనతో పాటు డాక్టర్ పి.రఘురామ్, డాక్టర్ టి.మాధవి కుమారి, రాయ్ నేషనల్ అవార్డు గ్రహీత, బ్రెస్ట్ డిసీజ్ సెంటర్ వ్యవస్థాపక డైరెక్టర్ కిమ్స్, బ్రెస్ట్ క్యాన్సర్ ఫౌండేషన్ అధినేత - ఉషాలక్ష్మిలు లాంఛనంగా ప్రారంభించారు. ఈ వర్క్‌షాప్‌కు జేఎన్టీయూహెచ్ ఎస్సీ, ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డాక్టర్ టి.మాధవి కుమారి సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా రెక్టర్ డాక్టర్ కె. విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా అధిక తీవ్రత కలిగిన చికిత్స అవసరం లేకుండా చేస్తుందన్నారు. కుటుంబ సహకారం ఎంతో ముఖ్యమని, తల్లి, భార్య, అక్కచెల్లెమ్మల ఆరోగ్యం కోసం పురుషులు బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్‌ను ప్రోత్సహించాలన్నారు. డాక్టర్ రఘు రామ్ మాట్లాడుతూ అవగాహన చాలా కీలకమని, మ్యామోగ్రఫీపై అపోహలు తొలగించేందుకు సరైన అవగాహన అవసరమన్నారు. 40 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళ సంవత్సరానికి ఒకసారి స్క్రీనింగ్ మ్యామోగ్రామ్ చేయించుకోవాలి అని సూచించారు. అంతేకాకుండా, "ఎబీసీఎస్ అప్ బ్రెస్ట్ క్యాన్సర్ లేదా బ్రెస్ట్ హెల్త్ మొబైల్ యాప్ గురించి ఆయన పరిచయం చేశారు. ఈ యాప్ 11 భారతీయ భాషల్లో బ్రెస్ట్ హెల్త్ సంబంధిత ముఖ్యమైన సమాచారం అందిస్తుందన్నారు. ఈ వర్క్‌షాప్‌కు విద్యార్థులు, అధ్యాపకులు, ఆరోగ్య సంరక్షణ నిపుణులు పెద్ద ఎత్తున హాజరై బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన, నివారణపై తమ భాగస్వామ్యాన్ని ప్రకటించారు.



'ప్రజలకు అన్ని విధాలా అండగా ఉంటా'



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలకు అన్ని విధాల అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ భరోసా ఇచ్చారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్‌లో ఆయన నివాస కార్యలయంలో బుధవారం నియోజకవర్గం ప్రజలను కలిసి వారి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలు, వినతి పత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కరించడా నికి కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




నవతెలంగాణ-సిటీబ్యూరో

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మేడ్చల్-మల్కాజిరి జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని విభాగాల్లో పనిచేసే అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగస్తులను సత్కరించి మెమొంటో ప్రశంస పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, లీగల్ ఆఫీసర్ చంద్రావతి, డీప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ శోభారాణి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, సీడబ్ల్యూసీ మెంబర్ ఎం. అర్చన, సీడీపీఓస్ మేడ్చల్ ప్రాజెక్టు శారద, కుత్బుల్లాపూర్ ప్రాజెక్టు రేణుక ఆల్వాల్ ప్రాజెక్టు స్వాతి, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ సభ్యులు సరిత, శ్వేత, కలెక్టర్ కాంప్లెక్స్‌లో అన్ని డిపార్టుమెంట్‌లలో పని చేసే మహిళా ఉద్యోగులు, అన్ని రంగాల్లో పని చేస్తున్న మహిళలు పాల్గొన్నారు.

కిడ్నీలను కాపాడుకుంటేనే మంచి భవిష్యత్తు

- సికింద్రాబాద్ కిమ్స్ హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ వీ.ఎస్.రెడ్డి
- నేడు అంతర్జాతీయ కిడ్నీ దినోత్సవం



నవతెలంగాణ-సిటీబ్యూరో

"భారతదేశంలో ముఖ్యంగా దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి గణనీయంగా పెరుగుతోంది. గణాంకాల ప్రకారం, సగటున ప్రతి 100 మంది భారతీయుల్లో 16 మందికి, ముఖ్యంగా ప్రతి వెయ్యి మంది పిల్లల్లో 1 నుంచి 10 మందికి దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి ఉన్నట్టు అంచనా వేయబడింది. మూత్రపిండ వ్యాధుల ప్రారంభ దశల్లో లక్షణాల్లేకుండా లేదా స్వల్ప లక్షణాలతో మెల్లగా మొదలవుతాయి. అందువల్ల వీటిని త్వరగా గుర్తించడం అత్యంత కీలకం" అని డాక్టర్ వీ.ఎస్.రెడ్డి, సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ కిమ్స్ హాస్పిటల్స్, సికింద్రాబాద్ వారు తెలిపారు. నేడు ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా పలు విషయాలను వెల్లడించారు. ముందస్తుగా గుర్తించడం ద్వారా వ్యాధి తీవ్రతను తగ్గించడానికి, లేదా పూర్తిగా నివారించడానికి అవకాశం ఉంటుందనీ, ప్రారంభ దశలో చికిత్సను చేయడం మరింత ప్రభావవంతంగా ఉంటుందని తెలిపారు. మధుమేహం, రక్తపోటు, ఊబకాయం వంటి జబ్బులు ఉన్నవారు తమ మూత్రపిండాల ఆరోగ్యాన్ని పర్యవేక్షించేందుకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకుంటే భవిష్యత్‌లో కిడ్నీ వ్యాధి ద్వారా తలెత్తే మానసిక ఒత్తిడి, ఆర్థిక భారాన్ని కూడా తగ్గించడంలో సహాయ పడుతుంది అని తెలిపారు. అలాగే నెలలు నిండ కుండా జన్మిం చిన పిల్లలు, తరచుగా మూత్ర ద్వారంలో ఇన్ఫెక్షన్లతో బాధపడే పిల్లలు, మూత్ర పరీక్షలు లేదా మూత్రపిండ స్కాన్లలో తేడాలు ఉన్నవారు, కుటుంబంలో మూత్రపిండ వ్యాధిగ్రస్తులు ఉన్నవారు, వెంటనే చిన్న పిల్లల వైద్యనిపు ణులను లేదా కిడ్నీ వైద్యనిపుణులును సంప్రదించి అవసరమైన పరీక్షలు చేయించుకోవాలనీ, ఇది మూత్రపిం డ వ్యాధులను ముందుగానే గుర్తించి సమయానికి చికిత్స చేసేందుకు తోడ్పడుతుంది అని పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో స్వయం చికిత్స, డాక్టర్ సూచించని అనేక మందుల తీసుకోవడం, అనారోగ్యకరమైన జీవనశైలి వల్ల అన్ని వయస్సుల వారు మూత్రపిండ వ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు. క్రమం తప్పకుండా కిడ్నీ వైద్యుల సూచన మేరకు పరీక్షలు చేయించుకోవడం, కిడ్నీ వ్యాధుల పట్ల అవగాహన పెంపొందించుకోవడం ద్వారా మూత్రపిండ వ్యాధులను అరికట్టగలం అని పేర్కొన్నారు.

ఇంజినీరింగ్ కార్మికులకు వేతన ఒప్పందం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

గాంధీనగర్ ఇండ్రస్ట్ ఏరియాలోని గల ఆర్ అండ్ డి ఇంజనీరింగ్ కంపెనీలో నూతన ఒప్పందం చేయడం జరిగింది. గతంలో ఐదు అగ్రిమెంట్ చేసినటువంటి కంపెనీలో ఐదగ్రిమెంట్లకు గాను రూ.6400 చేయటం జరిగింది. ఇప్పుడు నూతనంగా మదన గౌడ్ నాయకత్వంలో రూ.7700 ప్యాకేజీ, నైట్ షిఫ్ట్ అలౌన్స్ రూ.40, బి షిప్టు అలౌన్స్ రూ.40 శాలరీ అడ్వాన్స్, పాతది రూ.6,000 దానిని 8,000లకు పెంచారు. అదే విధంగా కార్మికుడు ఓటీ చేసినప్పుడు గ్రాస్ పేమెంట్ మీద ఇప్పిం చడం జరిగింది. సంవత్సరానికి ఒక జత లాగా మూడు సంవత్సరాలకు గాను మూడు జతలు షూస్, డ్రస్సు ఒక సంవత్సరానికి రెండు జతలు, మూడు సంవత్సరాల క్రితం 6 జతలు, మొత్తం ప్యాకేజీ కింద రూ .7780 అంటే ఐదు సంవత్సరాల మీద కూడా కొత్తగా పెరిగినటువంటి అమౌంట్. రూ.1380 ఆ కంపెనీలు మదన గౌడ్ యాజమాన్యం వారితో పలుమార్లుగా మాట్లాడి కార్మికులకు స్మాల్ ఇండస్ట్రీలో మొట్టమొదటిసారిగా ఒక మంచి అగ్రిమెంట్ చేయడం జరిగింది. ఈ అగ్రిమెంట్ గాను కార్మికులందరూ ఎంతో ఉత్సాహంతో మదన్ గౌడ్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ అగ్రిమెంటు గాంధీనగర్ లో మంచి అగ్రిమెంట్.. సుమారుగా 25 సంవత్సరాల నుంచి నడుస్తున్న ఇండ్రస్ట్ ఏరియాలో మొట్టమొదటిసారిగా రూ.7780 ప్యాకేజీ అనేది ఇదే మొదటిసారి కాబట్టి కార్మికులు అభినందనలు తెలపడం జరిగింది. ఈ అగ్రిమెంట్లో పాల్గొన్న కార్మిక నాయకులు అడ్వైజర్ ఎం మదన్ గౌడ్ , యూనియన్ ప్రెసిడెంట్ సుమిత్ సింగ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ కే సుభాష్ , కె .రాంబాబు అదే విధంగా యూనియన్ కార్యవర్గం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ టి దేవేందర్ సింగ్ కార్యవర్గ సభ్యులు.


డ్రయినేజీ సమస్యను పరిష్కరించండి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని లక్ష్మీ గంగా కాలనీలో నెలకొన్న డ్రయినేజీ సమస్యను వెంటనే పరిష్కరించి ప్రజల ఇబ్బందులు తొలగిం చాలని బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం భరత్ సింహారెడ్డి లక్ష్మీ గంగా ఎంక్లేవ్‌లో కాలనీ వాసులతో కలిసి కాలనీలో పర్యటించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత వాటర్ వర్క్స్ అధికారులకు సమస్యను వివరించారు. గత సంవత్సర కాలం నుంచి కనీసం ఒక డ్రయినేజీ పైప్ లైన్ కూడా మంజూరు చేయక పోగా, కనీసం మరమ్మత్తు చేసే ప్రయత్నం చేయడం లేదన్నారు. గత కొన్ని రోజులుగా డ్రయినేజీ సమస్యలు తలెత్తుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని, తాగునీటిలో డ్రయినేజీ నీరు కలిసి కలుషితమై ప్రజలు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, కె.హరి దాస్, కె.సతీష్, కె.కృష్ణ, కె.శ్రీనివాస్, రమణా రెడ్డి, వేణుగోపాల్, ఏ.వి.ఎన్ రెడ్డి, పాల్గొన్నారు.

శ్రీవిజయదుర్గ ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కేపీహెచ్‌బీ కాలనీ ఆరో ఫేస్‌లో వెలసిన శ్రీ విజయ దుర్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో.. బుధవారం శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి, శ్రీ దక్షిణామూర్తి వార్ల దివ్య విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం అఖిల భారత హనుమద్దీక్ష పీఠాధిపతులు దుర్గాప్రసాద్ వారి సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ హెూమం, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం స్వామి వార్లను దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలం దరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. అనంతరం అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు విజయ్ కుమార్ చౌదరి, రామారావు, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ప్రవీణ్, అప్పారావు, శివ చౌదరి, నలినికాంత్, రమణ, పాల్గొన్నారు.

శివాలయం శుద్ధి కార్యక్రమంలో కాంతారావు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కుత్బుల్లాపూర్ పరిధిలోని, గాంధీ నగర్ శ్రీ రామలింగేశ్వర, శ్రీ ఆంజనేయ స్వామి దేవాల యంలో, సోమవారం తెల్లవారు జామున దుండుగులు, పాదరక్షలతో ఆలయంలోకి ప్రవేశించి స్వామి వారి ఆభరణాలను దొంగిలించిన అంశంపై, బీజేపీ కూకట్‌పల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాదరక్షలతో ఆలయంలోకి ప్రవేశం చడం హిందువుల మనోభావాలను దెబ్బ తీసే ప్రయత్నమేనని, ఆలయ శుద్ధి కార్యక్రమం చేపట్టారు. అనంతరం భారతీయ జనతా పార్టీ మేడ్చల్ అర్బన్ జిల్లా కన్వీనర్ మల్లారెడ్డితో కలిసి, శివాభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ భద్రతా చర్యల్లో భాగంగా, చుట్టూ సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ ఇకనైనా హిందువులు సంఘటితం కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు నందనం దివాకర్, పద్మయ్య, శ్రీనివాస్ గౌడ్, శంకర్ రెడ్డి, వేణు, గోపాల్ పలువురు హిందూ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారికి పింఛన్ అందించాలి..



- సీపీఐ(ఎం) నాయకులు ఎం లక్ష్మమ్మ
- బండ్లగూడ ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-ధూల్ పేట్

అర్హులైన వారికి పించన్ లు వెంటనే అందించాలని సీపీఐ(ఎం) పార్టీ నాయకులు ఎం లక్ష్మమ్మ డిమాండ్ చేశారు. గడిచిన వారం రోజులుగా సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఉప్పుగూడ డివిజన్లో, స్థానిక సమస్యల పై సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో చాలామంది పింఛన్ల సమస్యలు ముందుకు తీసుకువచ్చారని సీపీఐ(ఎం) పార్టీ బృందం సౌత్ కమిటీ ఆధ్వర్యంలో బండ్లగూడ ఎమ్మార్వోను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అమే మాట్లాడుతూ.. డివిజన్ లో అర్హులైన చాలా మంది పించన్లకై అప్లై చేసిన, కొందరికి సాంక్షన్ కాలేదని, వచ్చే వారికి సరైన సమయంలో రావడం లేదని పలు సమస్యలను పార్టీ బృందం దృష్టికి తీసుకువచ్చారన్నారు. బండ్లగూడ మండల పరిధిలో గడిచిన నాలుగైదు ఏళ్లుగా పింఛన్ల దరఖాస్తు పెట్టుకున్న వారికి నేటికీ పెన్షన్ సాంక్షన్ కాలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగ్లో ఉన్న పింఛన్లను వెంటనే ,సాంక్షన్ చేయాలని కోరారు. వెంటనే రెవెన్యూ అధికారి ఎమ్మార్వో స్పందించి మాట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి క్లియరెన్స్ రాగానే పెండింగ్లో ఉన్న పించను దారులందరికి పింఛన్ సాంక్షన్ అవుతయన్నారు. అప్పటివరకు ఓపిక పట్టాలని, సైట్ ఓపెన్ అయిన వెంటనే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ కవిత, ఎం జ్యోతి, ఎల్ కోటయ్య ,ఏ కృష్ణ, ఉప్పుగూడ శాఖ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

పాత నేరస్తుడు శంకర్ నాయక్ అరెస్ట్



- 11 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం
- తెలంగాణా, ఏపీ రాష్ట్రాల్లో 70 కేసుల్లో నిందితుడు..

నవతెలంగాణ-ఓయూ

వలు పోలీస్ స్టేషన్‌ల పరిధిలల్లో చోరీలు చేసి తప్పించుకొని తిరుగుతున్న పాత నేరస్థుడు రత్‌లావత్ శంకర్ నాయక్‌ను ఓయూ పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి రూ.9 లక్షల విలువజేసే బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం ఓయూ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుడి వివరాలను ఈస్ట్ జోన్ డీసీపీ డా. బి. బాలస్వామి, జోన్ అడిషనల్ డీసీపీ నర్సయ్య. ఇన్‌స్పెక్టర్ ఎన్. రాజేంద్ర నాయక్‌లు వెల్లడించారు. నాగర్ కర్నూల్ జిల్లా నాగర్‌లబండ తండా, తూంకుంటకు చెందిన రత్‌లావత్ శంకర్ నాయక్ బిఫార్మసీ చేసి తనకు ఉద్యోగంతో వచ్చే జీతం సరిపోక చోరీల బాటపట్టాడు. చెడు వ్యసనాలకు అలవాటు పడ్డాడు. తాళాలు వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేసుకొని రాత్రి సమయాల్లో తాళాలు పగులగొట్టి చోరి చేసి వచ్చిన డబ్బుతో జల్సాలకు ఖర్చు చేస్తుంటాడు. ఈ క్రమంలో ఈ నెల 2న, హబ్సిగూడ స్ట్రీట్ నెం.3లో తాళాలు వేసి ఉన్న ఇంటిని టార్గెట్ చేసి ఇనుప రాడ్ తల్ తాళాలు పగులగొట్టి ఇంట్లో ఉన్న విలువైన బంగారు వస్తువులను చోరి చేసి పారిపోయాడు. దీంతో బాధితుడి ఫిర్యాదుతో ఓయూ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు మొదలుపెట్టారు. ఈక్రమంలో ఎల్బీనగర్‌లో బుధవారం నిందితుడు శంకర్ నాయక్‌ను అరెస్టు చేసి అతని వద్ద నుంచి 11 తులాల బంగారం వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. కాగా ఇతను తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో 70 కేసుల్లో నిందితుడుగా ఉన్నాడు. మియాపూర్, పటాన్‌చెరు, ఓయూ పోలీస్ స్టేషన్ పరిధిలల్లో ఇటీవల చోరీలు చేశాడు. శంకర్ నాయక్‌తో పాటు మరో నేరస్తుడైన రేగుంట రాజశేఖర్‌ను కూడా అరెస్టు చేశారు. ఏసీపీ జగన్ పర్య వేక్షణలో ఇన్స్‌స్పెక్టర్ రాజేంద్రనాయక్, క్రైం ఎస్సై యాసిన్ షరీఫ్, ఏఎస్సై ఈశ్వర్ క్రైం బృందం ఈ కేసును ఛేదించారు. వీరిని డీసీపీ బాలస్వామి అభినందించారు.

క్రీడలు నైపుణ్యాలను వెలికి తీస్తాయి



- ప్రిన్సిపాల్ ప్రొ.రాం ప్రసాద్

నవతెలంగాణ-ఓయూ

క్రీడలు వ్యక్తుల్లో దాగివున్న నైపుణ్యాలను వెలికి తీసే ఫిట్‌నెస్‌ను పెంపొందిస్తాయాని ఓయూ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. ఎస్.రాం ప్రసాద్ అన్నారు. బుధవారం ఓయూ న్యాయ విద్యార్థుల ఆధ్వర్యంలో డుసిమస్-2025లో కార్యక్రమంలో భాగంగా న్యాయ కళాశాలలో చెస్, క్విజ్ పోటీలను ప్రిన్సిపాల్ ప్రొ.రాం ప్రసాద్ ప్రారంభించారు. ఈ చెస్, క్విజ్ పోటీల్లో నగరంలోని పలులా కళాశాలాల విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో నిర్వహకులు గోపి, క్రాంతి, పరశురాం, రోహిన్, తేజ్ దీప్, భవ్య, సూచరిత, పాండు, మహేష్, రవీందర్, శివ, అరుద్రాక్షి విద్యార్థులు పాల్గొన్నారు.



మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని సాయినగర్ కాలనికి చెందిన అడ్వకేట్ రుద్ర రాజ్ కుమార్ ఇంటర్ మీడియేట్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్‌గా ఎన్నికైన సందర్భంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ బండారి మనోహర్, నాయకులు రాము గౌడ్, గిరి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ- బడంగ్‌పేట్

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

12

గురువారం | మార్చి 13, 2025 | www.navatelangana.com

ఓయూలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-ఓయూ

శాంతియుతంగా నిరసన చేసుకునే హక్కును హరిస్తూ ఎంఎస్ఎఫ్ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట మాదిగ విద్యార్థులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ప్రజాపాలనని చెప్పుతూ గత ప్రభుత్వంలో కూడా లేనంత నియంత పోకడలను అనుసరిస్తున్న రేవంత్ రెడ్డికి మాదిగ జాతి త్వరలోనే బుద్ధి చెబుతుందన్నారు.

నా భర్త మృతికి కారకులను గుర్తించండి



- బాధిత మహిళ శ్రీలత

నవతెలంగాణ-బంజారాహిల్స్

నా భర్త మృతి వెనుక ఉన్న ముసుగు దొంగలను గుర్తించి తనకు న్యాయం చేయాలని బాధిత మహిళ శ్రీలత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కుటుంబ కలహాలతోనే తన భర్త బాలరాజును హత్య చేశారన్న అనుమానాలను వ్యక్తం చేశారు. తన మామకు చెందిన ఎకరం మూడు గుంటల భూమిని తమ ఆడబిడ్డల పేర్లపై బదిలీ చేయడంతో వివాదం తలెత్తినట్టు చెప్పారు. తన భర్తకు తెలియకుండా జరిగిన ఈ విషయంపై ముగ్గురు ఆడబిడ్డలను వారి భర్తలను నిలదీయడంతో ఆగ్రహానికి గురైన వారు దాడి చేసి హత్య చేసి ఉంటారని ఫిర్యాదు చేశారు. అయిన పోలీసులు పట్టించుకోలేదని వాపోయా రు. విద్యుత్ షాక్‌తోనే తన భర్త మరణించాడని పోలీసులు చెబుతు న్నారని ఆవేధన వ్యక్తం చేసింది. తన భర్త కరెంటు షాట్‌తో చావలేదని ఒకవేళ చనిపోతే మృతదేహం ఆ ప్రాంతం నుంచి రెండు కిలోమీటర్ల దూరం ఎలా వెళ్లిందని పలువురిపై అనుమానలు వ్యక్తం చేశారు. తాను అనుమానాలు వ్యక్తం చేస్తున్న వ్యక్తులను కనీసం విచారించలేదని ఆరోపించారు. ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం చేశారన్నారు. పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన చేసిన అనంతరం ఎఫ్ఐఆర్ నమోదు చేశారని పేర్కొన్నారు. మరణం వెనుక అనేక అనుమానాలు ఉన్నాయని విద్యుత్ షాక్ తగిలేటట్టు చేసి అనంతరం తన భర్తను సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న మరొక వెంచర్లో దాడి చేశారని ఫోన్లో తనకు సమాచారం ఇచ్చారని తెలిపింది. తన వాంగ్మూలం తీసుకొన్న సమయంలో కూడా ముగ్గురు ముసుగు దొంగలు తనపై దాడి చేశారని చెప్పినా పోలీసులు ఆ దిశగా విచారణ జరపలేదని ఆరోపించారు. రెండు ఏండ్లుగా తనకు న్యాయం చేయాలని పోలీసు ఉన్నతాధికారుల చుట్టూ తిరుగుతున్న ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని విలపించింది. మహిళలకు న్యాయం చేస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పరిస్థితిపై దృష్టి సారించి దాడి చేసి భర్త మృతికి కారణమైన వారిని శిక్షించడంతోపాటు తనకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేసింది.

20 శాతం జనాభాకు కిడ్నీ సమస్యలు..!

- హై బీపీ, షుగర్, జీవన విధానంలో మార్పులు, పెయిన్ కిల్లర్స్ ఎక్కువగా వాడటం ముఖ్య కారణం
- అవగాహన పెంచుకుని జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యుల సూచన
- నేడు వరల్డ్ కిడ్నీ డే



నవతెలంగాణ-సిటీబ్యూరో

కిడ్నీలు ఉండేవి పిడికెడంతే అయినా.. చేసే పనులు మహా గొప్పవి. ఇవి బాగుంటేనే మనం బాగుంటాం. కిడ్నీల ముఖ్యమైన పని రక్తాన్ని శుద్ధి చేయటం. ఇవి రోజుకు సుమారు 150 లీటర్ల రక్తాన్ని వడపోస్తూ దాదాపు 2 లీటర్ల మూత్రాన్ని తయారు చేస్తాయి. విటమిన్ 'డీ' ని కూడా ప్రేరేపించి ఎముక పుష్టికి, ఎరితోపాయిటిన్‌ను ఉత్పత్తి చేస్తూ హిమోగ్లోబిన్, రక్తకణాల తయారీలో పాలు పంచుకుంటాయి. ఒంట్లో ద్రవాలను, రక్తంలో సోడియం, పొటాషియం వంటి ఎలక్ట్రోలైట్ల మోతాదులను తగు స్థాయిలో ఉండేలా చేస్తాయి. రోజురోజుకూ కిడ్నీ బాధితులు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. కిడ్నీ వ్యాధులకు హై బీపీ, షుగర్, జీవన విధానంలో మార్పులు, పెయిన్ కిల్లర్స్ ఎక్కువగా వాడటం ప్రధానమైన కారణాలుగా తెలుస్తోంది. అలాగే శరీరంలో వేరే అవయవాల పనితీరు దెబ్బతిన్నప్పుడు కూడా ఆ ప్రభావం కిడ్నీ మీద పడి కిడ్నీ వైఫల్యానికి కూడా దారి తీస్తుంది. నేడు వరల్డ్ కిడ్నీ డే సందర్భంగా ప్రత్యేక కథనం.

రాష్ట్రంలో 20శాతం మందికి సమస్యలు

ప్రపంచవ్యాప్తంగా కిడ్నీ జబ్బుతో బాధపడే వారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతున్నట్టు నివేదికలు చెబుతున్నాయి. మన దేశంలో ప్రతి 10 మందిలో ఒకరు దీర్ఘకాల కిడ్నీ జబ్బు (క్రానిక్ కిడ్నీ డిసీజ్) బారిన పడితే.. తెలంగాణలో 20శాతం జనాభా దీర్ఘకాల కిడ్నీ జబ్బులకు గురవుతోంది. ప్రతి ఏటా దేశవ్యాప్తంగా దాదాపు 5 లక్షల మందికిపైగా ప్రజలు డయాలసిస్ స్థితికి చేరుకుంటున్నారు. చాలా మందికి దీనిపై అవగాహన లేకపోవడం వల్ల చివరి దశకు చేరుకునేంత వరకూ సమస్యను గుర్తించలేకపోతున్నారు. ఇది చివరికి కిడ్నీ వైఫల్యానికి దారి తీస్తోంది. దీంతో గత్యంతరం లేక ఎంతోమంది డయాలసిస్ చేయించుకోవాల్సి వస్తుంది. పరిస్థితి అంతవరకూ రాకుండా ముందు నుంచే అవగాహనా పెంచుకుని, తగు జాగ్రత్తలు తీసుకోవటం అత్యవసరమని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

అవగాహన కోసం కిడ్నీ డే

ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఏటా మార్చి రెండో గురువారం వరల్డ్ కిడ్నీ డే గా నిర్వహిస్తున్నారు. ఈసారి మార్చి 13వ తేదీన "వరల్డ్ కిడ్నీ డే". ఏడాదికో థీమ్ తో ఈ డే ని సెలెబ్రేట్ చేస్తుంటారు. ఈ ఏడాది థీమ్ ఏంటంటే.. "మీ కిడ్నీలు బాగానే ఉన్నాయా..? వెంటనే పరీక్షించుకోండి" అని ప్రపంచ కిడ్నీ దినం నినదిస్తోంది.

వ్యాధి లక్షణాలు ఇలా..

కిడ్నీ జబ్బు తొలి దశలో పెద్దగా లక్షణాలేవీ కనిపించవు. ముదురుతూ వస్తున్న కొద్దీ కొన్ని సంకేతాలు కనిపిస్తుంటాయి. ముందుగా గుర్తిస్తే జబ్బు తీవ్రం కాకుండా చూసుకోవచ్చు. ఆకలి మందగించటం, వికారం, వాంతులు, ఆయాసం, కాళ్ల వాపు, ముఖం ఉబ్బటం, మూత్రంలో మార్పులు, చర్మం పొడి, దురద వంటికి ఈ వ్యాధికి గల కారణాలుగా చెప్పొచ్చు.

వ్యాధి నిర్ధారణ

కంప్లీట్ యూరిన్ ఎక్సమినేషన్ టెస్ట్, ఎస్టిమేటెడ్ గ్లోమెరులర్ ఫిల్ట్రేషన్ రేట్, రక్త పరీక్ష (సీరం క్రియాటినిన్) ద్వారా కిడ్నీ వ్యాధిని గుర్తించవచ్చు. కిడ్నీ వ్యాధుల్లోనూ పలు రకాలు ఉన్నాయి. అన్ని కిడ్నీ వ్యాధులకు డయాలసిస్ అవసరం ఉండదు. రోగులు కూడా ప్రారంభ దశలోనే గుర్తిస్తే ఆహార మార్పులు, మందులు, జీవనశైలి మార్పులతో వ్యాధిని నివారించవచ్చు. వ్యాధి తీవ్రమైతే డయాలసిస్ అవసరం రావచ్చు. ఈ వ్యాధి జీవక్రియలపై తీవ్ర ప్రభావం చూపుతున్నందున నెఫ్రాలజిస్ట్ సూచనల ప్రకారం ఆహార అలవాట్లను మార్పు చేసుకోవాల్సి ఉంటుందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

వ్యాధి నివారణకు తలో చేయి కలుపుదాం

డాక్టర్ సింధు కాజా, కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ అండ్ ట్రాన్స్‌ప్లాంట్ ఫిజిషియన్ రెనోవా సెంచరీ హాస్పిటల్స్, బంజారాహిల్స్

ప్రపంచ కిడ్నీ దినోత్సవం రోజున, కిడ్నీ వ్యాధి రాకుండా, వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించేందుకు, వ్యాధి గురించి అవగాహన కల్పించేందుకు తలో చేయి కలుపుదాం. కిడ్నీలో ఆరోగ్యంగా ఉండాలంటే మధుమేహం, అధిక రక్తపోటును అదుపులో ఉంచుకోవాలి. తగినంత నీరు తాగాలి. నొప్పి నివారణ మాత్రలను అవసరమైతేనే వేసుకోవాలి. చీటికి మాటికి దీర్ఘకాలం వేసుకుంటే కిడ్నీలు దెబ్బతినొచ్చు. బరువును అదుపులో ఉంచుకోవాలి. మద్యం, ధూమపానం అలవాట్లను మానుకోవాలి. రక్తంలో కొలెస్ట్రాల్ పెరగకుండా చూసుకోవాలి. రక్తహీనత తలెత్తకుండా చూసుకోవాలి. మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలి.

వ్యాధి నివారణకు తలో చేయి కలుపుదాం...

డాక్టర్ సింధు కాజా, కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ అండ్ ట్రాన్స్‌ప్లాంట్ ఫిజిషియన్ రెనోవా సెంచరీ హాస్పిటల్స్, బంజారాహిల్స్



ప్రపంచ కిడ్నీ దినోత్సవం రోజున, కిడ్నీ వ్యాధి రాకుండా, వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించేందుకు, వ్యాధి గురించి అవగాహన కల్పించేందుకు తలో చేయి కలుపుదాం. కిడ్నీలో ఆరోగ్యంగా ఉండాలంటే మధుమేహం, అధిక రక్తపోటును అదుపులో ఉంచుకోవాలి. తగినంత నీరు తాగాలి. నొప్పి నివారణ మాత్రలను అవసరమైతేనే వేసుకోవాలి. చీటికి మాటికి దీర్ఘకాలం వేసుకుంటే కిడ్నీలు దెబ్బతినొచ్చు. బరువును అదుపులో ఉంచుకోవాలి. మద్యం, ధూమపానం అలవాట్లను మానుకోవాలి. రక్తంలో కొలెస్ట్రాల్ పెరగకుండా చూసుకోవాలి. రక్తహీనత తలెత్తకుండా చూసుకోవాలి. మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలి.

వ్యాయామం ద్వారా కిడ్నీ సురక్షితం

- యురాలజిస్టు అండ్ సీనియర్ కాన్సల్టెంట్, ఆండ్రోలాజిస్టు డా.పూల నవీన్ కుమార్



నవతెలంగాణ-ఓయూ

మారుతున్న మానవుల జీవన శైలి, ఆహారపుఅలవాట్లు, కనీస వ్యాయామం లేకపోవడం, నిత్యం శరీరానికి తగినంత నీటి ఇవ్వకపోవడంతో అనేక అనారోగ్య సమస్యలు ప్రజలు ఎదుర్కొంటునరాని రిత్విక్ కిడ్నీ సెంటర్ అండ్ ఆండ్రో కేర్ సీనియర్ కన్సల్టెంట్ యురాలజిస్టు అండ్ ఆండ్రలోజిస్టు డా.పూల.నవీన్ కుమార్ పేర్కొన్నారు. ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా ఆయన తన అనుభవాలను నవతెలంగాణతో పంచుకున్నారు. ఈ ఏదాది థీమ్ మీ కిడ్నీలు ఆరోగ్యకరమా! కిడ్నీల ఆరోగ్యం గురించి తెలుసుకోండి, కిడ్నీలు ఆరోగ్యాంగా ఉంచుకొండి అంటు కిడ్నీ ఆరోగ్యం గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్టు చెప్పారు. ఈ ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా కిడ్నీ స్టోన్స్, ప్రొస్టేట్ సమస్యలు, యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్, క్రానిక్ కిడ్నీ వ్యాధులు, జెనిటో-యూరినరీ క్యాన్సర్ వంటి కిడ్నీ వ్యాధుల ప్రమాద కారకాల గురించి తాము ప్రజలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు. సాధారణ వ్యాయామాలు, తగినంత నీరు తీసుకోవడం, మద్యపానం, ధూమపానం మానేయడం వంటి జీవనశైలి మార్పుల గురించి అవగాహన కల్పించటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. రిత్విక్ కిడ్నీ సెంటర్ అండ్ ఆండ్రో కేర్ హాస్పిటర్ యూరాలజీ విభాగాలు అనుభవజ్ఞులైన వైద్యులతో పాటు ఇతర సహాయక విభాగాలను కలిగి ఉందని తెలిపారు. మూత్రపిండంలోని రాళ్ళు, ప్రోస్టేట్ సమస్యలు, సర్జరీల కోసం నేడు అధునాతన హోల్మియం లేజర్ పరికరాలు అందుబాటులోకి వచ్చాయి అని సూచించారు. దీర్ఘకాలిక వ్యాధి (సీకేడీ) యా చికిత్స (లైవ్, కడావం) సౌకర్యం కలదన్నారు. డయాబెటిక్, హైపర్టెన్సివ్, ఇతర రోగులు, మూత్రపిండాల ఆరోగ్య సమస్యలను ముందస్తుగా గుర్తించడం కోసం 'కిడ్నీ హెల్త్ ప్యాకేజీ' చేయించుకోవాలని అయిన సూచించారు. ఈ సందర్భంగా, అందరికీ అందుబాటులో ఉండేలా రూ.999 తో సమగ్ర 'కిడ్నీ హెల్త్ ప్యాకేజీని ప్రారంభిస్తున్నట్టు అయిన చెప్పారు. స్థానికులు, కిడ్నీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నా వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

ఆహారపుఅలవాట్లు ప్రధానం అని, 40 ఏండ్లు దాటాక, నిత్యం హెల్త్ చేకాఫ్ అవసరం ఎంతైనా ఉందన్నారు.

ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-బేగంపేట్

పద్మారావు నగర్‌లోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక పూజలలో మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. మంగళవారం ఆలయంలో చోరీ జరిగిన నేపథ్యంలో బుధవారం వేద పండితుల సూచనల మేరకు శాస్త్రోక్తంగా ఆలయ సంప్రోక్షణ, అమ్మవారికి అభిషేకం, పంచ హారతులు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజలలో ఆయన అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు. ఈ పూజలలో ఏసీపీ జైపాల్ రెడ్డి, చిలకలగూడ సీఐ అనుదీప్, డీఐ రమేష్ గౌడ్, పద్మారావు నగర్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, ఆలయ నిర్వాహకులు సాయిరాం చారి, హరి చారి, నాయకులు ఏసూరి మహేష్, లక్ష్మీపతి, ప్రేమ్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, రమణ, మహేందర్ గౌడ్, కుమార్ యాదవ్, ముక్కా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై సాధారణ సమావేశం



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని కాలనీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై బుధవారం బోర్డ్ కార్యాలయంలో బోర్డు సాధారణ సమావేశం బోర్డు అధ్యక్షులు బ్రిగేడియర్ నుంజేశ్వర అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే శ్రీగణేష్, సీఈఓ మధుకర్ నాయక్, డిప్యూటీ సీఈవో పల్లవి, నూతనంగా ఎన్నికైన సివిల్ బోర్డు మెంబర్ బానుక నర్మదా మల్లికార్జున్ పాల్గొని పలు అభివృద్ధి పనులపై చర్చించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సాయిబాబా నగర్, 108 బజార్, చిన్న కమేలా, సెంట్రల్ బస్ట్రీ ప్రాంతాలలో సరైన రోడ్‌లు, మంచినీటి సౌకర్యం, బోర్వెల్ లేవని కనీసం మరుగుదొడ్ల సౌకర్యం కూడా లేదని ఎమ్మెల్యే బోర్డు సమావేశంలో లేవనెత్తారు. తాను ఎమ్మెల్యే కాకముందు నుంచి పోరాడుతున్న ఇప్పటికీ ఈ సమస్యలు అలాగే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఫండ్స్ నుంచి నిధులు కేటాయిస్తే పనులు పూర్తి చేస్తామని అంటున్నారని, కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న భూములలో పనులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించడానికి నిబంధనలు ఒప్పుకోవని ఎమ్మెల్యే అన్నారు. కంటోన్మెంట్ ఫండ్స్‌లోనే ఈ పనులకు ప్రయారిటీ కల్పించాలని ఆయా ప్రాంతాల్లో తక్షణమే టాయిలెట్లు నిర్మించాలని ఎమ్మెల్యే కోరారు. కేంద్ర ప్రభుత్వం నుంచి కంటోన్మెంట్ బోర్డుకి రావలసిన రూ.900 కోట్ల సర్వీస్ ఛార్జ్‌లో క్యాలిక్యులేషన్ మిస్టేక్స్ ఉన్నాయన్న పేరుతో మొత్తం నిధులను ఆపడం సరికాదన్నారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాకపోవడం, కేంద్రం కంటోన్మెంట్‌కు ఎలాంటి అభివృద్ధి నిధులు కేటాయించకపోవడంతో కేవలం కంటోన్మెంట్‌కు వచ్చే రెవెన్యూ మీద ఆధారపడడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ధోబి ఘాట్ స్థలంలో నిర్మించ తలపెట్టిన స్పోర్ట్స్ కాంప్లెక్స్ కోసం అవసరం అయినా ఎంఓయూ పైన ఆయన చర్చించారు. నామినేటెడ్ సభ్యురాలు నర్మదా ఇంకా అధికారులు ఆడివేడిగా చర్చించారు.

రాజ్యాంగాన్ని కాపాడితే.. దేశ రక్షణ సులభం

- రాజ్యాంగాన్ని మార్చే కుట్రను అడ్డుకుంటాం
- ఏప్రిల్ 14 నుంచి రాజ్యాంగ హక్కుల రక్షణ కోసం అవగాహన రథయాత్ర
- డా. బీఆర్ అంబేడ్కర్ జాతీయ ఎస్సీ, ఎస్టీ ఫెడరేషన్



నవతెలంగాణ-బంజారాహిల్స్

రాజ్యాంగాన్ని కాపాడితే దేశ రక్షణ సులభమనీ, 14 ఏప్రిల్ నుంచి దక్షిణ భారత రాజ్యాంగ హక్కుల రక్షణ కోసం అవగాహన రథయాత్ర చేపట్టనున్నట్టు డా. బీఆర్ అంబేడ్కర్ జాతీయ ఎస్సీ, ఎస్టీ ఫెడరేషన్, ఆల్ ఇండియా డిఫెన్స్ ఎస్టాబ్లిమెంట్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు తెలియజేస్తూ.. దానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ సందర్భంగా జాతీయ సెక్రెటరీ జనరల్ ఎం. నర్సింగరావు, జనరల్ సెక్రెటరీ ఎస్ శంకర్‌లు మాట్లాడుతూ.. రాజ్యాంగంలో ఉన్న చట్టాల విలువను బడుగు బలహీన వర్గాలకు మైనారిటీలకు తెలియజేయడానికి ఏప్రిల్ 14న దక్షిణ భారత రాజ్యాంగ అవగాహన రథయాత్ర చేపడుతున్నట్టు తెలిపారు. ప్రస్తుత తరుణంలో రాజ్యాంగంపై నెలకొన్న విపత్కర పరిస్థితులను ఎదుర్కునేందుకు అవగాహన ఎంతో అవసరం అన్నారు. రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ మహోన్నతమైన విలువలతో రాజ్యాంగాన్ని నిర్మిస్తే దాని నిర్వీర్యం చేసే కుట్ర ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు. సామాజిక సమానత్వం, స్వేచ్ఛ హక్కు, న్యాయ పరిష్కారం లింగ బేధత్వం లేకుండా రాజకీయ, ఆర్థిక సమానత్వం కోసం పాటుపడ్డ రాజ్యాంగాన్ని మార్చే కుట్రను అడ్డుకొని తీరుతామని తెలిపారు. 14న తెలంగాణ రాష్ట్ర సెక్రటేరియట్ నుంచి మొదలుకొని తమిళనాడు కేరళ కర్ణాటక రాష్ట్రాలలో ముగుస్తుందని వివరించారు. ఈ నేషనల్ సెక్రెటరీ జనరల్ డిఫెన్స్ ఫెడరేషన్ జాన్ పాల్, ట్రెజరర్ కన్నయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముని కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ అమలు చేయకుండా.. పరీక్ష ఫలితాలు విడుదల చేయొద్దు..

- ఎంఎస్ఎఫ్..
- శాంతియుతంగా దీక్ష చేస్తున్న ఎంఎస్ఎఫ్ నాయకుల అరెస్ట్



నవతెలంగాణ-ఓయూ

ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరణ అమలు చేయకుండా ఉద్యోగ పరీక్ష ఫలితాలు విడుదల చేయకుండా వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ.. ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో ఎంఎస్ఎఫ్ ఓయూ అధ్యక్షులు మందరాజు మాదిగ అధ్యక్షతన 2వ, రోజు శాంతియుతంగా రిలే నిరాహారదీక్ష ఎంఎస్ఎఫ్ నాయకు లు చేస్తున్నారు. దీక్ష శిబిరానికి చేరుకొని అక్రమంగా దౌర్జన్యంగా ఓయూ పోలీసులు అరెస్టు చేసి బొల్లారం పోలీస్ స్టేషన్‌కి తరలించారు. మాదిగలను విద్యార్థి నిరుద్యోగులను నమ్మించి మోసం చేసిన రేవంత్ రెడ్డినీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ జాతే రాజకీయంగా భూస్థాపితం చేస్తుందని ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, జాతీయ కార్యదర్శి పల్లెర్ల సుధాకర్ మాదిగలు హెచ్చరించారు. దశాబ్దాలుగా మాదిగ విద్యార్థి నిరుద్యోగులకు విద్యా ఉద్యోగ రంగాల్లో అన్యాయం జరుగుతున్నది కాబట్టే మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 ఏండ్లుగా ఎస్సీ వర్గీకరణ ఉద్యమం నడుస్తున్న విషయం తెలిసి కూడా రేవంత్ రెడ్డి స్వార్థపర మాలల అడుగులకు మడుగులొత్తుతూ వర్గీకరణ అమలు చేయకుండా మాదిగ జాతి విద్యార్థులను నిరుద్యోగులను మోసం చేసి పరీక్ష ఫలితాలను విడుదల చేస్తున్నరన్నారు. ప్రకటించిన గ్రూప్ 1, గ్రూప్ 2 పరీక్ష ఫలితాలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని, ప్రకటించబోయే పరీక్ష ఫలితాలను నిలుపుదల చేయాలనీ లేకపోతే రాష్ట్రంలో జరగబోయే పరిణామాలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ దీక్షలో ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, జాతీయ కార్యదర్శి డాక్టర్ పల్లెర్ల సుధాకర్ మాది గ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు వీరపాకుల పరశురాము మాదిగ, ఎంఎస్ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జన్నపాల మహేష్ మాదిగ, మంద అనిల్ మాదిగ, కాసర్ల సైదులు మాదిగ, సిద్ధార్థ మాదిగ, నరేష్ మాదిగ, సతీష్ మాదిగ, విజయ్ మాదిగ, రవీందర్ మాదిగ, శ్రీకాంత్ మాదిగ పాల్గొన్నారు.

పార్కింగ్ సమస్యలు సృష్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-బేగంపేట్

పార్కింగ్ సమస్యలు సృష్టిస్తున్న కాంప్లెక్స్ యజమానులపై చర్యలు తీసుకోవాలని శ్రీనాథ్ కమర్షియల్ కాంప్లెక్స్ అసోసియేషన్ వారు అన్నారు. ఎన్నో ఏండ్ల నుంచి ఉన్న తమ కాంప్లెక్స్ ప్రదేశాన్ని అక్రమంగా ఆక్రమించడంతో పాటు సమస్యలు రాయల్ క్యాస్టిల్ కాంప్లెక్స్ యజమానులు సృష్టిస్తున్నారని శ్రీనాథ్ కమర్షియల్ కాంప్లెక్స్ అసోసియేషన్ ఆరోపించింది. బుధవారం శ్రీనాథ్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షులు మహేందర్, ప్రధాన కార్యదర్శి నార్ల దీపక్, కోశాధికారి శ్రీనివాసయాదవ్‌లు మాట్లాడారు. 1981 నుంచి తమ కాంప్లెక్స్ కొనసాగుతుండగా జీహెచ్ఎంసీ శాంక్షన్ ప్లాన్‌లో కాంప్లెక్స్ ముందుండే ప్రాంతాన్ని పార్కింగ్ ప్రదేశంగా చూపించి వాడుకుంటున్నామని తెలిపారు. అయితే ఇటీవల తమ కాంప్లెక్స్ ఎదురుగా రాయల్ క్యాస్టిల్ కాంప్లెక్స్‌ను ఓ బిల్డర్ నిర్మించారని వీరికి పడమటి వైపు రోడ్డు ఉండగా తమ కాంప్లెక్స్ వైపు రోడ్డును ఆక్రమంగా వాడటంతో పాటు తమ పార్కింగ్ ప్రదేశం లేకుండా చేస్తూ సమస్యలు సృష్టిస్తున్నారని తెలిపారు. దీనిపై జీహెచ్ఎంసీలో ఫిర్యాదు చేయగా నెల రోజుల క్రితం డీసీసీ సుష్మిత పరిశీలించి తమ కాంప్లెక్స్ వైపు గోడ కట్టాలని సదరు బిల్డర్‌కు సూచించించారని చెప్పారు. కానీ అప్పటి నుంచి ఒకరు అక్రమంగా నిర్మాణం చేయడంతో పాటు 119 మంది ఫ్లాట్ ఓనర్లకు సమస్యలు సృష్టిస్తున్నారని వారు ఆరోపించారు. జీహెచ్ఎంసీ అధికారుల దృష్టికి మళ్లీ తీసుకుని వెళ్లినా ఎందుకు మౌనం వహిస్తున్నారో అర్థం కావడం లేదని వాపోయారు. వెంటనే ఉన్నతాధికారులు జోక్యం చేసికుని బడా బాబులకు వత్తాసు పలుకకుండా తమకు న్యాయం చేయాలని విన్నవించారు.

వికలాంగులకు సేవలందించిన అపోలో డయాలసిస్ క్లినిక్‌లు



నవతెలంగాణ-బంజారాహిల్స్

అపోలో డయాలసిస్ క్లినిక్స్ ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకుని సమాజ సేవలో భాగంగా 700 మంది వికలాంగులు, పేదలకు ఉచిత కిడ్నీ ఆరోగ్య పరీక్షలు అండ్ పోషక భోజన పంపిణీ చేశారు. అపోలో డయాలసిస్ క్లినిక్స్ సికింద్రాబాద్‌లోని బన్సీలాల్‌పేట వికలాంగుల సేవా సంస్థలో ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో 700 మంది వికలాంగులు, పేద ప్రజలకు ఉచిత మూత్రపిండ ఆరోగ్య పరీక్షలు అందించడంతో పాటు, పోషకాహార భోజనం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అపోలో డయాలసిస్ క్లినిక్స్ వైద్య నిపుణులు, స్వచ్ఛంద సేవకులు పాల్గొని, మూత్రపిండ ఆరోగ్యం, దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధి (సీకేడీ) ప్రమాదాలు, ఆరోగ్యకరమైన జీవనశైలి మార్పుల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అపోలో డయాలసిస్ క్లినిక్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుధాకరరావు మాట్లాడుతూ.. తాము ఆరోగ్య సంరక్షణను అందరికీ చేరువ చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. ముందుగా కిడ్నీ వ్యాధిని గుర్తించడం ఎంతో అవసరం. ఈ ఉచిత పరీక్షల ద్వారా ప్రజలకు తమ ఆరోగ్య స్థితి అర్థమవ్వడమే కాకుండా, అవసరమైనప్పుడు తగిన వైద్యసలహా తీసుకోవడం గురించి అవగాహన కల్పించడమే మా ప్రధాన ఉద్దేశమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించి, సమాజ ఆరోగ్యాన్ని మెరుగు పరిచేందుకు తమ కృషి కొనసాగిస్తామని సంస్థ ప్రతినిధులు తెలియజేశారు.

మధ్యవర్తిత్వ న్యాయ కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

చిన్న చిన్న కుటుంబ గొడవలు, లావాదేవీలు పరిష్కరించుకొనుట కొరకు మోతి నగర్ కమ్యూనిటీ హాల్‌లో సేవా భారతి వారి సహకారంతో మధ్యవర్తిత్వ కేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ మెంబర్ సెక్రెటరీ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ న్యాయమూర్తి కళార్చన, రంగారెడ్డి జిల్లా న్యాయమూర్తి శ్రీదేవి, నాంపల్లి న్యాయమూర్తి జావిద్ భాష, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ.. మధ్యవర్తుల సమక్షంలో ఎలాంటి ఒత్తిడి లేకుండా స్వేచ్ఛాయుత ఒప్పందం జరుగుతుందని తెలిపారు. సుదీర్ఘమైన న్యాయ ప్రక్రియ నుంచి విముక్తి జరుగుతుందని, బాధితులు ఈ కేంద్రంలో అన్ని సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. సామూహిక మధ్యవర్తిత్వ కేంద్రం, సంబంధిత మధ్యవర్తులు తప్పుడు పనులకు పాల్పడిన యెడల, జిల్లా న్యాయస్థానం ఆవరణలో ఉన్న, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శికి ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. ఈ కేంద్రంలో మధ్యవర్తుల యొక్క సేవలు సమాజ హితం కొరకు మాత్రమే ఉపయోగించాలన్నారు. ఈ కేంద్రంలో కక్షిదారుల నుండి జమానతుగా ఎలాంటి డబ్బులు తీసుకోరాదు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మోతీ నగర్ సేవా భారతి ట్రస్ట్ చైర్మెన్ సీతారామయ్య, వైస్ చైర్మెన్ బైరెడ్డి, ఏవి మూర్తి, మీడియేషన్ సెంటర్ ట్రైనర్లు సరోజ భాస్కర్, రోనాల్డ్ జాన్, సభ్యులు, మోతీ నగర్ నివాసులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్పోర్ట్స్ సెల్ ఇన్‌చార్జి తరుణ్ గౌడ్‌కు సన్మానం

నవతెలంగాణ - పోచారం



రాష్ట్ర యువజన కాంగ్రెస్ స్పోర్ట్స్ సెల్ ఇన్‌చార్జిగా నియమితులైన తరుణ్ గౌడ్‌ను ఘట్కేసర్ యువజన కాంగ్రెస్ మండల కార్యదర్శి వినోద్ బుధవారం సన్మానించారు. దాదాపు పదేండ్లుగా ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న తరుణ్ గౌడ్, ఈ ప్రాంతంలోని అనేకమంది యువకులకు విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ ఇస్తూ, ఎంతోమందిని ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దాడని కొనియాడారు. ఎంతో ప్రతిభ ఉన్న తరుణ్ గౌడ్‌కు తెలంగాణ స్పోర్ట్స్ సెల్ కార్యదర్శి పదవి రావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఆయనను వినోద్ సన్మానించిన శుభాకాంక్షలు తెలిపారు.

శామీర్ పేట పెద్ద చెరువులో మృతదేహం లభ్యం

నవతెలంగాణ-శామీర్‌పేట

ఓ వ్యక్తి మృతదేహం శామీర్ పేట పెద్ద చెరువులో లభ్యమైన ఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం బుధవారం సాయంత్రం 6గంటలకు శామీర్ పేట పెద్ద చేరువులో గుర్తుతెలియని ఓ మృతదేహం నీటిపై తేలిందని సమాచారం వచ్చింది. వెంటనే ఘటన స్థలానికి వెళ్ళి విచారించగా మృతుడు మేడ్చల్ జిల్లా, బహదూర్ పల్లి గ్రామంలోని ఇందిరమ్మ కాలనికి చెందిన భీమనాతి రాజ శివకుమార్ (37) గుర్తించారు. ఉద్యోగానికి వెళుతున్నానని ఈ నెల 8న ఇంటి నుండి వెళ్లి తిరిగి రాకపోవడంతో మరుసటిరోజు అతడి భార్య లక్ష్మి దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిందని అక్కడ మిస్సింగ్ కేసు నమోదు చేశారని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నట్టు ప్రాథమికంగా తెలుస్తుందని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శామీర్ పేట పోలీసులు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
O.S. No. 3570 OF 2023

BETWEEN:
Habib Ali Khan ......Plaintiff
And
M/s. Royal Arcadia Owners Welfare Association & others ......Defendants

To,
1. P.PRABU, S/o: NOT Known, Aged About: Occ: PRESIDENT, R/o: Flat No.304, Royal Arcadia, 1-1-780/A, Gandhi Nagar, Hyderabad, T.S-500 080
2. Dharma Reddy S/o Not Known, Occ. Developer, R/o Flat. No.302 Royal Arcadia, 1-1-780/A Gandhi Nagar, Hyderabad, T.S-500080.
...Defendants No.2 & 5

Please take notice that the above named Plaintiffs filed suit for Permanent Injunction restraining the defendant herein, his employee, servants, agents, or representatives from in any way interfering with the peaceful possession and enjoyment of the plaint schedule property and the same is stand posted to 07-04-2025 if anybody having any objection in the above suit, appear at 10:30 a.m. before this Hon'ble Court in person or by an Advocate, failing which the Hon'ble Court will proceed with the matter as per the law.

//BY ORDER OF THE HON'BLE COURT//
B. SHASHI KANTH
Advocate.
Flat No.308, My Home Lakshmi Nivas, Pillar No.C-1427, Ameerpet, Hyderabad, T.S.
Cell No. 96032 57777

IN THE COURT OF THE HON'BLE 8th JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT : HYDERABAD.
I.A NO. 509 OF 2024
IN
O.S NO. 2007 OF 2022

Between :
Smt.Amtul Kareem @ Amatul Kareem ......Petitioner/Plaintiff
AND
Mhommad MuqtarAhmed (Died per Lrs) ......Respondents/Defendants

To,
(1) Smt. Zahida Begum W/o Late: Mohammed MuqtarAhmeed Occ: House hold,
(2) Mohammed Nisar Ahmed S/o Late: Mohammed Muqtar Ahmeed Occ : Business,
(3) Mohammed Ansar Ahmed S/o Late: Mohammed Muqtar Ahmeed Occ: Business, All R/o H.No.19-4-321/4/B Kisan Bagh, Hyderabad
... Defendants

Please take notice that the above named plaintiff has filed the above suit for Eviction Against Mohammad Muqtar Ahmed who died on 1-11-2023 leaving behind him all of you as his surving legal heirs and you are avoiding to receive the notices/Summons sent from this court as such the Hon'ble court order for substitute service against you and the above case is posted to 26 -3-2025 for your appearances kindly appear before the above court on the above said date at 10:30 A.M. by person or through a pleader failing which the Hon'ble court will decide the matter on merits.

//BY ORDER OF THE COURT//
M/S.A.CHANDRA SHEKAR
T.ABHISHEK SINGH
Advocates & Associates
14-10-151, Lower Dhoolpet, Hyderabad.
Cell: 939 130 1466
6303937822
Counsel For Plaintiff

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE - CUM - ASSISTANT SESSIONS JUDGE, MEDCHAL - MALKAJGIRI DISTRICT, AT:: KUKATPALLY
S.O.P.No.5 OF 2024

Between:-
1. Saudari Nagaraj,S/o Late Saudari Srinivas, Aged about: 48 years, Occ: - Private Job, R/o H.No.3-3-9, Bagh-E-Ameeri, Kukatpally, Medchal-Malkajgiri District, T.S.
2. Saudari Dushanth, S/o Late Saudari Srinivas, Aged about: 44 years, Occ: - Private Job, R/o. H.No. 3-3-9, Bagh-E-Ameeri, Kukatpally, Medchal-Malkajgiri District, T.S.
..... Petitioners
AND
1. Canara Bank, Rep. by its Branch Manager, Vivekananda Nagar Branch, At 5-4/3, Bagh Amir, Viveka nanda Nagar, Kukatpally, Hydera bad, T.S. 72.
2. Smt. P. Sandhya W/o Late P. Rajesh, Aged about: 51, Occ: House hold, R/o H.No.3-3-9,Bagh-E-Ameeri, Kukatpally, Medchal-Malkaj giri District, T.S.
